

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-12-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 320, పేజీలు : 10+4 వెల : 6.50



ఉరి వేసుకుని పెళ్లికొడుకు ఆత్మహత్య 3లో

ఐదేళ్లలో రూ. 10 లక్షల కోట్ల రుణాలు రద్దు: నిర్మలా సీతారామన్ 5లో





## సంక్రాంతికి 6,400 ప్రత్యేక బస్సులు

### ఆర్టీసి ఎండి తిరుమలరావు

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** సం క్రాంతికి పండుగ సందర్భంగా నగరాల నుంచి తమ స్వగ్రామాలకు వెళ్లే వారి కోసం 6,400 ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఏపీఎస్ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. ఈ బస్సులో సాధారణ చార్జీలనే ఏపీఎస్ ఆర్టీసీ తీసుకుంటుంది. జనవరి 6 నుంచి 18వ వరకు ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు సోమ వారం మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రత్యేక సర్వీసులకు రిజర్వేషన్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామని తెలిపారు. రానుపోనై ఒకే సారి టికెట్లు బుక్ చేసుకుంటే 10శాతం రాయితీని ఇస్తామన్నారు. 62 స్టార్‌లైనర్ నాన్ ఏసీ స్లీపరు బస్సులు ప్రవేశపెట్టామన్నారు. వచ్చే ఏడాది నాటికి కార్గో ద్వారా రూ.165కోట్ల ఆదాయం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీని ప్రైవేటీకరించే యోచనలేదన్నారు.

జౌట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలిగిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం నిజం కాదన్నారు. ఆర్టీసీ ఆస్తులను కాపాడుకునే దశలో పనిచేస్తున్నామన్నారు. ఆర్టీసీ స్థలాన్ని ఒక చోట వైఎస్సార్సీ కార్యాలయానికి కేటాయించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ స్థలాన్ని తమ సంస్థకు గతంలో ఏపీఐఐసీ కేటా ≫2



సోమవారం టాంజానియాలోని భారత్ హైమికషనర్ శ్రీకాంత్ ప్రధాన్ శ్రీసిటీలో పర్యటించిన దృశ్యం

## భారత్, టాంజానియా పరస్పర సహకారం

### శ్రీసిటీని సందర్శించిన టాంజానియా భారత్ హైకమిషనర్ శ్రీకాంత్ ప్రధాన్

### ప్రపంచశ్రేణి మౌలిక సదుపాయాల పట్ల ప్రశంస

**సత్యవేడు, డిసెంబరు 19, ప్రభాతవార్త:** టాంజానియా లోని భారత హైకమీషనర్ బినయ శ్రీకాంత్ ప్రధాన్ సోమవారం శ్రీసిటీని సంధర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికి శ్రీసిటీలోని మౌళిక సదుపాయాలు, పరిశ్రమ అభివృద్ధిని వివరించారు. శ్రీసిటీ ప్రపంచశ్రేణి మౌళికసదుపాయాలుపై పత్యక్ష అవగాహన పొందటంతో పాటు ఇది ఒక ఆధర్శ వ్యాపార నగరంగా ఎదిగిన తీరును అధ్యయనం చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్ధేశ్యం కాగా గత ఆరుదశాబ్ధాలుగా భారతదేశం,టాంజానియా రెండూ సాంప్రదాయక సన్నిహిత వాణిజ్య సంబంధాలను కలిగి ఉన్నాయని ప్రధాన్ పేర్కొన్నారు. టాంజా నియా భారతదేశం యొక్క ప్రధాన అభివృద్ధి భాగస్వాముల్లో ఒకటి అని తెలిపారు. పరస్పర సహకారంలో వివిధరంగాలలో టాంజానియాలో భారత్ పెట్టుబడులకు వీలుంటుందన్నారు. టాంజానియాలో మనదేశానికిచెందిన ఒక ≫2

# 'మత్తు'ను పారద్రోలుదాం

### వచ్చే మూడు, నాలుగు నెలల్లో నార్కోటిక్స్‌ను పూర్తిగా నిర్మూలించాలి

### డ్రగ్స్, గంజాయిపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ 14500

### ఎస్ఇబి, ఆబ్కారీ సమీక్షలో సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. వచ్చే మూడు, నాలుగునెలల్లో నార్కోటిక్స్ ఎక్కడా కన్పించకూడదన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులను నిర్ధాక్షిణ్యంగా అణచివేయాలన్నారు. ఎస్ఇబి అబ్కారీ శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్యోహనరెడ్డి తన మజిలీ కార్యాలయంలో సోమవారం ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా మాదక ద్రవ్యాలు కన్పించకూడదన్నారు. ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై పోలీసులు, ఆబ్కారీశాఖ దృష్టి పెట్టాలన్నారు. ఈ విషయాన్ని రెండు శాఖలు దృష్టిపెట్టి నియంత్రించాలన్నారు. రెండు శాఖలు కలిసి సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు. రాష్ట్రంలో గంజాయి వినియోగం, అక్రమ రవాణా అధికంగా ఉన్నాయనే అభియోగాలు ఉన్నాయనే ప్రచారం విస్తృతంగా ఉంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నివేదికలో రాష్ట్రంలో అత్యధికంగా మాదక ద్రవ్యాలు పట్టివేత, సంబంధిత కేసులు అధికంగా ఉన్నాయనే విషయం వెల్లడైంది. ఆ దిశలో రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టింది. ఎక్కడిక్కడ నిఘాలను ఏర్పాటుచేసి చర్యలు తీసుకుంటుంది. విశాఖ, విజయవాడలో యువత డ్రగ్స్ ప్రభావం అధికంగా ఉందనే అంశంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.

ఎక్కడెక్కడ డ్రగ్స్, గంజాయిల లభ్యతపై ప్రభుత్వం ఆరా తీసిమరి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో సిఎం జగన్ సమీక్షలో పలు దశలలో మాదక ద్రవ్యాల నియంత్రణపై కీలక చర్చజరిగింది. నార్కొటిక్స్‌కు వ్యతిరేకంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో భారీ హోర్డింగ్స్ పెట్టాలని ఈ సమీక్షలో సిఎం జగన్ ఆదేశించారు. విద్యా సంస్థల ప్రాంగణంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి నిఘా చర్యలు ఉండాలన్నారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణను నియంత్రించడంతో పాటు, వీటికి ఆకర్షితులైన యువతను సామాన్య జీవితంలోకి తీసుకుని రావాలన్నారు. అందుకు అనుగుణంగా వారికి తగిన వైద్యం, అవగాహన కల్పించడం అవసరమన్నారు.

మత్తు పదార్ధాలు, మాదక ద్రవ్యాల విమోచకచర్యల విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మత్తు పదార్ధాల ఉత్పత్తి, రవాణా తదితర అంశాలను తీవ్రంగా పరిగణించాలన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా. విక్రయంపై పోలీసులు, ఎక్సైజ్‌శాఖ పూర్తి స్థాయిలో నిఘాను అమలుచేయాలన్నారు. యువత మత్తు పదార్ధాలు, మాదక ద్రవ్యాలకు బారిన పడుతున్న పరిస్థితులపై అప్రమత్తంగా వ్యవహరించా ≫2

## కర్ణాటక సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత

### 144 సెక్షన్ అమలు.. బోర్డర్ దాటితే అరెస్టులే

5లో

## అరెస్టులతో రైతు ఉద్యమాన్ని ఆపలేరు: సిపిఐ



## గ్యాస్ బండ రూ. 500!

### రాజస్థాన్ సిఎం గెహ్లాట్ సంచలన నిర్ణయం

### వచ్చే ఏప్రిల్ నుంచి అమలు

**జైపూర్, డిసెంబరు 19:** రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యునికి ఊరటనిచ్చే కీలక నిర్ణయం ప్రకటించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి వంట గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తామని రాజస్థాన్‌ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ సోమవారం వెల్లడించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రస్తుతం రాజస్థాన్‌లో కొనసాగుతోంది. బిజెపిపై పరోక్షంగా విమర్శలుచేస్తూ రాహుల్ సమక్షంలోనే గెహ్లోత్ ఈ వ్యాఖ్యలుచేసారు. ఉజ్వలపథకం కింద గ్యాస్ కనెక్షన్ ఉన్నవారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. వచ్చేఏడాదిచివరిలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గెహ్లోత్ ఈ ప్రకటనచేయడం విశేషం. భారత్ జోడో యాత్రలో భాగంగా అల్వార్‌లో నిర్వహించిన సభలో గెహ్లోత్‌మాట్లాడుతూ వచ్చే నెల బడ్జెట్‌కోసం సిద్ధం అవుతున్నా. ≫2

### ● చప్పట్లపైనే ఆకాంక్ష .. పవన్‌కు

# రాజకీయాలు తెలీదు..

### గత ఎన్నికల ఫలితాలు ఆయన మరచిపోయారు: ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** డైలాగులకు చప్పట్లు కొట్టించుకోవాలనే ఆకాంక్ష తప్ప, జెఎస్పీనేత పవన్‌కు రాజకీయాలు తెలియవని వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి ఆరోపించారు. తన అభిమానులను ఆలరించే ప్రయత్నం తప్ప పవన్‌కు వాస్తవ దృక్పథంతో మాట్లాడే తత్వం లేదన్నారు. పవన్ రాజకీయాలకు పనికి రాడని వ్యాఖ్యానించారు. ఆయన టిడిపీకి అమ్ముడు పోయారన్న దాన్లో నిజం ఉందనడానికి ఆయన డైలాగులు నిదర్శనమన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ సజ్జల జెఎస్పీ అధినేత పవన్ ప్రభుత్వంపైన, సిఎం జగన్‌పైన చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ఆయన రాజకీయం తెలియదు, చంద్రబాబురాసిన స్క్రిప్ట్ చదవడం తప్ప అన్నారు. వైఎస్సార్సీని అధికారంలోకి రానివ్వనని పవన్ మాట్లాడుతున్నారన్నారు. అధికారం ఎవరికి ఇవ్వాలన్నది జనం నిర్ణయిస్తారన్నారు. పవన్ కాదన్నారు. గత ఎన్నికల్లోనే ఇదే తరహా మాట్లాడిన పవన్‌ను ప్రజలు దారుణంగా తిప్పికొట్టారన్నారు. సంక్షేమ పథకాలువద్దని ప్రజలుఅనుకుంటే జగన్‌ను సిఎం కాకుండా ఆపడం సాధ్యమవుతుందన్నారు. అపరిపక్వత, మూర్ఖత్వం, అజ్ఞానంతో పవన్ నోటికి తోచింది మాట్లాడుతున్నారన్నారు. పవన్ ఎవరి తరుపున మాట్లాడుతున్నారో అర్ధమవుతుందన్నారు. చంద్రబాబు తరపున మాట్లాడుతున్నట్లు పవన్ ధైర్యంగా చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును పవన్ కల్యాణ్ పల్లెత్తు మాట్లాడటం లేదన్నారు. సీఎం జగన్ 1.30లక్షల ఉద్యోగాలను సచివాలయాల్లో ఇచ్చారని పవన్ తెలుసుకోవాలన్నారు. దేని పట్ల అవగాహన లేదన్నారు. గ్రామాల్లో వాలంటీర్లను రాజకీయాలకతీతంగా నియమించారన్నారు. వారి ఉద్యోగాలు, సచివాలయాల్లో ఉద్యోగులను తొలిగించాలనే వైఖరితో చంద్రబాబు, పవన్ మాట్లాడుతున్నారన్నారు. ఈ దుర్మార్గం ఏమిటన్నారు. సాంకేతిక సమస్యలు సాకుగా చూపి కౌలు రైతులకు పరిహారం అందించలేని పరిస్థితులను చంద్రబాబు గతంలో సృష్టించాడన్నారు. కౌలు రైతుల విషయంలో సిఎం జగన్ విప్లవాత్మక సంస్కరణలు తీసుకున్నారన్నారు. కౌలు రైతులకు రుణ సదుపాయాలు, పంటనష్ట పరిహారం అందిస్తున్నారన్నారు. వారు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన అవసరం లేకుండా సీఎం జగన్ ≫2



కోట్ల దంపతులు, కాల్వ శ్రీనివాసులును గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

## వేదావతి సాధనకు కదిలిన నేతలు

### పాదయాత్రకు భారీగా మద్దతు

### ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభించాలని డిమాండ్

**ఆలూరు/హాలహర్వి,డిసెంబరు 19,ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం వేదావతి సాధనే లక్ష్యమని మాజీ కేంద్రమంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి, రాయలసీమ ఇంచార్జ్, మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, టిడిపి ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవులు, మాజీ మంత్రులు కాల్వ శ్రీనివాసులు, అఖిలప్రియ, నిమ్మల కిష్టప్ప, ఎమ్మెల్సీ కెఇ ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బికె పార్థసారధిలు అన్నారు. సోమవారం ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్విలో ఆలూరు ≫2



## నీటమునిగిన భారీ యుద్ధ నౌక

### 31 మంది గల్లంతు

**బ్యాంకాక్, డిసెంబరు 19:** గల్ఫ్ ఆఫ్ థాయ్ లాండ్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ థాయ్ యుద్ధ నౌక ప్రమాదవశాత్తు నీట మునిగింది. ఈ ఘటనలో 75 మందిని కాపాడగా, మరో 31 మంది గల్లంతయ్యారు. వారి కోసం నౌకలు, హెలికాప్టర్లతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. థాయ్‌లాండ్‌లోని ప్రచుప్ ఖిరి ఖాన్ ప్రావిన్స్‌లో సముద్ర తీరానికి 20 నాటికల్ మైళ్ల దూరంలో హెచ్‌టిఎంఎస్ సుఖో థాయ్ ఆదివారం సాయంత్రం గస్తీ విధుల్లో పాల్గొంది. ఆ సమయంలో బలమైన ఈదురు గాలుల కారణంగా సముద్రపు నీరు యుద్ధనౌకలోకి చేరి విద్యుత్తు వ్యవస్థ ≫2

# అప్పుల కుప్పలు తెలుగు రాష్ట్రాలు

### ● 8వ స్థానంలో ఎపి, 11లో తెలంగాణ ● టాప్‌లో ఉన్న తమిళనాడు, యుపి, మహారాష్ట్ర



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 19:** దేశంలోని వివిధ రాష్ట్రాల అప్పుల జాబితాపై ఓ స్పష్టత వచ్చింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో సోమవారం రాష్ట్రాల అప్పులపై వచ్చిన ప్రశ్నకు కేంద్రం వివరాలను వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో అప్పుల భారం పెరుగుతోందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రాల్లో అప్పులపై బిఆర్ఎస్ ఎంపీలు వెంకటేశ్, రంజిత్‌రెడ్డి, కవిత లోక్‌సభలో ప్రశ్నను సందించారు. దీనిపై స్పందించిన కేంద్ర ఆర్థి శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి.... రాష్ట్రాల అప్పుల వివరాలను లిఖిత పూర్వంగా వెల్లడించారు. దేశంలోని రాష్ట్రాల వారీగా అప్పుల జాబితాను ఆయన బయట పెట్టారు. దేశంలో అప్పుల్లో తమిళనాడు రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉంది. 2022 నాటికి తమిళనాడు అప్పు రూ.6,59,868 కోట్లుగా తేలింది. రెండో స్థానంలో ఉత్తరప్రదేశ్ అప్పు రూ.6,53,307 కోట్లు, మూడో స్థానంలో మహారాష్ట్ర అప్పు రూ.6,08,999 కోట్లు, నాలుగో స్థానంలో పశ్చిమబెంగాల్ అప్పు రూ.5,62,697 కోట్లుగా తేలింది. ఇక ఐదో స్థానంలో రాజస్తాన్ అప్పు రూ.4,77,177 కోట్లుగా ఆర్థిక శాఖ ప్రకటించింది. ఆరో స్థానంలో కర్ణాటక అప్పు రూ.4,61,832 కోట్లతో నిలిచింది. ఏడో స్థానంలో గుజరాత్ అప్పు రూ.4,02,785 కోట్లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల విషయానొకిస్తే అప్పుల్లో 8వ స్థానంలో ఆంధ్రప్రదేశ్, 11వ స్థానంలో తెలంగాణ నిలిచాయి. ఏపీ అప్పు రూ. 3,98,903 కోట్లు, తెలంగాణ అప్పు రూ.3,12,191 కోట్లుగా తెలిపింది. ఏపీ అప్పుల పెరుగుదల 10.7 శాతంతో దేశంలో 15వ స్థానంలో నిలవగా, తెలంగాణ మాత్రం 16.7శాతంతో అప్పుల పెరుగుదలలో దేశంలో ఆరో సాన్థంలో నిలిచింది.

ఏపీలో కూడా ఏటేటా అప్పులు భారీగా పెరిగినట్లు పేర్కొంది. బడ్జెట్ లెక్కల ప్రకారం 2018లో ఏపీ అప్పు రూ.2.29 లక్షలు కోట్లుగా ఉండగా, ప్రస్తుతం ఆ రుణం రూ.3.98 లక్షల కోట్లకు చేరిందని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. అదే 2017-18 గతంలో పోలిస్తే9.8శాతం అప్పులు తగ్గాయని కేంద్రం పేర్కొంది. 2020-21 నాటికి అప్పులు 17.1శాతం పెరుగుదల నమోదైనట్లు తెలిపింది. ఏపీ జీడీపీలోనూ మూడేళ్లుగా అప్పుల శాతం పెరిగినట్లు వెల్లడించింది. 2014లో రాష్ట్ర జీడీపీలో అప్పుల శాతం 42.3శాతంగా ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ పేర్కొంది. 2014 తర్వాత రాష్ట్ర జిడిపిలో అప్పుల శాతం తగ్గిందని తెలిపింది. 2015లో రాష్ట్ర జీడీపీలో 23.3 శాతం అప్పులు ఉండగా, 2021 నాటికి అది 36.5శాతానికి పెరిగినట్లు వెల్లడించింది.

**తెలంగాణలో ఇలా...**

మరోవైపు తెలంగాణలోనూ అప్పుల భారం పెరుగుతోందని తెలిపింది. ఐదేళ్లలో రాష్ట్ర అప్పులు 94.75 శాతం పెరిగినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వివరించింది. 2018లో రూ.లక్షా 60వేల 296.3 కోట్ల వరకు ఉన్న అప్పులు 2022 నాటికి రూ.3 లక్షల12 వేల 191.3 కోట్లకు ≫2

## 23న ఢిల్లీలో కాంగ్రెస్ కీలక భేటీ

### పిసిసి చీఫ్‌లతో ఖర్గే సమావేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** సంస్థాగత కార్యక్రమాలతో పార్టీని పటిష్టంచేసే కసరత్తులు ఓవైపు జరుగుతుండగా కొత్త అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆధ్వర్యంలోని ఎఐసిసి వ్యవహారాల విభాగం దేశవ్యాప్తంగా మరో కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. వచ్చే సార్వత్రిక ఎన్నికలవైపు పార్టీకేడర్‌కు జవసత్వాలను మళ్లీ పెంచడంతోపాటు కేడర్‌లో నూతనోత్తేజం నింపేందుకు కొత్త ప్రణాళికలు అమలుకుతెస్తోంది. ఇందుకోసం ఈనెల 23ఇవ తేదీ కాంగ్రెస్ పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతోపాటు పార్టీ సీనియర్ నాయకులు, ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జిలు, కాంగ్రెస్ రాష్ట్రాల అధ్యక్షులు, సిఎల్‌పి నాయకులు అందరితోనూ సమావేశం నిర్వహిస్తోంది. 23వ తేదీ మధ్యాహ్నం ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ అంతర్గత వ్యవహారాల ఇన్‌ఛార్జి కేసి వేణుగోపాల్ ఇప్పటికే రాష్ట్రాలకు లేఖలురాసారు. ఓపక్క భారత్‌జోడోయాత్రకు లభిస్తున్న స్పందనను చూసి పార్టీ అదే తీరులో ≫2



పాదయాత్ర చేస్తున్న మాజీ మంత్రి అఖిలప్రియ, కోట్ల సుజాతమ్మ, నాయకులు

# వేదావతి సాధనకు కదిలిన నేతలు

≫టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో హాలహర్వి నుండి గూళ్యం గ్రామం వరకు భారీఎత్తున తెలుగుతమ్ముళ్లు,నాయకులుతో కలిసి పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గూళ్యం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం 8టిఎంసిలుగా డిపిఆర్‌ని ప్రతిపాదిస్తే ఇప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 3టిఎంసిల వరకే కుదించడం దుర్మార్గమన్నారు. రాయలసీమ పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గం ప్రతి ఏడాది కరువు కాటకాలు,అతివృష్టి లేదా అనావృష్టి వల్ల నియోజకవర్గ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతన్నలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకుండ రైతుల పట్ల కపట ప్రేమ చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం తథ్యమని మొదటి ప్రాధాన్యత వేదావతి ప్రాజెక్టుకు కేటాయించి సంపూర్ణంగా పూర్తి చేస్తామని వారన్నారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం నిధులు కేటాయించకుండ పనులు నిలిపివేయడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ ఏడాది కర్ణాటక,అనంతపురం పరిసర ప్రాంతాల్లో అధిక వర్షాలు కురవడంతో వేదావతి నది పొంగిపొర్లిందన్నారు. కర్ణాటక,ఏపి సరిహద్దులో ఉన్న వేదావతి నదిపై ప్రాజెక్టును నిర్మించి ఆలూరు నియోజకవర్గంతో పాటు ఆదోని,పత్తికొండ ప్రాంతాలకు 80వేల ఎకరాలకు సాగు,తాగునీరు అందించేందుకు నాటి సిఎం,తెదేపా అధినేత చంద్రబాబునాయుడు రూ.1950కోట్ల నిధులు మంజూరు చేశారని అయితే వైకాపా ప్రభుత్వం పక్కాక వేదావతిని మరిచారన్నారు. కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతం ఆలూరు అని ఇక్కడి ప్రజలకు తాగునీరు అందడం లేదని గ్రహించి ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ,మాజీ కేంద్రమంత్రి సూర్యప్రకాష్‌రెడ్డిలు వేదావతి ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభించాలని పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. వారికి మద్దతుగా తెదేపా మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. హాలహర్వి నుండి ప్రారంభించిన పాదయాత్ర జె హొస్సళ్లి,బాపురం గ్రామాల మీదుగా గూళ్యం గ్రామానికి చేరుకుంది. టిడిపి నాయకుల భారీ ఎత్తున కోట్ల దంపతులు,మాజీ మంత్రులకు ఘన స్వాగతం పలికారు. టిడిపి నాయకులు వేదావతి లిఫ్ట్ ప్రాంతాన్ని పరిశీలించారు. రాష్ట్రంలో తెదేపా హయాంలో హంద్రీనీవా,గాలేరు,పట్టిసీమ సాగునీటి ప్రాజెక్టులు కట్టిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలను దృష్టిలో ఉంచుకుని వేదావతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు త్వరగా ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గం నుండే కాక కర్నూలు జిల్లా నుండి భారీ సంఖ్యలో తెలుగుతమ్ముళ్లు,నాయకులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు మాండ్ర శివానందరెడ్డి, కడప పార్లమెంట్ అధ్యక్షుడు,పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి,బనగానపల్లె, డోన్ టిడిపి ఇంచార్జులు బిసి జనార్థన్‌రెడ్డి,ధర్మవరం సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ బిటి నాయుడు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం టిడిపి ఇంచార్జులు కె మీనాక్షినాయుడు, శ్యాంబాబు, జయనాగేశ్వరరెడ్డి, తిక్కారెడ్డి, టిడిపి యువ నాయకులు కోట్ల రాఘవేంద్రరెడ్డి,ఆలూరు టిడిపి యువ నాయకులు రఘుప్రసాద్‌రెడ్డి, ఆదోని మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,మంత్రాలయం బిసి నాయకులు ఉలిగయ్య,కర్నూలు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'మత్తు'ను పారద్రోలుదాం

≫ లని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆయా శాఖల ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన అంశాలపై పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏదైనా విద్యాసంస్థల్లో డ్రగ్స్ వాడకం సమాచారం వస్తే స్పందించాలన్నారు.వెంటనే ఆ కాలేజీ, విశ్వవిద్యాలయాన్ని మ్యాపింగ్ చేయాలన్నారు. విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల ఆనవాళ్లు ఉండకూడదన్నారు.పోలీసులు ఈ విషయాన్ని సవాల్‌గా స్వీకరించాలన్నారు.

రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏ కాలేజీలోనైనా డ్రగ్స్‌కు సంబంధించిన ఉదంతాలు కన్పిస్తే..అక్కడ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.అనుమానమున్న ప్రాంతాల్లో నిఘా పెంచి అక్రమరవాణాకు అడ్డుకట్ట వేస్తోంది.ఎక్కడికక్కడ మత్తుపదార్థాలను నియంత్రించే దశలో చర్యలను చేపట్టింది. క్రమం తప్పకుండా విశ్వవిద్యాలయాలు,కాలేజీలపైన పర్యవేక్షణ ఉండాలన్నారు.కార్యాచరణ తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలన్నారు.ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నామో వచ్చే సమావేశంలో తెలియజేయాలన్నారు. ఆరోగ్యానికి అత్యంత హానికరంగా మారిన గుట్కా విక్రయాలు, రవాణాపైన దృష్టిపెట్టాలన్నారు. గుట్కా అక్రమ రవాణా,విక్రయాలకు సంబంధించిన చర్యలు కఠినంగా ఉండాలన్నారు.ఈ విషయంలో తరచుగా తనిఖీలు చేయాలని వాటి విషయంలో అధికారులు కఠినంగా ఉండాలన్నారు.ప్రతి నాలుగు వారాలకు ఒక సారి ఈ అంశంపై పోలీసు కమిషనర్లు,జిల్లా ఎస్పీలు సమీక్షను నిర్వహించాలన్నారు. అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని, మద్యం తయారీని అడ్డుకోవాలన్నారు.బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక విషయంలో అత్యంత పారదర్శకంగా అమ్మకాలు జరగాలన్నారు. ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తే తీసుకునే చర్యలు కఠినంగా ఉండాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే మరిన్నీ ఇసుక రీచ్‌లు, డీపోల సంఖ్యను పెంచాలన్నారు.

ఎస్ఈబీ కాల్‌సెంటర్ నంబరుపై బాగా ప్రచారం చేయాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ విషయంలో అధికారుల్లో ఏ మాత్రం అలసత్వం పనికి రాదన్నారు. అధికారులు ఈ విషయంలో మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు ప్రతి మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు.అక్రమ మద్యం నియంత్రణ దిశలో ఎస్ఈబీ,ఎక్సైజ్ అధికారులు తీసుకున్న చర్యలు,గంజాయిసాగు అరికట్టడంపై సమీక్షించాలన్నారు.ఇదే అంశాలపై పోలీసు అధికారులు ప్రతి గురువారం సమీక్షించాలన్నారు.తదనుగుణ నివేదికలను అనుసరించి నియంత్రణ చర్యలు ఉద్ధృతం చేయాలన్నారు.

ఈ సమావేశంలో ప్రతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుబాటులో ఉండాలన్నారు.దిశచట్టం,యాప్ ఇంకా సమర్థంగా అమలు కావాల్సిన ఆవశ్యకతను సీఎం జగన్ గుర్తు చేశారు.ఇవి ఇంకా సమర్థంగా వినియోగించాలన్నారు.మద్యం నియంత్రణ,మాదక ద్రవ్యాలను అరికట్టడం వంటి అంశాల్లో సచివాలయాల పరిధిలో మహిళా పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ విషయంలో మహిళా పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సచివాలయాల పరిధిలో మత్తు పదార్థాల వినియోగం,నాటుసారా విక్రయాలు తదితరంశాలపై వచ్చే ఫిర్యాదులపై స్పందించాలన్నారు.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలలు,పాఠశాలల వద్ద ఏర్పాటు చేసే పోస్టరుల్లో 14500 టోల్ ఫ్రీ నెంబరు ఉండాలన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం(ఎక్సైజ్) కె. నారాయణ స్వామి, హోంమంత్రి తానేటి వనిత, డీజీపీ కెవి రాజేంద్రనాథ్,ఎక్సైజ్ శాఖ కమీషనర్ వివేక్ యాదవ్,రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ్, ఎస్ఈబీ కమీషనర్ ఏ,రవిశంకర్,డైరెక్టర్ రమేష్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



రాహుల్ నాయకత్వంలో భారత్ జోడో యాత్ర సోమవారం రాజస్థాన్‌లో కొనసాగిన దృశ్యం

# రాజకీయాలు తెలీదు..

≫సాయం అందిస్తున్నారన్నారు.చంద్రబాబు తన హయంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులను డబ్బు కోసం చేసుకున్నారంటూ అవమానించిన సంగతులు పవన్‌కు తెలియలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కెఏపాల్ రావొచ్చు.పవన్ కల్యాణ్ రావొచ్చు.పోటీ చేయవచ్చు.అవినీతికి హాలిడే ఇచ్చారని పవన్ కల్యాణ్ ఫంచ్ డైలాగ్‌లు మాట్లాడుతున్నారన్నారన్నారు.ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ పవన్ చూసి ఇలా మాట్లాడుతున్నారన్నారు.ఆయన విమర్శలకు కౌంటర్ ఇస్తే కుళ్లకుంటున్నాడన్నారు.రాజకీయాల్లో విమర్శలు చేస్తే సరిపోదని, ప్రతి విమర్శలు ఎదుర్కోవాలన్నారు. ఏడు హత్య కేసుల్లో ముద్దాయిగా వున్న బ్రహ్మారెడ్డిని మాచర్లలో ఇన్‌చార్జిగా చంద్రబాబు పెట్టాడన్నారు. దీంతోనే ఆయన నిజస్వరూపం బయట పడిందన్నారు.రెండు దశాబ్దాలు పిన్నెల్లి కుటుంబ మాచర్లలో వున్నా, ఎటువంటి అశాంతికర వాతావరణం లేదన్నారు.మాచర్లను చంబల్‌లోయ అయిందని చంద్రబాబు ప్రచారంచేస్తున్నా డన్నారు. ఎవ్వరు మాచర్ల దుర్మార్గానికి తెర తీసారన్నది ప్రజలకు తెలుసుకున్నారన్నారు. మాచర్లలో తెలుగుదేశం అరాచకవాదులు రచ్చ చేస్తున్న సందర్భంలో శాసనసభ్యుడు పిన్నెలి సీఎంవోలో ఉన్నారన్నారు.ఆయనపై టిడిపి తప్పుడు ఆరోపణలు చేస్తోందన్నారు.విపక్షనేత సామాజికంగా సున్నిత పరిస్థితులు రెచ్చగొట్టడ సరికాదని తెలిసినా చంద్రబాబు స్వార్ధం కోసం మాచర్లలో అరాచకశక్తులతో విధ్వంసం చేయిస్తున్నాడన్నారు.

# ప్రత్యేక బస్సులు

≫ యించిందని తెలిపారు.ఉద్యోగులు ఓటీలు,అలవెన్సులు ఇచ్చే ప్రక్రియను కూడా ప్రారంభించామన్నారు.
వివరాలను సీఎఫ్ఎంఎస్‌లో ఆప్‌లోడ్ చేస్తున్నామన్నారు. అలవెన్సులపై ఇచ్చే ప్రక్రియను కుడా ప్రారంభించామన్నారు. అలవెన్సులపై ఆర్టీసీ ఉద్యోగులు ఎవరూ ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు. ఆర్టీసీ ఆదాయాన్ని ప్రతి రోజు ప్రభుత్వానికి చెల్లించే ప్రతిపాదన ఏదీ లేదన్నారు.

# యుద్ధ నౌక

≫దెబ్బతిన్నది. సమాచారమందుకున్న థాయ్ నౌకాదళం, ఆ యుద్ధనౌక వద్దకు మూడు ఫ్రిగెట్లు, రెండు హెలికాప్టర్లను పంపించింది. వారు అక్కడకు చేరుకుని మొబైల్ పంపింగ్ మిషన్లను నీటిని బయటకు పంపించేందుకు ప్రయత్నించారు. కానీ బలమైన గాలుల కారణంగా అది సాధ్యపడలేదు. ఇంజిన్ వ్యవస్థ పనిచేయకపోవడం, కరెంట్ లేకపోవడంతో మరింత నీరు నౌక లోపలికి వచ్చింది. దీంతో నెమ్మదిగా నౌక ఓ వైపు ఒరుగుతూ నీటమునిగింది. ప్రమాద సమయంలో నౌకలో 106 మంది నేవీ సిబ్బంది ఉన్నారు. వీరిలో 75 మంది నావికులను సహాయక సిబ్బంది కాపాడగా, మరో 31 మంది కోసం ఆదివారం అర్ధరాత్రి నుంచి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నౌకలు, హెలికాప్టర్ల సాయంతో నావికుల కోసం గాలిస్తున్నారు. అయితే ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలను థాయ్ నేవీ ట్విట్టర్లఓ పోస్ట్ చేసింది.

## వారం - వర్జ్యం

**20-12-2022 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె మూల
ద్వాదశి రా.09-10; స్వాతి ఉ.06-45
తదుపరి విశాఖ తె.06-16
వర్జ్యం మ.12-14 ల 01-48
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# కాంగ్రెస్ కీలక భేటీ

≫ నిరంతరం ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాలను చేపట్టేందుకునిర్ణయించింది. భారత్‌జోడో ఇక మరో మూడురాష్ట్రాల్లోపర్యటిస్తే జమ్ముకాశ్మీర్‌లో తన పాదయాత్రను ముగిస్తుంది. తర్వాత వెనువెంటనే హాత్‌సే హాత్‌జోడో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయించింది. వచ్చే ఏడాది ఎన్నికలకు రానున్న రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు ఈ కొత్త కార్యక్రమం మంచి మేలుచేస్తుందని అంచనా. హాత్‌సేహాత్‌జోడో అనేది అటు పార్టీపరంగా అందరు కార్యకర్తలను ఏకం చేయడం ఒక ఎత్తు అయితే సంస్థాగతంగా కూడా పార్టీని బలోపేతంచేసి ప్రజల్లోకి మరింతగా చొచ్చుకుపోయేలా చేస్తుందని అంచనా. కొత్త సమావేశానికి ఎఐసిసి చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షత వహిస్తారు. పార్టీ సమావేశానికి రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్, ఎంపినుంచి కమల్‌నాథ్, కర్ణాటకనుంచి డికెశివ కుమార్, సిద్ధరామయ్య వంటి వారుకూడా హాజరవుతారని సమాచారం.

## వార్తాఫలం

**మేషం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. అనుకున్న పనులు వాయిదా.
**వృషభం:** తీర్థ యాత్రలు చేయాలన్న ఆలోచన ఫలిస్తుంది. గృహ యోగం.
**మిథునం:** విద్యార్థులకు శుభ యోగం. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.
**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.చిరు వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.
**సింహం:** వివాదాలు సమసిపోతాయి. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.
**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలుంటాయి.
**తుల:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.
**వృశ్చికం:** బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు. దేవాలయాలు సందర్శిస్తారు.
**ధనుస్సు:** వృథా ఖర్చులుంటాయి. ఆరోగ్య, ఆహార సలహాలు-సూచనలు పాటించండి.
**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. సాహస యాత్రలు చేస్తారు. స్త్రీలకు శుభ యోగం.
**కుంభం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.
**మీనం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. భూ వివాదాలు తీరుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తెలంగాణ సిఎం కెసిఆర్‌తో నేడు పంజాబ్ సిఎం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,డిసెంబరు 19:** ఆప్ పార్టీ అగ్రనేత, పంజాబ్ ముఖ్యమంత్రి భగ్వంత్ సింగ్ మాన్ మంగళవారం హైదరాబాద్‌కు రానున్నారు. ఈ సందర్భంగా భారత్ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో భేటీ కానున్నారు. నగరంలో జరగనున్న పెట్టుబడిదారుల సదస్సులో పాల్గొనడానికి ఆయన హైదరాబాద్‌కు వస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్‌కు వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయన్ను ప్రగతి భవన్‌కు ఆహ్వానించారు. మంగళవారం మధ్యాహ్నం ఇరువురు సిఎంలు కలిసి భోజనం చేయడంతో పాటు సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా జాతీయ రాజకీయాలు,కేంద్ర ప్రభుత్వ విధానాలు, రాష్ట్రాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సహా పలు అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈనెల 24వ తేదీన తెలంగాణకు పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ సర్దార్ కుల్తార్ సింగ్ సంధ్వన్ రానున్నారు. స్పీకర్‌తో పాటు మరో ఐదుగురు సభ్యుల బృందం హైదరాబాద్‌కు రానుంది.

# తెలుగు రాష్ట్రాలు

≫ చేరాయని పేర్కొంది. 2017-18లోనే 95.9 శాతం అప్పులు నమోదైనట్లు తెలిపింది. 2017-18నాటికి గతేడాదితోపోలిస్తే 18.7శాతం అప్పులుంటే, 2021-22 నాటికి 16.7శాతంగా ఉన్నట్లు స్పష్టంచేసింది. రాష్ట్ర స్థూల జాతీయ ఉత్పత్తిలోనూ గత మూడేళ్లుగా అప్పుల శాతం పెరుగుతూ పోతోందని కేంద్రం తెలిపింది.2016లో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో అప్పుల శాతం15.7 ఉండగా, తర్వాత భారీగానమోదైనట్లు వెల్లడించింది.

# పరస్పర సహకారం

≫ సెజ్‌ను ప్రారంభించే అవకాశాలను భారతప్రభుత్వం అన్వేసిస్తుందని ఆయన పేర్కొన్నారు. దీనిపై స్పందించిన శ్రీసిటీ ఎండీ ప్రధాన్ పర్యటన తమకు చాలా ముఖ్యమైందన్నారు.అతని పరిశీలనలు సూచనలు చాలా విలువైనవని తెలిపారు. దౌత్యవేత్తలతో పాటు పారిశ్రామిక ప్రముఖులు తప్పక సంధర్శించాల్సిన ప్రదేశంగా శ్రీసిటీ ఉన్నందుకు తాము గర్విస్తున్నామన్నారు. శ్రీసిటీ ప్రాజెక్టు అమలు నమూనాను పలువురు అధ్యయనం చేయడం గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. శ్రీసిటీ అధికారులతో చర్యల్లో హైకమీషనర్ శ్రీసిటీలోని పలు అంశాలపై ఆసక్తిని కనపరిచారు. శ్రీసిటీలోని పలు పరిశ్రమలను చుట్టి చూశారు. శ్రీసిటీలోని మౌళిక సదుపాయాలు, పర్యావరణ అనుకూల వాతావరణం పట్ల సంతృప్తిని వ్యక్తం చేసిన హైకమీషనర్ , శ్రీసిటీ ప్రణాళిక, ఖచ్చితమైన అమలు, స్థిరమైన పట్టణీకరణ సూత్రాలు, ఉపాధి కల్పన అంశాలను ప్రశంసించారు.

# గ్యాస్ బండ రూ. 500!

≫ ప్రస్తుతం ఒక్కటిమాత్రమే చెపుతా. ఉజ్వలపథకం కిందప్రధాని మోడీ పేదలకు ఎల్పీజీ కనెక్షన్లు గ్యాస్ ఒవెన్లు అందిస్తున్నారు. కానీ సిలిండర్‌ఖాళీగానే ఉంది. ఎందుకంటే ఇపుడు రేట్లు రూ.400 నుంచి రూ.1040కి చేరాయని మోడీ బిజెపి ప్రభుత్వంపై విమర్శలుచేసారు. దశాబ్దకాలంలో ఇంధన వినియోగం రెట్టింపు అయింది. ఎనిమిదేళ్లలో పన్నులరూపంలో వచ్చే ఆదాయం కూడా పెరిగిందని, అయినా పన్నులు తగ్గడంలేదని అన్నారు. అన్ని రకాల పెట్రో ఉత్పత్తులపై వివిధ రకాలపన్నులరూపంలోకేంద్రానికి 2014:15 సంవత్సరంలో 1.72 లక్షలకోట్ల ఆదాయం వస్తే గత ఆర్థికసంవత్సరంలో అదికాస్తా ఐదురెట్లు పెరిగిందన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి గెహ్లోత్ గత బడ్జెట్‌లోనే ఉద్యోగులతోపాటు సామాన్యులకు వరాలుప్రకటించారు. ఉద్యోగులకు సిపిఎస్‌ను రద్దుచేస్తూ నిర్ణయించారు. 2004 తర్వాతచేరినవారెవరికీ సిపిఎస్ ఉండదని పాత పింఛన్‌విధానమే ఉంటుందన్నారు. రాజస్థాన్‌లో 5.32 లక్షలమందిసిపిఎస్ ఉద్యోగులంటే వీరికి ఈ ఏడాదినుంచి ఏప్రిల్‌నుంచి ఒపిఎస్ అమలుచేస్తోంది. ఉద్యోగులు ప్రభుత్వం వాటాగా జమచేసిన ఎన్ఎస్‌డిఎల్‌లో రూ.39వేల కోట్లు ఉనానయి. ఈ మొత్తం వచ్చాక ఉద్యోగుల వాటాను వారి పిఎఫ్ ఖాతాలకు మళ్లించి ఉద్యోగి బేసిక్‌లో పిఎఫ్‌కు జ.మచేసే 12శాతం మొత్తానికి వడ్డీ రుణాలు ఇస్తుంది. పదవీవిరమణసమయంలో వెనక్కి వస్తుందని గెహ్లోత్ చెప్పారు.

## కరోనా సమాచారం



**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.79 కోట్లు
మరణాలు-66.72 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 133
మరణాలు - 0

**తెలంగాణలో**
తాజా కేసులు- 6
మృతులు -0

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:19/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 548418
2nd Prize Rs.7000/- 19294
3rd Prize Rs.3500/-
19263 28119 35496 39774 53254
58363 63687 75791 88275 99792
4th Prize Rs.200/-
0376 0564 0860 1628 2293 2378 3457
4681 8870 9953
5th Prize Rs.100/-
0045 0356 2198 2733 4623 6665 6693
7436 8981 9488
6th Prize Rs.50/-
0148 2117 3558 5084 6119 7606 8945
0405 2538 3591 5127 6348 7643 8972
0573 2639 3650 5138 6437 7762 9098
0710 2656 3808 5342 6604 7826 9279
1330 2728 3888 5452 6724 7847 9302
1335 2801 3921 5498 6752 7906 9366
1344 2861 4125 5537 6819 7919 9590
1352 2884 4150 5784 6988 7998 9813
1472 2927 4208 5813 7155 8020 9820
1585 3035 4253 5827 7186 8024 9883
1802 3063 4323 5830 7187 8132
1831 3220 4355 5885 7191 8252
1873 3402 4458 5887 7264 8382
1931 3404 4890 5982 7582 8545
2079 3498 4992 6036 7585 8886

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 231486
2nd Prize Rs.7000/- 14335
3rd Prize Rs.3500/-
21793 28307 29755 31885 38637
42421 42496 60261 69580 75110
4th Prize Rs.200/-
0172 0217 1341 1523 5825 6334 6436
7053 7698 7738
5th Prize Rs.100/-
0750 1998 2312 3059 3898 4358 7206
7305 7570 9683
6th Prize Rs.50/-
0209 2413 4440 5843 7328 8471 9381
0221 2445 4446 5899 7515 8477 9423
0263 2544 4464 6097 7622 8541 9545
0381 2545 4573 6331 7735 8585 9617
0569 2612 4685 6472 7745 8611 9740
0844 2766 4799 6771 7843 8671 9793
0880 2803 4879 6845 7883 8837 9863
0968 2897 5088 6898 7933 8849 9897
1089 3350 5100 6950 7991 8954 9939
1131 3477 5148 6972 8130 9103 9978
1223 3524 5358 6994 8238 9104
1232 3539 5432 7071 8264 9210
1260 3720 5625 7205 8374 9270
1390 4089 5641 7210 8459 9313
1973 4414 5758 7216 8467 9356

## ROSA DEER ROYAL MONDAY
DrawDate on:19/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 166529
2nd Prize Rs.7000/- 14301
3rd Prize Rs.3500/-
09783 20497 25033 54576 58333
59871 60443 63760 72876 77809
4th Prize Rs.200/-
1774 4165 6775 7197 7636 7900 8088
8317 8456 9049
5th Prize Rs.100/-
0783 1947 2799 3970 4516 4588 6066
6316 6754 9134
6th Prize Rs.50/-
0158 1786 2739 4238 5959 7734 8886
0277 1910 2779 4385 6099 7838 9028
0321 1997 2879 4460 6162 7955 9084
0457 2210 2931 4534 6367 7991 9148
0484 2221 3110 4554 6374 8057 9305
0512 2303 3140 4619 6459 8259 9392
0611 2392 3158 4763 6591 8265 9458
0751 2398 3248 4776 6631 8455 9487
0765 2424 3599 4940 6847 8619 9508
0860 2506 3664 5107 7100 8628 9751
0887 2520 3758 5228 7128 8637
0962 2555 4023 5509 7178 8674
1090 2566 4055 5733 7233 8675
1447 2616 4171 5870 7466 8714
1458 2722 4195 5920 7666 8863

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 942637
2nd Prize Rs.7000/- 97363
3rd Prize Rs.3500/-
01518 07285 10380 37966 41085
56068 58518 85699 88971 95127
4th Prize Rs.200/-
0045 1300 1502 2201 2699 3071 3175
5886 9223 9800
5th Prize Rs.100/-
0729 2230 3332 4560 5481 6340 6876
7034 9361 9834
6th Prize Rs.50/-
0172 1690 3236 4645 5893 7301 8729
0176 1760 3746 4773 5971 7305 8825
0339 1818 3929 4806 6012 7351 8853
0394 1867 3988 4813 6071 7365 9003
0480 1993 4055 4912 6115 7483 9040
0602 2087 4180 5044 6184 7507 9233
0720 2143 4205 5145 6300 7552 9433
0805 2171 4247 5211 6422 7585 9484
0855 2185 4378 5264 6651 7823 9490
1110 2267 4423 5314 6711 7866 9577
1375 2392 4454 5455 6870 8177
1381 2841 4585 5570 6944 8182
1417 2913 4604 5624 7126 8226
1442 2922 4610 5738 7134 8536
1615 3067 4628 5861 7189 8677

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:19/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 697254
2nd Prize Rs.7000/- 55514
3rd Prize Rs.3500/-
12821 14076 14656 21620 46378
60416 65414 68677 75454 78581
4th Prize Rs.200/-
0588 0760 1146 1337 1853 2563 5674
7482 8109 8232
5th Prize Rs.100/-
0335 3554 4602 4712 5193 6002 6317
6963 8345 8942
6th Prize Rs.50/-
0168 1763 3038 4841 6122 7513 9418
0304 1783 3161 4877 6709 7597 9450
0321 1903 3186 4893 6752 8042 9589
0875 2223 3293 4907 6793 8094 9593
0940 2342 3400 4909 6903 8241 9647
0941 2405 3666 5212 6930 8469 9674
0992 2496 3675 5278 6946 8477 9681
1096 2616 3917 5325 6959 8524 9775
1120 2643 4063 5355 7030 8658 9816
1181 2684 4207 5380 7034 8749 9882
1191 2721 4321 5390 7068 8927
1226 2764 4339 5555 7104 8945
1327 2889 4441 5707 7363 9241
1352 2961 4491 5824 7424 9288
1755 2990 4708 6105 7491 9417

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 784973
2nd Prize Rs.7000/- 23463
3rd Prize Rs.3500/-
09710 14335 40152 45886 57436
57528 81306 83919 94707 95370
4th Prize Rs.200/-
0355 1180 2154 3881 4939 6714 7322
7510 8101 8502
5th Prize Rs.100/-
0151 0198 0664 0701 0982 2705 4299
5133 7181 9945
6th Prize Rs.50/-
0021 1214 3038 4540 6148 7541 9009
0149 1244 3136 4656 6271 7563 9091
0181 1257 3221 5011 6407 7858 9191
0204 1530 3448 5031 6678 7901 9284
0222 1774 3612 5149 6694 7951 9340
0276 1822 3695 5222 6809 8097 9396
0360 2132 3747 5305 6900 8259 9400
0390 2197 3792 5510 6937 8389 9421
0638 2225 3839 5554 6967 8452 9694
0685 2289 3937 5591 7040 8482 9792
0724 2307 3970 5631 7147 8560
0727 2548 4029 5768 7186 8572
0779 2661 4138 6040 7222 8923
0971 2779 4197 6080 7433 8958
1115 3018 4455 6122 7475 8970

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:19/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 967803
2nd Prize Rs.7000/- 59353
3rd Prize Rs.3500/-
05095 28075 46439 46960 51393
56568 61211 65787 78543 96431
4th Prize Rs.200/-
0058 1565 3192 3257 3317 3874 3897
4718 5057 7528
5th Prize Rs.100/-
2619 3200 4541 5359 5540 5996 7345
7855 8368 8569
6th Prize Rs.50/-
0002 1166 2649 4450 5952 7701 8927
0062 1212 2859 4454 6335 7754 8972
0288 1531 2919 4464 6347 7939 9052
0405 1597 2972 4487 6373 7949 9153
0537 1634 3077 4645 6428 8146 9292
0578 1844 3149 4746 6460 8288 9340
0623 1990 3232 5001 6638 8321 9342
0631 2019 3378 5188 6717 8378 9558
0734 2059 3419 5522 6753 8426 9729
0746 2073 4052 5573 6934 8474 9966
0850 2083 4187 5578 7095 8526
0908 2180 4198 5801 7101 8627
1036 2263 4240 5812 7223 8732
1096 2386 4282 5815 7296 8798
1105 2430 4449 5820 7436 8906

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 479117
2nd Prize Rs.7000/- 09668
3rd Prize Rs.3500/-
07689 40629 52287 59911 62069
71755 73438 74959 91911 99572
4th Prize Rs.200/-
0433 1557 1955 2407 2469 3984 4231
5513 6839 8838
5th Prize Rs.100/-
0146 1807 3036 5371 5722 6296 6923
7222 7438 9362
6th Prize Rs.50/-
0219 1370 2830 4173 5404 7665 8601
0409 1440 2860 4203 5800 7678 8761
0428 1580 3126 4327 5836 7687 8806
0526 1769 3140 4425 5951 7948 9086
0625 1879 3279 4523 6256 7964 9295
0711 1998 3284 4551 6425 8142 9445
0763 2141 3293 4569 6558 8147 9588
0804 2201 3342 4593 6614 8149 9745
0832 2229 3361 4665 6703 8201 9909
0881 2352 3487 4678 6744 8251 9935
0890 2549 3573 4748 6890 8263
0903 2669 3575 4916 7035 8355
0992 2709 3794 5095 7042 8503
1214 2761 3861 5367 7158 8561
1346 2782 3923 5374 7433 8600

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:19/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 748508
2nd Prize Rs.7000/- 38722
3rd Prize Rs.3500/-
18887 20774 25493 27983 31322
50577 59430 86400 87654 87847
4th Prize Rs.200/-
0461 2754 2774 2821 3208 3351 3804
4221 7132 9943
5th Prize Rs.100/-
1917 3776 4243 4310 6177 7344 7407
7908 9274 9309
6th Prize Rs.50/-
0088 2628 4179 5619 6240 7662 9471
0215 2675 4388 5655 6282 7683 9544
0220 2679 4563 5689 6593 8273 9596
0229 3230 4620 5731 6667 8332 9658
0507 3303 4637 5736 6714 8420 9714
0778 3323 4645 5907 6990 8623 9739
0979 3333 4712 5954 7046 8683 9953
1020 3368 4741 5958 7075 8923 9975
1288 3434 4761 5971 7323 8949 9987
1416 3700 4854 6040 7393 9008 9991
1481 3736 4865 6051 7485 9009
1829 3822 4941 6097 7502 9042
2043 3939 5085 6179 7504 9179
2396 3975 5132 6205 7520 9225
2607 4046 5354 6231 7652 9404

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 864946
2nd Prize Rs.7000/- 53200
3rd Prize Rs.3500/-
23944 30330 38555 41246 44242
57988 58564 91174 91628 99447
4th Prize Rs.200/-
0292 1848 2226 2280 5076 7053 8126
8184 8311 9811
5th Prize Rs.100/-
1426 1461 3934 3939 4414 4902 5727
6339 6758 8091
6th Prize Rs.50/-
0003 1120 2564 4307 6070 7479 8768
0099 1159 2643 4751 6152 7482 8860
0171 1354 2690 4968 6230 7525 8870
0307 1417 2766 5018 6270 7640 8880
0333 1544 2919 5122 6392 7849 9295
0344 1751 3091 5237 6395 7983 9689
0368 1803 3237 5259 6419 7999 9724
0533 1835 3381 5361 6548 8052 9786
0551 2075 3887 5404 6657 8085 9945
0830 2086 3909 5491 6783 8138 9981
0898 2259 3947 5531 6881 8142
0919 2273 3982 5611 6968 8206
0962 2342 4016 5849 7211 8243
0968 2350 4028 5980 7226 8464
0997 2450 4240 5986 7435 8469

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:19/12/22

DAY - SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 173312
2nd Prize Rs.7000/- 49340
3rd Prize Rs.3500/-
16120 16811 27222 38945 51303
62425 73547 73743 84642 95915
4th Prize Rs.200/-
0696 2096 3004 3292 4695 6505 7806
8141 9268 9712
5th Prize Rs.100/-
0740 1035 1338 3571 5033 5473 5603
6095 7312 9128
6th Prize Rs.50/-
0053 1170 2738 3998 5048 6495 8240
0135 1252 2781 4151 5078 6524 8378
0234 1270 2808 4158 5196 6614 9090
0420 1468 2943 4311 5487 6634 9565
0437 1661 2966 4374 5495 6660 9677
0478 1798 3233 4461 5539 6742 9736
0541 1816 3244 4562 5702 7205 9746
0595 1918 3250 4643 5789 7321 9901
0846 2093 3300 4728 5832 7495 9935
0872 2161 3333 4737 5974 7533 9967
0976 2201 3484 4811 6025 7658
1012 2292 3582 4851 6051 7774
1081 2299 3768 4885 6068 8155
1106 2359 3839 4970 6094 8193
1162 2659 3863 5032 6449 8199

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 761234
2nd Prize Rs.7000/- 59216
3rd Prize Rs.3500/-
15200 26727 37601 48465 59925
61967 72822 83322 83852 94944
4th Prize Rs.200/-
3190 3964 6368 6784 8085 8532 8972
9454 9848 9987
5th Prize Rs.100/-
0868 1271 2591 3533 4601 4820 5248
8681 8752 9857
6th Prize Rs.50/-
0162 2049 3683 4914 6346 7424 8865
0235 2234 3751 5088 6429 7464 8918
0366 2665 3863 5167 6524 7517 8925
0433 2687 3868 5182 6564 7572 8992
0476 2709 3976 5382 6573 7680 9126
0494 2744 4120 5496 6639 8187 9345
0667 2815 4379 5608 6748 8263 9413
0795 2944 4407 5723 6801 8275 9580
1239 3000 4478 5766 7081 8411 9705
1300 3014 4555 5875 7086 8448 9839
1349 3105 4612 5941 7150 8469
1410 3184 4622 6052 7173 8517
1502 3244 4782 6180 7219 8695
1753 3290 4815 6187 7299 8733
1821 3669 4822 6191 7325 8839

# రాష్ట్రంలో విప్లవాత్మకరీతిలో సంస్కరణలు తెచ్చిన ఘనత సీఎం జగన్‌దే: మంత్రి రోజా

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విప్లవాత్మకరీతిలో సంస్కరణలను తీసుకుని వచ్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని రాష్ట్ర సాంస్కృతిక ,క్రీడాశాఖా మంత్రి ఆర్కే రోజా అన్నారు. సోమవారం స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో సీఎం జగన్ 50వ జన్మదినం సందర్భంగా రెండు రోజుల పాటు జరిగే సాంస్కృతిక సంబరాలను ప్రారంభించారు. ఈ ఉత్సవాలను ఏపీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. కళాకారులకు మండల. డివిజన్, జిల్లా స్థాయిల నుంచి సంబరాల సందర్భంగా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తారు. ఈ సంబరాల ప్రారంభం అనంతరం జరిగిన సభలో రోజా మాట్లాడుతూ పేదల ప్రజల మోములల్లో చిరునవ్వులు నింపుతున్న సీఎం జగన్ నిండు నూరేళ్ళు ఉండాలనే దిశగా ప్రజాశీర్వాదాన్ని అందించాలన్నారు. రాష్ట్రంలో కళాసాంస్కృతిక రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. సాహిత్య, కళాసేవా రంగాల్లో వారికి మంచి ప్రోత్సాహం, వారి కృషికి తగిన పురస్కారాలను అందిస్తున్నామన్నారు. దేశంలో విద్య, వైద్య, పేదలకు ఇళ్ళు కల్పన, వ్యవసాయం తదితర రంగాల్లో అభ్యుదయాన్ని సీఎం జగన్ తీసుకుని వచ్చారన్నారు. పవన్ కల్యాణ్ లాంటి వాళ్ళకు ఉత్తరకుమార ప్రగల్భాలు పలకడం సాధారణమన్నారు. గత ఎన్నికల్లో జగన్‌ను అస్సలు అసెంబ్లీ గుమ్మం దాటనివ్వని పవన్ బీరాలు పలికారన్నారు. చివరికి ఆయనకే ఆ అవకాశం దక్కలేదన్నారు. ఇప్పుడు జగన్‌ను గెలవనివ్వనంటున్నాడన్నారు .ప్రజలు జగనన్నను వెన్నంటే ఉంటారన్నారు. జగన్‌ను లక్ష్యంగా చేసి పవన్ ఆయన దత్తతండ్రి చేస్తున్న దుష్ప్రచారాన్ని జనం గ్రహిస్తున్నారన్నారు. ఈ సారి పవన్ ఒడిపోవడం పార్టీ మూసేసి హైదారాబాద్ వెళ్ళిపోవడం ఖాయమన్నారు. బీసీల మీద పవన్‌కు అస్సలు ప్రేమలేదన్నారు. చంద్రబాబు వెనుక తోకలాగా తిరిగే పవన్ వెనుక బీసీలున్నారా? అంటూ ప్రశ్నించారు. నాదెండ్ల మనోహర్ కువిమర్శలు మానుకోవాలన్నారు. ప్రజలకు మంచి జరగకూడదనే క్షుద్రరాజకీయమే పవన్, చంద్రబాబుదన్నారు. జనానికి మంచి చేస్తామనే మాట వారి నోటరాదని, సంక్షేమాన్ని ఆపమని వారు పదే, పదే మాట్లాడటం దురదృష్టకరమన్నారు. పవన్ కల్యాణ్ రాజకీయాలకు పనికిరాడన్నారు. ఆయన నటుడుగా గొప్పవాడన్నారు. పోలవరంపై పవన్ విమర్శలకు వింతగా మాట్లాడుతున్నాడన్నారు. చంద్రబాబు ఉన్నప్పుడు ఈ ప్రాజెక్ట్‌పై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. మంత్రి జోగి రమేష్, రాష్ట్ర ప్రణాళికబోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, ఎంఎల్ఏ కైలే అనిల్‌కుమార్, ఎంఎల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, జెడ్పీచైర్మన్ ఉప్పల హారికా, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,ఎపీ సృజనాత్మక, సాంస్కృతిక శాఖ చైర్మన్ వంగపండు ఉషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తిలో శివయ్య సేవలో విదేశీ భక్తులు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి విదేశీ భక్తుల తాకిడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఆలయానికి అమెరికా, కెనడా, రష్యా దేశాలకు చెందిన సుమారు 40 మంది భక్తులు విచ్చేసారు. వారికి రాపూరు మండలంలో ప్రఖ్యాతిగాంచిన పెంచులకోనలో వెలసిన కరుణామయి ఆశ్రమం వ్యవస్థాపకురాలు విజయేశ్వరి దేవి నాయకత్వం వహించి తీసుకొచ్చారు. ఇటీవల కాలంలో విజయేశ్వరి దేవి విదేశీ భక్తులను శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి తరచూ తీసుకొస్తున్నారు. ఇక్కడి ఆలయ నిర్మాణ క్రమం, ఇక్కడ దాగున్న శిల్పకళా చాతుర్యం, ఆలయ ప్రాశస్త్యంను వివరిస్తున్నారు. అంతేకాక విదేశాల నుంచి వచ్చిన భక్తులు ఇక్కడ నిర్వహించే సేవలు పూజలు జరిపించుకుంటున్నారు. కొందరు భక్తులు విశేష మైన రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా కొందరు భక్తులు అభిషేక సేవల్లో పాల్గొంటున్నారు.

సోమవారం ఆలయంలో భక్తుల తాకిడి ఉండగా విదేశీ భక్తులు రావటం తో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆలయంలో వెలసిన స్వయంభువు, దేవేరిని దర్శించుకున్న వారికి ఆలయంలోని ప్రత్యేకతలను విజయేశ్వరి దేవి వివరించారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించే పూజలు, అభిషేకాలు, దేవస్థానం చేపడుతున్న కాటేజీల నిర్మాణాలకు సంబంధించి వివరించారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు.
ఏర్పాట్లను ఎఇఓ లోకేష్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ దామోదరం తదితరులు పర్యవేక్షించారు.

# నాటా తెలుగు మహాసభలు: సీఎం జగన్‌కు ఆహ్వానం

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాలోని డల్లాస్ రాష్ట్రంలో 2023 జూన్30 నుంచి జూలై2 వరకు జరిగే నాటా తెలుగు మహాసభలకు ఏపీ సీఎం జగన్‌కు ఆహ్వానం లభించింది. నాటా ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి కొరసపాటి. నాటా సభ్యులతో పాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రతాప్‌రెడ్డి బీమిరెడ్డిలతో కూడిన బృందం సోమవారం సీఎం జగన్ కార్యాలయానికి చేరుకుంది. వారు సీఎం జగన్‌ను కలుసుకుని నాటా తెలుగు మహాసభలకు రావాలని ఆహ్వానించారు. సభల్లో నార్త్ అమెరికా ప్రాంత తెలుగువారితో పాటు, ఆ దేశంలోనే వివిధ రాష్ట్రాల వారు ఈ సభకు వస్తారని సీఎం జగన్ నాటా ప్రతినిధులు వివరించారు. జూన్30నుంచి మూడు రోజుల పాటు సభలో తెలుగుతేజం ఉట్టిపడుతుందని వారు సీఎం జగన్ వివరించారు. సీఎం జగన్‌కు నాటా తెలుగుసభల ఆహ్వానం అందించిన ఆ సంస్థ సభ్యులు లాంచనంగా ఆయనకు చిరు సత్కారం అందజేసారు. ఆహ్వానంతో పాటు, అద్భుతమైన జ్ఞాపికను అందించారు. వారి ఆహ్వానం పట్ల సీఎం జగన్ స్పందించారు. సభలకు వచ్చేందుకు సుముఖతను వ్యక్తం చేసారు.



డల్లాస్‌లో జరిగే తెలుగు మహాసభలకు ఆహ్వానం అందిస్తోన్న ఆటా సభ్యులు

# వివాహమైన మూడోరోజే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న పెళ్లికొడుకు

## కేసు నమోదు చేసిన పోలీసులు

**రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త:** వివాహం అయ్యి మూడో రోజున పెళ్ళికొడుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. మృతుని చినాన్న, వార్డుమెంబరు దాసరి ఏసుబాబు ఇచ్చిన పిర్యాదులో వివరాలను జెడ్డంగి ఎస్ఐ కె. షరీఫ్ వెల్లడించారు. ఈనెల 17 తేదీన బోర్నగూడెం గ్రామానికి చెందిన కూరగాయలు వ్యాపారి బాలెం నాగభూషణం (30) ఇదే మండలం తంటికొండ పంచాయతీ సింగంపల్లి గ్రామానికి చెందిన ఓ యువతితో కాకినాడ జిల్లా యర్రవరం పంచాయతీ సోమవరం గ్రామలో గల ఆలయంలో శాస్త్రోక్తంగా వివాహం అయ్యింది. 18 తేదీన మొదటిరాత్రి కార్యక్రమం అయిన పిదప 19 తేదీ తెల్లవారుజామున నాలుగు గంటలు సమయంలో బహిర్భూమికి వెళ్ళి వస్తానని చెప్పి గ్రామసమీప వాగు వద్ద ఉన్న నెమలిచెట్లుకు తాడుతో నాగభూషణం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో స్థానికులు చూసి మృతదేహాన్ని మృతుని ఇంటికి తీసుకుని వచ్చారు. సంఘటనా ప్రాంతాన్ని రాజవొమ్మంగి సిఐ రవికుమార్ పరిశీలించారు. మృతుని పెదనాన్న ఇచ్చిన పిర్యాదుపై సెక్షన్ 174 క్రింద కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టమార్టమ్ నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబీకులు, రెవిన్యూ సిబ్బంది సమక్షంలో పోస్టమార్టమ్ అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించామని ఎస్ఐ అన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు. ఈకార్యక్రమంలో చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఎస్ఐ కె. షరీఫ్, కానిస్టేబుల్ గంగాధర్, విఆర్ఓ నాగేశ్వరరావు, విఆర్ఏ సాగిన అర్జున్ పాల్గొన్నారు.





# మృత్యుంజయస్వామికి ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామివారికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, సేవలందించటం ఆనవాయితి. సోమవారం శివయ్య దర్శనానికి కూడా భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. అంతేకాక శివయ్య అభిషేక ప్రియుడంటారు. సోమవారం శివయ్యకు రుద్రాభిషేకాలు జరిపించుకొనుటకు భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరౌతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో ఆలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి ప్రతి సోమవారం ప్రత్యేకాభిషేకాలు నిర్వహిస్తున్నారు. సాధారణంగా ఇక్కడ వర్షాభావం ఉన్నపుడు మృత్యుంయస్వామి అభిషేకాలు నిర్వహించటం ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు భక్తి శ్రద్ధలతో పూజలు జరపటం అభిషేకాలు జరపటం జరుగుతుంది. సోమవారం ఆలయంలోని ప్రధాన మూల విరాట్టు వద్ద రద్దీని తగ్గించుటకు మృత్యుంజయ స్వామి కి అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం స్వామి లింగానికి ముందు వెలసిన వినాయకునికి ప్రత్యేక పూజలు జరిపారు. తరువాత మృత్యుంజయస్వామి అభిషేకాలను నిర్వహించారు. స్వామి వారికి షోడషాభిషేకాలు జరిపారు. తరువాత ప్రత్యేక అలంకారాల్లో భాగంగా పూలు, ఆభరణాలతో శోభాయమానంగా ముస్తాబు చేసారు. ధూప, దీప నైవేద్యాలు మహామంగళ హారతులు సమర్పించారు. ఆలయ ప్రాంగణమంతా హర హర మహాదేవ శంభో శంకర అనే నినాదాలతో మార్మోగింది.




# విద్యాభివృద్ధికి జగన్ పెద్దపీట

## రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత

**గన్నవరంరూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సియం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్రహోంమంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. గన్నవరంలోని వివిఎస్. సెయింట్‌జాన్స్ పాఠశాలలో సోమవారం సాయంత్రం పేరెంట్స్‌డే కార్యక్రమం నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వనతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థుల నుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సియం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు. అమ్మఒడి కార్యక్రమం ద్వారా పేదవిద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. పేదవిద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించాలని సూచించారు. చదువు ద్వారానే వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చక్కగా చదువుకోవాలని కోరారు. ఈపాఠశాలలో చదివిన విద్యార్థులు ఎందరో దేశవిదేశాల్లో ఉన్నారని, క్రమశిక్షణకు ఈపాఠశాలను మారుపేరుగా చెప్పవచ్చన్నారు. గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్‌కుమార్, కార్డియాలజిస్ట్ డాక్టర్ వేంపాటి విశ్వకాంత్‌కుమార్, ఏపిఎస్ఎస్‌డిసి లిమిటెడ్ ఉపాధ్యక్షులు డాక్టర్ జి. శేఖర్‌బాబు, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు పి. రవికుమార్ తదితరులు ప్రసంగించారు.

# అరెస్టులతో రైతు ఉద్యమాన్ని ఆపలేరు

## కలెక్టరేట్ ప్రధాన ద్వారంపైకి దూసుకెళ్లిన సిపిఐ శ్రేణులు

## పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అరెస్టు

**అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు తుఫాన్ వల్ల రైతులకు జరిగిన నష్టాలపై సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ముందుగా అనంతపురం జిల్లా కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట సోమవారం సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పురుగు పట్టిన పత్తి, కంది మొక్కలు ప్రదర్శిస్తూ కలెక్టరేట్ ఎదుట బైఠాయించి వినూత్న నిరసనకు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగాపంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతపురంజిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు కార్యాలయంలోకి వెళ్తున్న సిపిఐ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తమ నేతలను పోలీసులు అడ్డుకుఆన్నరని ఆగ్రహించిన ఆ పార్టీ శ్రేణులు కలెక్టరేట్ ప్రధాన ద్వారంవైపు దూసుకెళ్లారు. వెంటనే పోలీసులు రాష్ట్ర కార్దయర్శి రామకృష్ణ సహా, కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్దయర్శి జాఫర్, ఇతర నాయకులను అరెస్టు చేసి ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదలచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అతివృష్టి, అనావృష్టి, నకిలీ విత్తనాలతో రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం దుర్భిక్షంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50వేలు, పండ్లతోటల రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్లు, వరదల భీభత్సంతో అన్ని రకాల పంటలు నాశనమయ్యాయని దీంతో రైతాంగం దుర్భిక్షం ఎదుర్కొంటోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమావేశాలు నిర్వహించుకుంటున్న అధికారులు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఇతర నాయకులు రైతుల దయనీయ స్థితిపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా వాళ్లే చెప్పులతో బాదుకుంటున్నారని మండి పడ్డారు. అనంతలో ప్రధానంగా వేరుశనగ, పత్తి, వరి, కంది, మిరప తదితర వాణిజ్య పంటలు, కర్నూలు జిల్లాలో ఉల్లి, టమోటా సహా అన్ని రకాల పండ్ల తోటల రైతులు ఆదాయం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు ప్రకృతి వైపరీత్యాలుమరోవైపు నకిలీ విత్తనాలతో పత్తి రైతులు పూర్తిగా నష్టపోయారని విచారం వ్యక్తం చేశారు. అధికార పార్లమెంట్ సభ్యులు బ్రహానందరెడ్డి కనుసన్నల్లోనే 31 కంపెనీలు నకిలీ విత్తనాలు సరఫరా చేసినట్లు తెలిసిందన్నారు. దీంతో పత్తి రైతులు ఎకరాకు 30వేలు నుంచి లక్ష రూపాయల వరకు నష్టపోయారని ఏకరువు పెట్టారు. ఇంతా జరుగుతున్నా బాధిత రైతులను ఆదుకోవలనే ఇంకిత జ్ఞానం కూడా అధికార పార్టీకి లేకుండా పోయిందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో రైతు ఉద్యమం కనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 20న కర్నూలు, 21న నంద్యాల జిల్లాల్లోని అన్ని ప్రాంతాల్లో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. రాష్ట్రం దిగొచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు చెన్నప్ప యాదవ్, గోవిందు, జిల్లాకార్యవర్గసభ్యులు సంజీవప్ప, రామకృష్ణ, శ్రీరాములు, లింగమయ్య, గోపాల్, రంగయ్య, రమణయ్య, కత్తి నారాయణస్వామి, పద్మావతి, కేశవరెడ్డి, మల్లికార్జున,

నాగార్జున, నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు కుళ్లాయి స్వామి, చిరంజీవి, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్‌కుమార్, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, నగర కార్యదర్శివర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులు, రైతులు

# దేవుని చెంత సేవచేసుకునే భాగ్యం

## - టిటిడి పాలకమండలిలో సభ్యుడుగా దాసరి కిరణ్ ప్రమాణం



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు, అటు స్వామివారికి సేవకుడుగా పనిచేసే భాగ్యం కలగడం పూర్వజన్మసుకృతమని దాసరి కిరణ్‌కుమార్ తెలిపారు. ఇది దేవదేవుడు వెంకన్న ఇచ్చిన అవకాశం అన్నారు. టిటిడి బోర్డుసభ్యుడుగా ఇటీవల నియమితులైన దాసరి కిరణ్‌కుమార్ సోమవారం ఉదయం అనుచరులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. తొలుత ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ డిప్యూటీ ఇఓ ఎం. రమేష్‌బాబు, ఆలయ అర్చకులు బోర్డు సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టు వెంకన్ననుదర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ డిప్యూటీ ఇఓ ఎం. రమేష్‌బాబు, బోర్డు సెల్ డిప్యూటీ ఇఓ కస్తూరిబాయి, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ స్వామివారి తీర్థప్రసాదాలు ,చిత్రపటం అందించారు.

# సంగం రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం 12లక్షల లీటర్లకు పెంపు

## - సంగం డెయిరీ ఆధ్వర్యంలో మూడు శాటిలైట్ డెయిరీల ఏర్పాటు

## - సంక్రాంతికి సంగం డెయిరీ నూతన ఉత్పత్తులు మార్కెట్లోకి విడుదల

## - సంస్థ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త:** సంగం డెయిరీ రోజువారి ఉత్పత్తి సమార్థ్యాన్ని ఎనిమిది లక్షల లీటర్ల నుంచి 12లక్షల లీటర్లకు పెంచాలని, పశుదాణా కార్మాగారం ఉత్పత్తి సామర్థ్యాన్ని వంద మెట్రిక్ టన్నుల నుండి రెండు వందల మెట్రిక్ టన్నులకు పెంచుతున్నట్లు సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చెప్పారు. చేబ్రోలు మండల, వడ్లమూడి సంగం డెయిరీలో సోమవారం డెయిరీ పాలకవర్గ సమావేశం జరిగింది. తెలుగు రాష్ట్రాలలో మూడు ప్రాంతాలలో శాటిలైట్ డెయిరీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాజమండ్రి, విశాఖపట్టణం మధ్య ఒకటి, నెల్లూరు జిల్లాలో ఒకటి, తెలంగాణాలో మరో డెయిరీని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. దేశవాళి గేదెలు, ఆవుల నుంచి వచ్చే పాలలో అధికంగా ఉండే ఏ2 ప్రోటీన్ మిల్క్‌ను ప్రత్యేక బ్రాండ్‌తో సంగం డెయిరీ మార్కెట్‌లోకి తీసుకు రానుందని ఆయన వివరించారు. సంక్రాంతికి కొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేస్తున్నామని తెలిపారు.

డెయిరీ పాలసేకరణను విస్తృతస్థాయిలో పెంచాలని పాలకవర్గ సమావేశంలో నిర్ణయించామన్నారు. అనంతపురం జిల్లాలో కొత్తగా రెండు చిల్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. తెలంగాణాలో మహబూబ్‌నగర్, రాజమండ్రి ప్రాంతంలో పాల ఉత్పత్తులను మార్కెట్లోకి అందుబాటులోకి తెచ్చామన్నారు. పశుదాణా కార్మాగారంలో 45లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా యంత్ర సామాగ్రిని ఏర్పాటు చేసి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్ర పశుసంవర్ధకశాఖామంత్రి సిదిరి అప్పలరాజు సంగం డెయిరీ గురించి చేసిన ఆరోపణలు రాజకీయంగా కావాలని చేసినవే తప్ప మరొకటి కాదని ఛైర్మన్ నరేంద్రకుమార్ అన్నారు. రాజకీయంగా ఆరోపణ చేయడం ద్వారా సంగం డెయిరీ ప్రతిష్ట దిగజార్చాలని ఈ ప్రభుత్వం అనేక పర్యాయాలు ఒత్తిడి తీసుకొచ్చిందన్నారు.

ఉత్పత్తిదారులు, వినియోగాదారుల నమ్మకమే పెట్టుబడిగా ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని ఛైర్మన్ నరేంద్రకుమార్ తెలిపారు.



డెయిరీ పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

వార్త

మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయే కానీ, సామర్థ్యాలు గుర్తుండవు.

-నెపోలియన్

## 'గోల్డెన్ బాల్' అర్జెంటీనా

ప్రపంచం మొత్తం ఈ ఒక్క మ్యాచ్ కోసమే ఉత్కంఠతో ఎదురుచూసింది. దీనికి తోడు మ్యాచ్ కూడా అద్భుతంగా రెండుదేశాల ప్రజలను నరాలు తెగే ఉత్కంఠకు గురిచేసింది. అదే ఫ్రాన్స్, అర్జెంటీనాలమధ్య జరిగిన ప్రపంచ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్. ఖతార్‌లోని అత్యాధునిక దోహా స్టేడియంలో జరిగిన ఈమ్యాచ్‌లో అర్జెంటీనా చివరి నిమిషంలో పెనాల్టీ షూటౌట్‌తో విజేతగా నిలిచింది. మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. అర్జెంటీనా మూడోసారి ప్రపంచకప్‌ను గెలుచుకుని విశ్వవిజేతగా నిలిచింది. చివరి నిమిషం వరకూ నువ్వా నేనా అనేట్లు సాగిన ఈ మ్యాచ్‌లో అనుక్షణం ఉత్కంఠ భరితంగానే సాగింది. ప్రతిష్ఠమీడియా అపురూపంగానే సాగింది. ఒక్కవైపు అర్జెంటీనా వరకూ లియోనల్ మెస్సీ, మరోవైపు ఫ్రాన్స్ నుంచి కిలియన్ ఎంబాపే ఇరువురూ ఎవరికి వారే తగ్గకుండా హోరాహోరీ పోరును కొనసాగించారు. రెండుసార్లు చెరి సమంగా నిలిచిన ఈ ఫైనల్ మ్యాచ్ చివరకి అర్జెంటీనా యోధుడు మెస్సీ పరం అయింది. గోల్డెన్ బాల్ అందుకున్నాడు. ఈ ఏడాది నవంబరు 20 నుంచి ఈనెల 18వరకూ సాగిన ఈ మ్యాచ్‌ల్లో క్వార్టర్,సెమీస్ దాటుకుని ఫైనల్స్ దాకా వచ్చిన జట్లు రెండేరెండు అని చెప్పుకోవాలి. మొత్తం 32 దేశాలు తమ జట్లను పంపించాయి. ఇవన్నీ కూడా ఫిఫాలో పాల్గొనేందుకు అర్హత సాధించాయి. 24 దేశాలు గతంలో అంటే 2018లో జరిగిన టోర్నీలో పోటీపడ్డాయి. గల్ఫ్‌దేశంలో ఈసారి మొట్టమొదటిసారి ఫిఫా ప్రపంచకప్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చింది. అయితే ఆదివారం నాటి మ్యాచ్‌లో సూపర్ స్టార్ మెస్సీ తన స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడు. ఫ్రాన్స్‌ను ఓడించి అర్జంటీనాను ప్రపంచ విజేతగా నిలపడంతోపాటు తాను సైతం ఛాంపియన్‌గా నిలిచానని గర్వంగా ప్రకటించాడు. అర్జంటీనా పెనాల్టీ షూటౌట్‌లో 4:2గోల్స్‌తోపైచేయి సాధించింది. అర్జంటీనా చివరి సారిగా 1986లో డీగో మరడోనా నాయకత్వంలో ప్రపంచకప్ సాధించింది. మొత్తంగా మూడోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఒకదశలో అన్ని విభాగాల్లోను మెస్సీ జట్టు ఆధిపత్యంతో దూసుకుపోవడం, ఫ్రాన్స్ జట్టు తేలిపోయినట్లుగా అభిమానులు భావించారు. ఫ్రాన్స్ డిఫెన్స్‌ను అర్జెంటీనా జట్టు చివరివరకూ కట్టడిచేసేందుకు అరహారం కృషిచేసింది. ఈమ్యాచ్‌మొత్తం రెండుసార్లు సమయం పొడిగించారు. 2:2తో ఒకసారి కాగా మరో పర్యాయం పొడిగించిన సమయంతో 3:3తో సమం అయింది. ఇక చివరికి పెనాల్టీ షూటౌట్‌లే ఫైనల్ మ్యాచ్‌కు దిక్కయ్యాయి. ఫస్టాఫ్‌నుంచే 2:0తో అర్జెంటీనా ఆధిక్యంలో నిలిచింది. సెకండాఫ్‌లో కూడా తన దూకుడును చూపించింది. పట్టుకోల్పోకుండా ప్రత్యర్థి ఫ్రాన్స్‌పై అటాకింగ్ షాట్లు విసిరింది. ఫ్రాన్స్ గోల్ కీపర్‌కు ఒకదశలో అర్జెంటీనా షాట్లను అడ్డుకోవడమే తలకు మించిన భారంగా మారిందనడంలో సందేహంలేదు. సెకండాఫ్‌లోనే ఇక ఫ్రాన్స్ తన దాడిని మరో వేగంతో అర్జెంటీనా ఒకదశలో నెమ్మదించింది. నిమిషం న్నర వ్యవధిలోనే ఆట స్వరూపం మొత్తం మారిపోయింది. స్టార్ ఆటగాడిగా తనపై ఉన్న భారీ అంచనాలను నిజంచేస్తూ రెండుగోల్స్‌ను సాధించి ఫ్రాన్స్‌ను పోటీలో నిలబెట్టాడు ఫ్రాన్స్ ఆటగాడు కిలియన్ ఎంబాపే. అర్జెంటీనా బాక్స్‌లో కోలోమౌని ఒటామెండిపడేయడంతో ఫ్రాన్స్‌కు పెనాల్టీషాట్ లభించింది. 80వ నిమిషంలో ఎంబాపే సద్వినియోగంచేసుకున్నాడు. అర్జెంటీనా తేరుకునేలోపే మరోగోల్‌చేసి అర్జెంటీనాకు ఒకదశలో చెమటలు పట్టించాడు. అదనపు సమయంలోనూ మ్యాచ్‌ను రెండుదేశాల జట్లు ఉత్కంఠతో నింపేసాయి. 108వ నిమిషంలో గోల్‌తో మెస్సీ తన జట్టును మళ్లీ ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. అదే ఉదుటునా జరిగిన అదనపు సమయం ముగుస్తుందనగానే ఫ్రాన్స్ ఆటగాడు ఎంబాపే కోలుకుని పెనాల్టీ షూటౌట్ మలిచాడు. దీంతో మళ్లీ స్కోరు 3:3తో సమంగా నిలిచింది. ఇక చివరికి షూటౌట్లు తప్పవని నిర్వాహకులు నిర్వహించారు. ఈ షూటౌట్‌లో అర్జెంటీనా గోల్‌కీపర్ మార్టినెజ్ హీరోగా నిలిచాడు. ఫ్రాన్స్ తన మొదటి పెనాల్టీని ఎంబాపె గోల్ చేయగా తర్వాత షూట్‌ను మెస్సీ గోల్‌చేసాడు. ఫ్రాన్స్ తరపున కోమన్ రెండో పెనాల్టీ షూట్‌చేస్తే చైమని మూడో పెనాల్టీ వరుసగా విఫలం అయ్యాయి. మళ్లీ జట్టు ఆధిక్యంలోకి రావడంతో అర్జెంటీనాఅభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. నాలుగో పెనాల్టీని సద్వినియోగంచేసి కోలోమౌని ఫ్రాన్స్ ఆశలను సజీవంగా ఉంచాడు. తర్వాత మాంటియల్ ఫ్రాన్స్ గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టించి పెనాల్టీషూట్‌లో గోల్‌చేయడంతో ప్రపంచకప్ అర్జెంటీనా పరం అయింది. బ్రెజిల్ ఆటగాడు పీలే, అర్జెంటీనా ఆటగాడు డీగోమరడోనా ఫుట్‌బాల్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాళ్లుగా పేరున్న ఫుట్‌బాలర్లు. నైపుణ్యాలు, మెళుకువలు చూపించడంలో వీరికి వీరే సాటి. వీరి తర్వాత స్థాయిలోనే ఇపుడు పోర్చుగల్‌నుంచి క్రిస్టియానో రొనాల్డో, అర్జెంటీనా నుంచి లియోనల్ మెస్సీలు నిలిచారు. ఇపుడు ప్రపంచకప్‌లో రొనాల్డోతో పోలిస్తే మెస్సీ ఎన్నోమెట్లు అధిగమించాడు. ఇదే తన చివరి మ్యాచ్‌గానే చెపుతూ వచ్చినా తన కెరీర్ మరింతగా కొనసాగించాల్సి ఉందని, మరికొంతకాలం కొనసాగుతానని ఈ విజయోత్సాహంలో ప్రపంచానికి చాటి చెప్పాడు. అత్యధికంగా గోల్స్‌చేసిన వీరుడిగాను, అత్యధికంగా బాల్ అసిస్ట్ చేసిన వీరుడుగాను, ప్రపంచకప్‌లు సాధించిన ఫుట్‌బాలర్‌గాను అర్జెంటీనా పేరుప్రతిష్టలను మరింతగా ఇనుమడింపచేసిన మెస్సీకి ఇపుడు ఆదేశం జేజేలు పలుకుతోంది. మొత్తంగా చూస్తే ఫిఫా ప్రపంచకప్ ఈసారి క్రికెట్‌మ్యాచ్‌లకంటే అత్యధిక వీక్షణ కలిగిన టోర్నీగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహంలేదు.

> ఎడం, ఎడంగా నాటిన మొక్కలు కూడా పెరిగే కొద్దీ దగ్గరపడి కలుసుకుంటాయి. కానీ మనుషులు పెరిగిన కొద్దీ దూరమవుతారు.




కొడవటిగంటి కుటుంబరావు

> నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

## ప్రజావాక్కు



### బిజెపి వాదనలో హేతుబద్ధత లేదు!

**విభజన** హామీల అమలు విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది. అయినా ఆ పార్టీ నేతలు ఇంకా వితండవాదన మానలేదు. ఉదాహరణకు ప్రత్యేకహోదా. ప్రత్యేకహోదా డిమాండ్ చేసి హామీ పొందింది ఆనాటి రాజ్యసభలో బిజెపినేతలే! తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీచట్టంలో పెట్టలేదు. కనుక అమలు చేయలేమన్నారు. హామీ పొందిన రోజు చట్టంలో పెట్టాలని ఎందుకు అడగలేదు? ఆనాడు బిల్లుకు బిజెపి ఆమోదం తప్పనిసరి! అయినా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డంకి అవుతుందన్న ఆలోచనతో విభజన చట్టానికి సవరణ తీసుకువచ్చి తెలంగాణకు చెందిన తొమ్మిది మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు కలిపారు. అదే విధంగా ప్రత్యేక హోదాను కూడా విభజన చట్టంలో చేర్చే అవకాశంఉంది. ఆ తర్వాతమాట మార్చి అసలు ప్రత్యేక హోదా అనేది ఇకపై ఏ రాష్ట్రానికి ఉండదని నమ్మబలికి అప్పటి వరకు ఏ రాష్ట్రాలైతే ప్రత్యేక హోదాను కలిగి ఉన్నాయో వారికి ఇస్తున్నరాయితీలు కొనసాగిస్తున్నారు. కేంద్ర పాలకులు రాజకీయ సంకుచిత ఆలోచనలతోనే పాలన సాగిస్తున్నారు. దేశ విశాల ప్రయోజనాలుకాపాడాలన్న బుద్ధికుశలత వారిలో లోపించింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### విద్యాబోధన ఎలా?

**ఆంధ్రప్రదేశ్** ప్రభుత్వ పాఠశాలల్లో 50677 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి పార్లమెంట్‌కు తెలియపరిచారు. ఇంత పెద్దసంఖ్యలో ఖాళీలు ఉంటే విద్యార్థులకు బోధించేదెవరు? ఉపాధ్యాయ పోస్టులు ఖాళీయే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కూడా మృగ్యం. ఈ పరిణామాలతో లక్షల సంఖ్యలో పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు రాని పరిస్థితి నెలకొంది. ఇక అమ్మఒడి, నాడు-నేడు అంటూ పాలకులు చేస్తున్న ఆర్భాటపు ప్రచారం వలన ఎటువంటి ప్రయోజనం లేదని చెప్పవచ్చు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### దివ్యాంగ పట్టభద్రులు

**తెలంగాణ** రాష్ట్రంలో ఉన్న వికలాంగులు డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్, పి.హెచ్.డి చేసిన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయాలలో పేర్లు నమోదు చేసుకున్న నిరుద్యోగ వికలాంగులకు వయోపరిమితి దాటిపోతుంది. వారిని గుర్తించి బ్యాక్ లాగ్ ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలి.

-రాపాక రవీందర్, జనగామ

### పేదరిక నిర్మూలన ఉత్తి నినాదమేనా!

**గత** పాలకుల హయాంలో ధరలు కాస్తోకూస్తో అదుపులో ఉండేవి కొంతలో కొంత నయం. ఇప్పుడా పరిస్థితి కొంచెం కూడాలేదు. రోజురోజుకి నిత్యావసర ధరలు ఆకాశనంటుతున్నాయి. కిందికి దిగి రావడం లేదు. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అనుకుంటూ నిట్టూరుస్తున్నాడు మధ్యతరగతి జీవి. పరిస్థితి ఇలా ఉంటే ప్రభుత్వాధినేతలు మాత్రం తమకోసం బడా పారిశ్రామికవేత్తల కోసం కోటీశ్వరుల కోసం ఉపయోగపడే పనులు చేస్తున్నారు. వారు ఎక్కి తిరగడానికి విమానాశ్రయాల సంఖ్యను పెంచుతున్నారు. ఇందుకోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. ధరలు తగ్గితే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. పేదరికం తగ్గుతుంది. పేద జనాలకు కావలసింది విమానాశ్రయాలు కాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఎమ్మెల్యేలదే తప్పా?

**ఈ అవినీతి** ఎమ్మెల్యే మాకు వద్దు అని పలు నియోజకవర్గాల్లో అధికార వైకాపా కార్యకర్తలు గగ్గోలు పెడుతూ తమ అసమ్మతి తెలియచేస్తున్నారు. సమీక్షలకు వెళుతున్న సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి ఈ అసమ్మతి అన్ని నియోజకవర్గాల్లో ఉందని వాపోతున్నారు. నిజానికి ఈ ఎమ్మెల్యేలందరూ చాలా డబ్బు ఖర్చు పెట్టి ఎన్నికల్లో విజయం సాధించారు. ఖర్చుపెట్టిన దానికి నాలుగురెట్లు సంపాదించడానికి అవకాశం కల్పిస్తామన్న హామీతోనేవారు బరిలోకిదిగారు. మరలఎన్నికల్లో గెలవాలంటే మరింత ఖర్చు పెట్టాలి? ఇళ్ల స్థలాల నుంచి మట్టి, ఇసుక, కొండు, గుట్టలుఅన్నీకబళిస్తున్నారు. ఇందుకు పాలకులదేబాధ్యత కాదా? ఈ దోపిడీలో అసలు ముద్దాయి ఎవరో కార్యకర్తలు గుర్తించాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మహిళా చట్టాల దుర్వినియోగం

**నేటి** సమాజంలో కొందరు మహిళలు, భార్యలు వారి భర్తలు, పురుషులపట్లఅమానుషంగా ప్రవర్తిస్తున్నారు. నచ్చినట్టు, లొంగినట్టు ఉండకపోవడాన్ని సహించలేక అర్థంపర్థం లేని నిరాధారమైన ఆరోపణలతో అభాసుపాలు చేస్తున్నారు. పోలీసు స్టేషన్, మహిళా పిఎస్, సఖీ కేంద్రాల్లో ఫిర్యాదు చేస్తూ వారి కోసంతెచ్చిన వరకట్నం,గృహహింస, 498ఎ, నిర్భయ లాంటి చట్టాలు దుర్వినియోగం చేస్తున్నారు. అంతేకాకుండా వారి వివాహేతర సంబంధాలకు భర్తల అడ్డు తొలగించుకోవడానికి వారిని హత్య చేయించడం, గుండాలతో కొట్టిస్తూ, బెదిరిస్తున్నారు. ఇలాంటివిఅన్నీ పోలీసులు,న్యాయస్థానాలు లోతుగా దర్యాప్తు చేసి నిజానిజాలు తేల్చి కఠిన చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రిజిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థి స్కాలర్‌షిప్‌లపై వెనుకడుగు!

*ఓబిసిలు, సాధారణ సమాజం మధ్య అసమానత నేటికీ కొనసాగుతోంది. నాలుగు సంవత్సరాల క్రితం, ఈ ప్రభుత్వం ఓబిసి పిల్లలకు ఒకటి నుండి పదో తరగతివరకు స్కాలర్‌షిప్‌లు అవసరమని భావించింది. ఇప్పుడు ఆ దిశగానే వెనక్కి వెళుతోంది. ఇది ముమ్మాటికీ యు-టర్న్ ఇన్ పాలసీ. తాజా సవరణ వల్ల చాలా మంది ఓబిసి విద్యార్థులు చదువు మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఉన్నత విద్యలో స్థూల నమోదు రేటును ఇప్పుడు 27 శాతం నుంచి 2035లో 50శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం ఓబిసి (పాఠశాల పిల్లలు) కోసం స్కాలర్‌షిప్‌ను ఉపసంహరించుకున్నప్పుడు (కుదించడం) అది ఎలా జరుగుతుంది.*

**డా.ముచ్చుకోట సురేష్‌బాబు**

పేరుకు మాత్రం గొప్ప పథకాలతో ఊరిస్తూ ప్రజల జీవన వ్యయం పెంచేసి తమాషా చూస్తున్న కేంద్రం తాజాగా విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇచ్చేందుకు వెనుకడుగువేసింది. 2022-23 విద్యాసంవత్సరం నుంచి ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్‌లు ఇవ్వలేమని తేల్చి చెప్పింది. దీంతో బడ్జెట్‌లో ఆ మేరకు నిధుల కేటాయింపు ఆపేస్తుంది. ఇప్పటివరకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు ఇచ్చేవారు. ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనారిటీ విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్స్ ఇస్తారు. ఇకపై 9,10 తరగతుల విద్యార్థులకు మాత్రమే స్కాలర్ షిప్స్ ఇస్తారు. మిగతా వారికి ఇచ్చే నిధుల్ని కేంద్రం మిగుల్చుకోవాలని చూస్తోంది. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు ఆపేస్తున్న కేంద్రం దానికి ఓ సాకు కూడా వెతికింది. విద్యాహక్కు చట్టం -2009 ప్రకారం 1 నుంచి 8వ తరగతివరకు ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నిర్బంధ ఉచిత విద్య అందిస్తోంది. కాబట్టి 8వ తరగతి వరకు స్కాలర్ షిప్స్ ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖ, గిరిజన సంక్షేమ శాఖలు తాజాగా ప్రకటించాయి. ఇకపై 8వ తరగతి వరకు కేంద్రం అందించే స్కాలర్ షిప్‌లు ఎవరికీ ఇవ్వడం లేదని తేల్చి చెప్పాయి. రెండు ప్రభుత్వ స్కాలర్ షిప్‌లకు అర్హులైన ఇతర వెనుకబడిన తరగతులు, మైనారిటీలకు చెందిన పాఠశాల పేద విద్యార్థులకు ఈ సంవత్సరం నుంచి భారీగా తగ్గించబడింది. ఓబిసిలకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్, మైనారిటీలకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ అనే రెండు పథకాలను కేంద్రం సవరించింది. తొమ్మిది, పదవ తరగతుల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన వారికి మాత్రమే అర్హతను పరిమితం చేయడం ద్వారా. ఇప్పటివరకు రెండు స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతుల విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ నుండి ఓబిసి స్కాలర్‌షిప్ కోసం మునుపటి 2017-18 మార్గదర్శకాలు ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు సంవత్సరానికి 10 నెలలపాటు నెలకు రూ.100, హాస్టల్ బోర్డర్‌లకు మూడు నుండి పదో తరగతి వరకు నెలకు రూ.500 అందించాయి. సంవత్సరానికి పది నెలలు. ప్రతి విద్యార్థి సంవత్సరానికి రూ.500 లంప్సమ్ గ్రాంట్‌కు కూడా అర్హులు. అర్హత కోసం కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.2.5 లక్షలు. సవరించిన మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిది, పదో తరగతి బిసి విద్యార్థులు సంవత్సరానికి నాలుగువేల రూపాయలు అందుకుంటారు. ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయకుండా ఆదాయ కట్‌ఆఫ్ రూ.2.5 లక్షల వద్ద మారదు. ఓబిసిలకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ పరిధిని ఎందుకు కుదించారని విపక్షాలు అడిగిన ప్రశ్నకు సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్ర కుమార్ రాతపూర్వక సమాధానంలో, విద్యాహక్కు చట్టం కింద ఉచిత, నిర్బంధ విద్యను అందించడమే కారణమని పేర్కొన్నారు. ఈ కింది విధంగా స్కాలర్‌షిప్‌ను హేతుబద్ధీకరించడం జరిగింది. ఆర్టీఈ చట్టం 2009 ప్రతి బిడ్డకు ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను (ఒకటో తరగతికి నుంచి ఎనిమిది వరకు) అందించడానికి ప్రభుత్వం తప్పనిసరి చేసింది. దీని ప్రకారం తొమ్మిది, పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఓబిసి కోసం ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద కవర్ చేయబడతారు. స్కాలర్‌షిప్ మొత్తం పెంచబడింది. డే స్కాలర్‌లు, హాస్టలర్లకు ఏకరీతిగా చేయబడింది. డే స్కాలర్‌లకు ఏడాదికి రూ. వెయ్యి నుంచి నాలుగువేల వరకు ఎగబాకగా, హాస్టల్ బోర్డర్‌లకు ఏడాదికి ఐదువేల నుంచి పడిపోయినట్లు తెలుస్తోంది. ఆర్టీఈ చట్టం ఏప్రిల్ 2010లో



అమల్లోకి వచ్చింది. అయితే కేంద్రం ఇప్పటివరకు ఒకటి నుంచి పదో తరగతుల విద్యార్థులకు ఓబిసి స్కాలర్‌షిప్‌ను ప్రోత్సాహకంగా, విద్యకు సంబంధించిన ట్యూషన్ ఫీ-యేతర ఖర్చులను కవర్ చేసే మార్గంగా కొనసాగించింది. 2017-18 మార్గదర్శకాలు ఓబిసిలు, అడ్వాన్స్ కులాల మధ్య అసమానతలు నొక్కిచెప్పాయి. ప్రత్యేకించి ఈ లక్ష్య సమూహాలకు అంటే వెనుకబడిన తరగతులకు, జనాభాలో వెనుకబడిన యేతర వర్గాలతో పోల్చితే వారికి స్థాయిని అందించడానికి వివిధ కొత్త పథకాలు ప్రవేశపెట్టడానికి తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని భావించబడింది. ఓబిసిలు, సాధారణ సమాజం మధ్య అసమానత నేటికీ కొనసాగుతోంది. నాలుగు సంవత్సరాల క్రితం, ఈ ప్రభుత్వం ఓబిసి పిల్లలకు ఒకటి నుండి పదో తరగతివరకు స్కాలర్‌షిప్‌లు అవసరమని భావించింది. ఇప్పుడు ఆ దిశగానే వెనక్కి వెళుతోంది. ఇది ముమ్మాటికీ యు-టర్న్ ఇన్ పాలసీ. తాజా సవరణ వల్ల చాలా మంది ఓబిసి విద్యార్థులు చదువు మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఉన్నత విద్యలో స్థూల నమోదు రేటును ఇప్పుడు 27 శాతం నుంచి 2035లో 50శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం ఓబిసి (పాఠశాల పిల్లలు) కోసం స్కాలర్‌షిప్‌ను ఉపసంహరించుకున్నప్పుడు (కుదించడం) అది ఎలా జరుగుతుంది. మైనారిటీ విద్యార్థుల కోసం ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ సంవత్సరానికి రూ.లక్షలోపు తల్లిదండ్రుల ఆదాయం ఉన్న వారికి అందించబడింది. ప్రతి సంవత్సరం 30లక్షల కొత్త స్కాలర్‌షిప్‌లను అందించడం ఈ పథకం లక్ష్యం. వాటిలో 30 శాతం బాలికలకు. ఒకటి నుండి పదోతరగతి వరకు డే స్కాలర్‌లు నెలకు రూ.100, ఆరు నుండి పదో తరగతి వరకు హాస్టల్ బోర్డర్‌లకు నెలకు రూ.350 ట్యూషన్ ఫీజుతోపాటు నెలకు రూ.600 నిర్వహణ భత్యం లభించింది. స్కోప్ ఇప్పుడు తొమ్మిది, పదో తరగతుల విద్యార్థులకు మాత్రమే పరిమితం చేయబడినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే కొత్త మొత్తాలు, ఆదాయ కట్‌ఆఫ్ ఏమిటో నిర్ధారించడం సాధ్యంకాదు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ ఏడేళ్లుగా అమలులో ఉన్న ఈ పథకాన్ని ఇప్పుడు కుదించాల్సిన అవసరమేముంది. ఉచిత నిర్బంధ విద్య అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ అది కూడా సజావుగా సాగడం లేదు. ఇప్పుడు ఉద్దేశపూర్వకంగానే ఒకటి నుంచి ఎనిమిది తరగతుల విద్యార్థులకు ప్రీ మెట్రిక్‌స్కాలర్ షిప్ అందకుండా చేస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైనవర్గాల వారికి సమప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4)లలో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఓబిసి వర్గాలకు ఎక్కడనుండి వచ్చింది. రిజర్వేషన్స్‌కు ప్రాతిపదిక కులం మాత్రమే. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఓబిసిల జనాభా 54 శాతం. అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి 10శాతం రిజర్వేషన్లా? అసలు ఏ లెక్కల ప్రకారం పది శాతం కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసిల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీం తీర్పును వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం ఓబిసిలకు 54 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడాలి. సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి. వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. మండల్ మహనీయుడే మనకు మార్గదర్శి. ఇదే అంశంపై దేశ వ్యాప్త చర్చజరగాలి. రిజర్వేషన్లు 50శాతం దాటొచ్చు అన్న సుప్రీం తీర్పుప్రకారం ఓబిసిలకు 54 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి. లేదా సమగ్రమైన శాస్త్రీయమైన కులగణనద్వారా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి. 1931జనాభా లెక్కల ప్రకారం ఓబిసిల జనాభా 54 శాతంగా మండల్ కమిషన్ పేర్కొంది. ఇప్పుడు ఆ శాతం మరింత పెరిగింది. ఎందుకంటే 1931 తర్వాత దేశవ్యాప్తంగా చాలా కులాలను ఓబిసి జాబితాలో చేర్చారు. ఇప్పుడు లెక్కలు తీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు మనం అవకాశం ఇవ్వొద్దు. మన భవిష్యత్తుతరాలు మనల్ని నిందించకూడదు. ఓబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాలు సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. ●

# సమాజం 'మాదక రహితం' కాగలదా?

**ఆళవందార్ వేణు మాధవ్**

రాబోయే పది రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా యువతి, యువకులు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి కరోనా మహమ్మారి వలన ఒకరినొకరు కలుసుకోలేని పరిస్థితి నెలకొని ఉంది. ఈ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం భారతీయ సంస్కృతి కాకున్నను యువత అధిక ప్రాధాన్యత ఇవ్వడం బాధాకరం. నూతన సంవత్సర వేడుక సందర్భంగా నగరాల్లో విష సంస్కృతి పేట్రేగిపోతుంది. నూతన సంవత్సరం అనగానే పబ్, బార్లు రెస్టారెంట్లు, హోటళ్లు మొదలే బుక్ చేసుకోవడం, అందులో మద్యం, మత్తుపదార్థాల సేవనం ఎక్కువ మోతాదులో పెరుగుతుంది. వేడుకలు జరుపుకోవడంలో తప్పు లేదు. కానీ ఎదుటివారికి నష్టం జరగకుండా చూసుకోవాలి. యువతి, యువకులు చేసే అర్థరాత్రి డిజె శబ్దాలు, పటాకుల మోతతో నిద్రించే పిల్లలు, వృద్ధులు, రోగులకు ఆటంకంగా ఉంటుంది. ఈ బార్లు, పబ్‌లలో డ్రగ్ తీసుకొని రోడ్లపై నానా హంగామా చేయడం మన సంస్కృతికాదు. దేశంలో మత్తు సామ్రాజ్యం విస్తరిస్తోంది. ముంబయి, ఢిల్లీ, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నందు వల్ల అక్రమ డ్రగ్స్‌వ్యాపారం పెరిగింది. సముద్ర తీరాల్లో ఉన్న పోర్టుల అజమాయిషీ ప్రైవేట్, కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్నందువలన దేశంలో అక్రమ డ్రగ్స్, మారణాయుధాల రవాణా పేట్రేగిపోతుంది. వీటిపై ప్రభుత్వ పెత్తనం తగ్గి కార్పొరేట్ శక్తులది పై చెయ్యిగా ఉంది. గుజరాత్‌లోనిముంద్రా పోర్ట్‌లో ఇరవై ఒక్కవేల కోట్ల రూపాయల విలువైన హెరాయిన్ పట్టుబడటం అంటే ఎంత మొత్తంలో అక్రమ మాదకద్రవ్యాలు దిగుమతి అవుతుందో తెలుస్తుంది.



ఒకప్పుడు నగరాల్లో డ్రగ్స్‌వాడకం ఉండేది. నేడు గ్రామీణ ప్రాంతాల్లోకి కూడాఎగబాకింది. నగరాల్లో ఐటిరంగాల్లో ఉద్యోగ అవకాశాలు పెరగడంతోపాటు అధిక సంపాదనతో ఉన్న యువతకు పని ఒత్తిడి కారణంగా కుటుంబాలకు దూరంగా ఉంటూ ఒంటరి జీవితాలకు అలవాటుపడి ఏదో నూన్యత భావంతో జీవిస్తున్న వారు ఎక్కువగా డ్రగ్స్‌కుబానిసలవుతున్నారు. నూతన సంవత్సర వేడుక నిర్వాహకులు సినీ తారలతో కార్యక్రమాల నిర్వహణ, అశ్లీల భంగిమలతో కూడిన నృత్యాలు చేయించడంతో పాటు డ్రగ్స్, మత్తుపానీయాల వినియోగ అనుమతినివ్వడంతో యువత రెచ్చిపోతోంది. వినోదం కొరకు వచ్చిన యువతులపై అత్యాచారాలు జరిగిన ఘటనలు మనకళ్లముందు జరిగినవి. మత్తుపదార్థాల సేవనంతో అధికవేగంగా వాహనాలు నడపడంతో ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. చైనా, వియత్నాం, ఇస్లామిక్ దేశాల్లో అమలు పరుస్తున్న మత్తుమందుల నేరాలకు మరణ శిక్ష విధిస్తున్న దేశ జాబితాలో భారతదేశం చేరాలి. యువతనే కాకుండా పెళ్లి కాబడి కుటుంబంతో గడు పుతున్నవారు కూడా మత్తుపదార్థాలకు అలవాటుపడి కుటుంబవ్యవస్థ చిన్నాభిన్నం చేస్తున్నారు. కావున నూతన సంవత్సరం వేడుకల్లో అపశ్రుతులు జరగకుండాలంటే అధికారులు ఎటువంటి రాజకీయ ఒత్తిడికి తలొగ్గకుండా ఉండి పబ్, క్లబ్, రెస్టారెంట్లలో మత్తుపదార్థాల వాడకం నిషేధించాలి. నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలంటే సంగీత్, కచేరి, సాంప్రదాయ నృత్యాలు, నిర్వహించుకుంటూ నూతనసంవత్సరంలో మాదకద్రవ్య రహిత భారత్‌గా మారేందుకు ప్రజలందరూ కలిసికట్టుగా మత్తు భూతాన్ని తరిమికొట్టాలి. అప్పుడే అందరికి శుభం జరుగుతుంది. ●

# మానవత్వానికే మచ్చగా మారుతున్న జెండర్ వివక్ష?

**నీలం సంపత్**

ఈ విశాల విశ్వంలో మానవాళి సృష్టికి మూలం స్త్రీ పురుషుల సంగమమే అయిన నేపథ్యంలో మనిషి పుట్టుకకే కాదు మనుగడలో సైతం స్త్రీపురుషులిద్దరూ సమాన సామాజిక హోదాతో జీవించవలసిన వారేనని చెప్పకతప్పదు. కాని ఆచరణలో మనదేశంలో వేదకాలంలో మాత్రమే స్త్రీ,పురుషులకు సమాన ప్రాతినిధ్యం లభించింది. ఆ తదనంతర పరిణామాల నేపథ్యంలో మనుధర్మం ప్రకారం స్త్రీ కార్యేషుదాసిగా, కరణేషు మంత్రిగా, భోజ్యేషు మాతగా, శయనేషు రంభగా పిల్లలను కనే యంత్రంగా మార్చబడింది. ఈ స్థితిని మార్చడానికి ప్రభుత్వాలు అనేక చట్టాలను జారీ చేసినా ఆశించిన ఫలితాలు రావడం లేదు. మానవ జాతి సృష్టికి మూలమైన స్త్రీ,పురుషుల మధ్య పుట్టుకలో, పెంపకంలో,వివాహంలో, సమాన విద్య,వైద్య, ఉద్యోగాల సదుపాయాల కల్పనలో, సమానమైన సామాజిక, ఆర్థిక హోదాను ఇవ్వడంలో సమాన అవకాశాలు ఇవ్వకుండా స్త్రీపట్ల పూర్తి వివక్షను ప్రదర్శిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. నేడు సమాజంలో కులవివక్ష, మత వివక్ష, వర్ణ వివక్ష, ప్రాంతీయ వివక్షల వికృత రూపాలు స్పష్టంగా బయటకు కనపడుతూనే ఉన్నాయి. కాని లింగ వివక్ష మాత్రం సనాతన ఆచారాలూ, సాంప్రదాయాల రూపంలో సంస్కృతిలో అంతర్లీనంగా కొనసాగుతున్న వైనాన్ని జీర్ణించుకోక తప్పదు. నిజానికి ఇది ఎంతో అమానవీయమైనది. పితృస్వామ్య వ్యవస్థ పునాదులపై నిర్మాణమవుతున్న కుటుంబ వ్యవస్థతోపాటు ఓవైపు సనాతన ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, మరోవైపు వివిధ కులాల,మతాల, జాతుల,వర్గాల వారు అనివార్యంగా పాటిస్తున్న నిర్దిష్ట విలువల నేపథ్యంలో సాంప్రదాయపు తెరచాటున మహిళలు బందీలుగా మారడం. కుటుంబ నిర్వహణకు సంబంధించిన నిర్ణయీకరణలో స్త్రీలకు పాత్ర లేకపోవడం. ఫలితంగా స్త్రీల పుట్టుకే ప్రశ్నార్థకమవుతుంది. లింగ నిర్ధారణలో బాలిక అని తేలితే గర్భస్థ శిశువుల్ని చంపడం అనివార్యమవుతుంది. ఇలాంటి హేయమైన సంఘటనలను అరికట్టాలనే ఉద్దేశంతో గర్భస్థ శిశులింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని తీసుకొచ్చినప్పటికీ యథేచ్ఛగా గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతూనే ఉన్నాయి. ఫలితంగా 2011జనాభా లెక్కల ప్రకారం నేడు దేశంలో వెయ్యి మంది బాలురకు 914మంది నిష్పత్తి ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఇంట్లోనూ ఆడబిడ్డలంటే నేటికీ ద్వితీయశ్రేణి పౌరురాలిగా జీవించాల్సిన దుస్థితికి నెట్టివేయబడుతున్న వైనం అత్యంత దురదృష్టకరం. పోషక విలువలతోకూడిన ఆహారం లేక, కట్టుకోవడానికి సరైన బట్టలు లేక నాణ్యమైన విద్య, వైద్యసదుపాయాలు లేక ఆడపిల్లలు నానా అగచాట్ల పాలవుతుంటే గుండె చెరువు అవుతోంది. ఫలితంగా యేటా ఒక కోటి 20లక్షల మంది బాలికలు జన్మిస్తే దాదాపు 30లక్షల మంది 15ఏళ్లలోపే మరణిస్తున్నారు. ప్రతి కుటుంబంలో మగపిల్లలు పౌష్టికాహారాన్ని భుజించడంతోపాటు సకల సదుపాయాలతో ఆయా కుటుంబాల వారసులుగా నాణ్యమైన విద్య,వైద్య సదుపాయాలతో మంచి భవిష్యత్ కోసం ముందుకు సాగుతుంటే ఇక ఆడపిల్లలు కుటుంబ పోషణ కోసం తల్లిదండ్రులతోపాటు పనికివెళ్లడం, పసితనంలో తమకంటే చిన్న పిల్లలనూ, ముసలివాళ్లను చూడడం, ఇక కొంచెం పెద్దవారైతే బాహ్యప్రపంచంతో సంబంధం లేకుండా బయటికి వెళ్లనివ్వకపోవడం, ఆడపిల్లలకు చదువులు వృథా అనే భావన పరివ్యాప్తి. ఒకవేళ బడికి వెళ్లినా అవి ఇంటికి చాలా దూరంగా ఉండడం, అందులో శౌచాలయాలు లేకపోవడం. అన్నింటికీ ఏకైక పరిష్కారంగా బాల్యవివాహాలు చేస్తున్న వైనం బాధాకరం. ఉమెన్ ట్రాఫికింగ్‌లో భాగంగా మహిళలు వ్యాపార సరుకులుగా మారి వ్యభిచార కూపంలోకి నెట్టివేయబడుతున్న వైనం అత్యంత దురదృష్టకరం. ఉద్యోగం చేయనివ్వరు. ఒకవేళ ఉద్యోగంలో చేరితో పని స్థలాల్లో వేధింపులు తప్పడంలేదు. ఆర్థిక స్వేచ్ఛ నేతి బీరకాయలో నెయ్యి లాంటిదే. ఆధునిక సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఈ సామాజిక రుగ్మతపై పోరాడే క్రమంలో ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యవస్థ చట్రాలకు లోబడి 1961లో జారీచేసిన వరకట్న నిషేధ చట్టం నుండి మొదలుకొని గర్భస్రావ నిరోధకచట్టం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నియంత్రణ, నివారణ చట్టాలతోపాటు మహిళలపై గృహహింస నిరోధక చట్టం, వ్యభిచార నిరోధక చట్టం, స్త్రీల అశ్లీల చిత్రీకరణ నిరోధక చట్టం, నిర్భయ చట్టం లాంటి చట్టాలను జారీచేసి అమలు పరిచేక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన మహిళా పోలీసు స్టేషన్లు, షీటీమ్‌లు మహిళా రక్షణకోసం వివిధ ప్రభుత్వ సమన్వయంతో సఖీ పేరుతో వన్‌టైమ్ స్టాఫ్ సెంటర్లను ఏర్పాటు చేసినప్పటికీ మహిళల రక్షణ ఎడారిలో ఎండమావిగా మారుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్రస్థాయిల్లో అపెక్స్ సంస్థలుగా జాతీయ మహిళా కమిషన్, రాష్ట్రమహిళా కమిషన్‌ల ఏర్పాట్లతోపాటు దేశం తన స్వాతంత్య్ర వజ్రోత్సవాలను జరుపుకుంటున్నవేళ ఆడపిల్లలను బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే ప్రభుత్వాల నినాదం నేటి మహిళల వర్తమాన స్థితికి అద్దం పట్టేదేనని చెప్పకతప్పదు. మరోవైపు ప్రేమపేరుతో తమ ప్రేమను నిరాకరిస్తున్నారనే సాకుతో మగవాళ్లు మృగాలుగా మారి ఆడపిల్లలపై చేస్తున్న యాసిడ్ దాడు లేకాదు వారిని జంతువుల్లాగా కత్తికో కండగా ముక్కలు ముక్కలుగా నరికిచంపుతున్న వైనంతో మానవత్వం మూగబోతుంది. చట్టాలూ, వాటిని అమలుపరిచే ప్రభుత్వ యంత్రాంగం సదరు హేయమైన సంఘటనలు జరిగిన తర్వాత పోస్టుమార్టమ్ రిపోర్టు తయారు చేస్తున్నాయే తప్ప సదరు దురదృష్టకర సంఘటనల మూలాల్లోకి వెళ్లి వాటి నివారణకు అవసరమైన చర్యలను తీసుకోవడం లేదే మోననే బుద్ధిజీవుల అభిప్రాయాలు ఎంతో ప్రాధాన్యతను సంతరిం చుకుంటున్నాయి. కుటుంబమే కేంద్రంగా తల్లిదండ్రులు తమ మగ పిల్లలతో బాల్యంనుండే స్త్రీలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చా లి. స్త్రీ, పురుష సమానత్వాన్ని గుర్తించి పెంచిపోషించాలి. గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షలపై నిరంతరం నిఘాపెట్టాలి. బాల్య వివాహాలను అరికట్టాలి. సమాన విద్య, వైద్య, సదుపాయాల కల్పన, జెండర్ సెన్సిటైజేషన్‌ను విద్యాప్రణాళికలో చేర్చడంతో పాటు ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల్లో జెండర్ స్పృహను రగిలించాలి. పట్టణీకరణ సైతం స్త్రీలపై లైంగిక దాడులను ప్రేరేపిస్తున్న క్రమంలో సోషల్ మొబిలైజేషన్, జెండర్ కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు మహిళల రక్షణ కోసం ప్రజలను చైతన్యపరచాలి. మహిళా హక్కులు పరిరక్షించే పథకాలను రూపొందించి క్రియాశీలంగా అమలు చేయాలి. మహిళా భద్రత, రక్షణకోసం ప్రభుత్వాలు జారీ చేసిన చట్టాలన్నింటిని కాగితాలకే పరిమితం చేయకుండా వాటిని త్రికరణశుద్ధిగా అమలుపరచాలి. మహిళా అభివృద్ధి జరగకుండా సమాజ అభివృద్ధి జరగదనే సత్యాన్ని తెలుసుకోవాలి. ●



# నా శాశ్వత నివాసం భారత్

## చైనాకు ఇక వెళ్లను :బౌద్ధగురువు దలైలామా

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** భారత్ తన శాశ్వత నివాసమని, ఇది సరైన ప్రదేశమని ప్రముఖ బౌద్ధ మత గురువు దలైలామా ప్రకటించారు. తాను చైనాకు వెళ్లబోనని, భారత్‌లోనే ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల భారత్, చైనాల మధ్య జరిగిన తవాంగ్ ఘర్షణ గురించి అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. ఇప్పుడు విషయాలు సాధారంగా చెప్పాలంటే ఐరోపా, ఆఫ్రికాతో ఆసియాలో కూడా పరిస్థితులు మెరుగుపడుతున్నాయి అనుకుంటున్నాను. ప్రస్తుతం చైనా కూడా మరింత సరళంగా ఉందిఅని దలైలామా అన్నారు. ఇదే సమయంలో చైనాకు వెళ్లే ప్రసక్తేలేదని బౌద్ధగురువు తేల్చి చెప్పారు. నేను భారత్‌నే ఇష్టపడతాను. ఇది ఉత్తమ ప్రదేశం. భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ ఎంపిక ఈ స్థలం నా శాశ్వత నివాసం. ఇది సరైన ప్రాంతం ధన్యవాదాలు అని ఆయన అన్నారు. అలాగే తన ఆరోగ్యం కూడా బాగుంది కానీ, చేతి నొప్పి కొద్దిగా ఉందని తెలిపారు. బౌద్ధుల 14వ గురువైన దలైలామా 1959 నుంచి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. గత ఆరు దశాబ్దాలకు పైగా హిమాచల్‌లోని ధర్మశాలలో ఉంటున్నారు. భారత్, చైనా సైనికుల మధ్య డిసెంబరు 9న అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్‌సెక్టార్‌లో ఘర్షణ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో దలైలామా ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది. 2020జూన్‌లో గల్వాన్‌లోయ ఘటన తర్వాత మళ్లీ భారత్, చైనా బలగాలు తవాంగ్‌లోనే బాహాబాహీకి తలపడ్డాయి. అయితే ఈ ఘర్షణలో భారత జవాన్లలో ఆరుగురికి స్వల్పగాయాలయ్యాయని, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పార్లమెంట్ వేదికగా ప్రకటించారు. చైనా బలగాలను ధైర్యంగా ఎదుర్కొని, తరిమికొట్టారని చెప్పారు.

# జార్ఖండ్‌లో గిరిజన మహిళ హత్య..

## బంగ్లాదేశ్ చొరబాటుదారులకు లింక్

## లోక్‌సభలో బిజెపి ఎంపి నిశికాంత్ దూబే



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** జార్ఖండ్‌లో దారుణ హత్యకు గురైన గిరిజన మహిళ ఉదంతంలో అక్రమంగా వలసవచ్చిన బంగ్లాదేశీయులకు సంబంధం ఉందని, లోక్‌సభలో సోమవారం బిజెపి ఎంపి నిశికాంత్ దూబే లేవనెత్తారు. ఈ నెల 18న ఓ వ్యక్తిని అతడి కుటుంబసభ్యులతోసహా అరెస్టు చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. సదరు వ్యక్తి భార్య హత్యకుగురై ముక్కలుగా నరికిన స్థితిలో కనిపించింది, ఆమె శరీరభాగాలను జార్ఖండ్‌లో సాహిబ్‌గంజ్ జిలాల్లోని వేర్వేరు ప్రాంతాల్లో పారవేశారని పోలీసులు తెలిపారు. ఈ అంశాన్ని గడ్డ లోక్‌సభ నియోజవర్గం ఎంపి అయిన దూబే సోమవారం లోక్‌సభలో లేవనెత్తారు. తన నియోజకవర్గాన్ని బంగ్లాదేశ్ చొరబాటుదారులు హస్తగతం చేసుకున్నారని, ఈ అంశాన్ని సభలో తాను పదేపదే లేవనెత్తుతూనే ఉన్నానని, ఇలా జార్ఖండ్ ప్రభుత్వం మద్దతులోనే జరుగుతున్నదని ఆయన అన్నారు. అలాగే నిన్నగాక మొన్న ఈ నెల 17న ఆదిమ గిరిజన తెగకు చెందిన ఓ బాలికను బలవంతంగా పెళ్లి చేసుకుని ఆ తర్వాత ఆ బాలికను చంపి ఆమె శరీరాన్ని 50 ముక్కలుగా కోసేసిన దారుణ ఘటన జరిగినా ఇంతవరకు బాధ్యులపై ఎటువంటి చర్యా తీసుకోలేదని నిశికాంత్ దూబే అన్నారు. ఇదే హత్య ఢిల్లీ, కోల్‌కతా, ముంబై వంటి పట్టణ ప్రాంతాల్లో జరిగి ఉంటే ఈపాటికీ మీడియా దీనిపై గగ్గోలు పెట్టేదని ఆయన అన్నారు. ఆదిమ పహారియా గిరిజనతెగకు చెందిన హతురాలు (22యేళ్లు) నిందితుడికి రెండో భార్య. ఈ హత్య కేసులో నిందితుడిని దిల్దార్ అన్సారీగా గుర్తించినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. అయితే నిందితుడి అత్తింటి తరఫు నుంచి తలెత్తిన వైరం కారణంగా అన్సారీ, అతడి కుటుంబసభ్యులు ఈ దారుణ కృత్యానికి పాల్పడ్డారని ఆయన అన్నారు.

# 'పఠాన్' పై మధ్యప్రదేశ్ స్పీకర్ ఆగ్రహం

## కుమార్తెతో కలిసి చూడాలని షారూక్‌కు సవాల్..



**భోపాల్ :** త్వరలో విడుదల కాబోతున్న షారూక్‌ఖాన్ సినిమా పఠాన్‌పై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆ సినిమాలోని 'బేషరమ్ రంగ్' పాట దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ పాటలో దీపికా పదుకునే ధరించిన కాస్ట్యూమ్స్ అసభ్యకరంగా ఉన్నాయంటూ నిరసనలు మొదలయ్యాయి. అంతేగాక ఆమె ఆ పాటలో కాషాయ రంగు బికినీ ధరించడం మత విశ్వాసాలను గాయపరిచేలా ఉందని హిందూ సంస్థలు నిరసన తెలుపుతున్నాయి. సినిమాను బహిష్కరించాలని సోషల్ మీడియాలో ఉద్యమమే జరుగుతోంది. ఈనేపథ్యంలో మధ్యప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గిరీశ్ గౌతమ్, షారూక్‌ని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమాను కుమార్తెతోపాటు చూడాలని షారూక్‌కు స్పీకర్ సవాల్ చేశారు. పఠాన్ సినిమాను కుమార్తెతో కలిసి చూసిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని స్పీకర్ డిమాండ్ చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో ఇలాంటి సినిమాను మహమ్మద్ ప్రవక్తపైతీసి విడుదల చేస్తే ప్రపంచవ్యాప్తంగా రక్తపాతం జరుగుతుందని గిరీశ్ గౌతమ్ అన్నారు. ఈ సినిమాలోని పాటలో దీపిక వేసుకున్న బికినీ(స్విమ్‌సూట్)పట్ల మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా కూడా ఇప్పటికే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కలుషిత మనస్తత్వానికి ఈ పాట ఓ నిదర్శనమని ఆయన మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష కాంగ్రెస్ నేత డాక్టర్ గోవింద్ సింగ్, కేంద్ర మాజీమంత్రి సురేశ్ పచౌరీ కూడా ఈ సినిమాను వ్యతిరేకించారు. మన విలువలకు ఆ సినిమా వ్యతిరేకమని వారు పేర్కొన్నారు.

# చంటిబిడ్డతో అసెంబ్లీకి మహారాష్ట్ర ఎమ్మెల్యే

**ముంబై, డిసెంబరు 19:** మహారాష్ట్ర అసెంబ్లీలో సోమవారం ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. సోమవారం ప్రారంభమైన మహారాష్ట్ర అసెంబ్లీసమావేశాల్లో పాల్గొనడానికి ఓ మహిళా ఎమ్మెల్యే తన చంటిబిడ్డను ఎత్తుకొని అసెంబ్లీకి వచ్చారు. కరోనా అనంతరం దాదాపు రెండున్నరేళ్ల తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. దీంతో ఎన్సీపికి చెందిన సరోజ్ అహిరే అనే మహిళా ఎమ్మెల్యే తన రెండున్నర నెలల చంటి బిడ్డను ఎత్తుకొని సమావేశాలకు హాజరయ్యారు. ఆ సమయంలో ఆ పసిబిడ్డ నిద్రపోతోంది. ఈ సందర్భంగా కొంత మంది ఎమ్మెల్యేలు ఆమెతో సెల్ఫీ కూడా దిగారు. కాగా తన నియోజకవర్గం ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం తన బాధ్యత అని, అందుకే పసిపాపతో అసెంబ్లీకి వచ్చానని ఆమె స్పష్టం చేశారు. మొత్తానికి ఓ తల్లిగా, ప్రజల కష్టాలు తీర్చేందుకు ఎమ్మెల్యేగా సరోజ్ అహిరే పోషించిన ద్విపాత్రను చూసిన ప్రతి ఒక్కరూ ఆమెను అభినందిస్తున్నారు.



# ఐదేళ్లలో పదిలక్షల కోట్ల రుణాల రద్దు

## ఇప్పటివరకూ 4.80లక్షల కోట్ల రుణాల రికవరీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** దేశంలో గడచిన ఐదేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకులు సుమారు పదిలక్షలకోట్ల రూపాయలు రద్దుచేసినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో వెల్లడించారు. ఆర్‌బిఐ గణాంకాలప్రకారంచూస్తే ప్రభుత్వరంగ బ్యాంకులు ఇప్పటివరకూ 4,80,111 కోట్ల రూపాయలు రికవరీచేసాయని, ఈ మొత్తంలో 1,03,045 కోట్లు రద్దుచేసిన రుణాలనుంచి కూడా రాబట్టినట్లు మంత్రి వివరించారు. ఇప్పటికీ రుణగ్రస్తులనుంచి బకాయిల వసూళ్ల విధానం కొనసాగుతూనే ఉందని ఆమె తెలిపారు. నిరర్థక ఆస్తులనుంచి మరింతగా రికవరీపెరిగిందని, వీటిలో రద్దుచేసిన రుణాలుకూడా ఉన్నాయన్నారు. రద్దుచేసినప్పటికీ కూడా బకాయిదారులు తిరిగి చెల్లించాల్సిన బాధ్యత ఉన్నవారేనని రికవరీ బకాయిలు కూడా ఇదేపద్ధతిలో కొనసాగిస్తారన్నారు. రద్దుచేసిన ఖాతాలపై రికవరీ కార్యాచరణను కూడా బ్యాంకులు పెంచాయన్నారు. సివిల్ కోర్టుల్లో కేసులు దాఖలుచేయడం, లేదా డెట్‌రికవరీ ట్రిబ్యునల్స్‌లో కేసులునమోదుచేయడం, సెక్యూరిటైజేషన్, రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కిందకూడా కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి బ్యాంకుల బోర్డులు ఆమోదించిన విధానంలో ఎన్‌పిఎలకు వర్తింప చేస్తాయన్నారు. నాలుగేళ్లకాలం పూర్తయితే పూర్తిగా కేటాయింపులుంటాయి. వీటిని బ్యాంకుల ఆస్తి అప్పుల పట్టీలనుంచి కూడా తొలగిస్తారని, రుణాల రద్దుపద్దుకింద చూపించడం జరుగుతుందన్నారు. బ్యాంకులు ఆస్తి అప్పుల పట్టీలు ప్రక్షాళనచేసేందుకు రుణాలరద్దును కూడా జాగ్రత్తగాపరిశీలిస్తాయన్నారు. ఇదొక నిరంతర ప్రక్రియగా ఆమె చెప్పారు. మూలధనం పెంపు, పన్ను సదుపాయాలు ప్రయోజనాలు పొందడం వంటివి ఆర్‌బిఐ మార్గదర్శకాలు బ్యాంకు బోర్డులు ఆమోదించిన తీరును బట్టి ఉంటుందని మంత్రి వివరించారు. ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి బకాయిదారుల పేర్లు వెల్లడించడానికి వెసులుబాటులేదని, ఒకసారి వారి ఆస్తులు వేలానికి వచ్చిన తర్వాత ఇక మరోప్రక్రియ అనేది ఉండదని సహాయ మంత్రి భగవత్‌కిషన్ రావ్ కరద్ పేర్కొన్నారు.

# సావర్కర్‌పై కర్ణాటకలో మరో వివాదం



**బెంగళూరు, డిసెంబరు 19:** హిందూ సిద్ధాంతకర్త వీర్ సావర్కర్ విషయంలో కర్ణాటకలో మరోసారి వివాదం రాజుకుంది. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ భవనం లోపల సావర్కర్ చిత్రపటాన్ని ఉంచాలని బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బెలగావిలో అసెంబ్లీ శీతాకాల సమావేశాల ప్రారంభ రోజున విపక్షాల ఆగ్రహం, నిరసనలకు దారితీసింది. కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నాయకుడు సిద్ధరామయ్య ఈ నిరసనలకు నాయకత్వం వహించారు. కర్ణాటక నేత, ప్రతిపక్ష నాయకుడు సిద్ధరామయ్య ఈ నిరసనకు నాయకత్వం వహించారు. కర్ణాటక అసెంబ్లీలో వివాదాస్పద వ్యక్తి చిత్రాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ భవనం మెట్లపై కాంగ్రెస్ నేతలు మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సహా పలువురు నాయకుల చిత్రాలను పట్టుకుని నిరసన తెలిపారు. మేము అసెంబ్లీని అడ్డుకుని నిరసన తెలపాలని అధికార పక్షం వారు కోరుకుంటున్నారు. మేం సెషన్‌లో అవినీతి సమస్యలను లేవనెత్తుతామని వారికి తెలుసు. అందుకే ప్రతిపక్షాన్ని సంప్రదించకుండా సావర్కర్ చిత్రపటాన్ని ఉంచి ఇబ్బందిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు అని కర్ణాటక కాంగ్రెస్ నాయకుడు డికె శివకుమార్ ఆరోపించారు. అసెంబ్లీ హాలులో సావర్కర్ ఫొటో మాత్రమే కాకుండా అందరు జాతీయ నాయకులు, సంఘ సంస్కర్తల ఫొటోలు పెట్టాలని సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. 2023 రాష్ట్ర ఎన్నికలకు నెలల ముందు కర్ణాటకలో వీర్ సావర్కర్‌పై వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. వీర్ సావర్కర్ గురించి అవగాహన పెంచడానికి అధికార బిజెపి రాష్ట్ర వ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించిందని, అసెంబ్లీ భవనంలో ఆయన చిత్రపటాన్ని ఉంచడం అందులో భాగమని బిజెపి నాయకులు తెలిపారు. ప్రస్తుతం కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు వివాదంలో కేంద్ర బిందువుగా మారిన బెలగావితో కూడా వీర్ సావర్కర్‌కు సంబంధం ఉంది. 1950లో సావర్కర్‌ను బెలగావిలోని హిందల్గా సెంట్రల్ జైలులో నాలుగు నెలల పాటు నిర్బంధంలో ఉంచారు. నాడు ముంబైలో అరెస్టు ఉత్తర్వు జారీ అవగా, సావర్కర్ బెలగావికి రాగానే అరెస్టయ్యారు. పాకిస్థాన్ మాజీ ప్రధాని లియాఖత్ అలీ ఖాన్ ఢిల్లీ పర్యటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపే ప్రయత్నంలో ఆయనను నిర్బంధంలో ఉంచారు. కుటుంబసభ్యులు పిటిషన్ దాఖలుచేయడంతో ఆయనవిడుదలయ్యారు. కాగా వచ్చేయేడాది రాష్ట్ర ఎన్నికలకు ముందు బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వానికి ఇవే చివి శీతాకాల సమావేశాలు. 10రోజుల సెషన్‌లో కర్ణాటక-మహారాష్ట్రసరిహద్దు వివాదం ప్రధానచర్చగా మారనుంది.

# కర్ణాటక సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత

## 144 సెక్షన్, బోర్డర్ దాటితే అరెస్టులే



**బెంగళూరు, డిసెంబరు 19:** కర్ణాటక-మహారాష్ట్ర మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న వివాదం మరింత ముదిరింది. దాడుల వరకు వెళ్లింది. ఘర్షణలకు దారి తీసింది. దీంతో ఈ రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జోక్యం చేసుకున్నా దీనికి తెరపడట్లేదు. ఇటీవలే కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడారు. ఈ ముఖ్యమంత్రులు ఎవరి పట్టుదలను వారు ప్రదర్శిస్తోన్నారు. దశాబ్దాల కాలంగా కొనసాగుతూ వస్తోన్న సరిహద్దు వివాదం ఇది. 1957లో రాష్ట్రాల పునర్విభజన సమయంలో తలెత్తింది. ఇప్పటికీ కొనసాగుతూ వస్తోంది. సరిహద్దులకు ఆనుకుని ఉండే బెళగావి కోసం రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయి. ఆ భూభాగం తమదంటే తమదంటూ పోటీ పడుతున్నాయి. అప్పట్లో మరాఠీ మాట్లాడేప్రజలు పెద్ద ఎత్తున నివసించే ప్రాంతాలను కర్ణాటకలో విలీనం చేయడం దీనికి కేంద్ర బిందువు. కర్ణాటకలో ఉన్న బెళగావి, నిప్పాణి, కార్వార వంటి ప్రాంతాలతో పాటు 814 గ్రామాలు తమకు చెందుతాయని మహారాష్ట్ర వాదిస్తోంది. అప్పటి మహాజన్ కమిషన్ ఆధారంగా ఈ విభజన చోటు చేసుకుంది. దీన్ని వ్యతిరేకిస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటీషన్లను దాఖలు చేశారు. దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ సాగుతోంది. ర్యాలీగా తరలివచ్చిన వారందరినీ పోలీసులు అడ్డుకున్నారు. సరిహద్దుల్లో కొగ్నోళి టోల్ ప్లాజా సమీపంలో వారందరినీ నిలిపివేశారు. సరిహద్దులను దాటుకుని కర్ణాటకలోకి ప్రవేశించడానికి అనుమతి ఇవ్వలేదు. వారంతా సరిహద్దులను దాటుకుని రావడానికి ప్రయత్నించం, వారిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీనితో బెళగావి జిల్లా పోలీసు యంత్రాంగం సరిహద్దులకు అదనపు బలగాలను తరలించింది. ముందు జాగ్రత్త చర్యగా 144 విధించారు.

# ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో మళ్లీ రైతుల నిరసన!



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో కిసాన్ గర్జన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 560 జిల్లాలకు చెందిన 60 వేల గ్రామ కమిటీల నుంచి భారీ సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు రాంలీలా మైదానం చేసుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి సాయిరెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆత్మహత్యలు, రైతు సమస్యలపై వారం రోజులపాటు పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. రైతు వ్యవసాయ పనిముట్లపై జిఎస్‌టి ఎత్తివేయడంతో పాటు పంటలపై కనీస మద్దతు ధర చట్టబద్ధత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న మద్దతు ధర రూ.6వేల నుంచి రూ.12వేలకు పెంచడం, రైతు ఉత్పత్తులపై లాభసాటి ధర ఇవ్వాలన్న డిమాండ్లతో రైతులు ఆందోళనలకు దిగారు. జన్ జాగరణ్ కార్యక్రమంలో రైతుల కోసం రాంలీలా మైదాన్‌కుచేరుకోవడంలో భాగంగా నాలుగు నెలల క్రితం ర్యాలీ ప్రారంభమైంది. ఈ నాలుగు నెలల్లో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలంగాణ, మధ్యప్రదేశ్‌లలో భారీ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 20వేల కిలోమీటర్ల పాదయాత్ర, 13వేల కిలోమీటర్ల సైకిల్ ర్యాలీలు 18 వేల వీధి సమావేశాలను రైతు సంఘాల నాయకులు నిర్వహించారు.

# 65.79 కోట్లకు చేరుకున్న ప్రపంచ వైరస్ కేసులు

## 66.72 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, డిసెంబరు 19:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. చిన్నదేశాల్లో ఈ వైరస్ ఉధృతి మరింతగా కలవరపెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 65.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.72 లక్షలమంది చనిపోయారు. మరో 38,134 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.96 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుకు చేరువగా వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.15 కోట్ల మందికి వైరస్‌సోకి 19.73 లక్షలమంది చనిపోయారు. మరో 7767 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.96 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.05 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.73 లక్షలమంది చనిపోయారు. ఆసియా దేశాల్లో 20.36 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.06 లక్షలమంది చనిపోయారు. మరో 9842 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 19.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 97.79 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.61 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 13.39లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.93 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో 1.27 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 2,58,289 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,44,048 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.34కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. వారిలో 22,948 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,51,516 మంది వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు.

# వారంలోగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

## పార్టీలకు నేపాల్ అధ్యక్షురాలి ఆదేశం



**కాఠ్మండ్ :** ఏడు రోజుల్లోగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నేపాల్ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారి రాజకీయ పార్టీలను ఆదేశించారు. డిసెంబర్ 25లోగా బలని రూపణ చేసుకోవాలని అధ్యక్షురాలి కార్యాలయం జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. నేపాల్ ప్రజాప్రతినిధుల సభకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకీ పూర్తి మెజార్టీ రాకపోవడంతో ప్రధాని పదవి చేపట్టేది ఎవరన్నది ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బాతో సిపిఎన్(ఎమ్‌సి) చైర్మన్ పుష్పకమల్ దహల్ (ప్రచండ) భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ముందు చేసుకున్న చెరిసగం కాలం పాలన అనే ఒప్పందాన్ని అనుసరించి మొదటి రెండున్నరేళ్లు తనకు అవకాశం ఇవ్వాలని ప్రచండ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. కాగా, అత్యధిక సీట్లు గెలుచుకున్నది తామే అయినందున పూర్తికాలం తామే ప్రభుత్వాన్ని నడపాలని దేవ్‌బా పార్టీ నేపాల్ కాంగ్రెస్ నేతలు భావిస్తుండటంతో సందిగ్ధత నెలకొన్నది. అయితే, దీనిపై ఆ పార్టీ నేతలెవరూ బహిరంగంగా ప్రకటించలేదు. ఆ కూటమిలో నెలకొన్న ప్రతిష్టంభన నేపథ్యంలో ప్రచండను తమ కూటమిలోకి తెచ్చుకోవాలని సిపిఎన్(యుఎమ్‌ఎల్) అధ్యక్షుడు, మాజీప్రధాని కెపి శర్మ ఓలీ ప్రయత్నిస్తున్నారు. ప్రచండ ప్రధాని పదవి చేపట్టేందుకు తాము మద్దతు ఇస్తామని ఓలీ సంకేతాలిచ్చినట్లు సమాచారం. మొత్తం 275 మంది సభ్యులుండే ప్రతినిధుల సభలో ప్రభుత్వ ఏర్పాటుకు 138మంది సభ్యుల మద్దతు అవసరం. నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో నేపాలీ కాంగ్రెస్ 89 సీట్లలో గెలిచి అతిపెద్ద పార్టీగా నిలిచింది. సిపిఎన్(ఎమ్‌సి)32 సీట్లలో గెలిచింది. సిపిఎన్(యుఎమ్‌ఎల్) 78 సీట్లు సాధించింది. దాని మిత్రపక్షాలతో కలిపి 104 సీట్లు ఓలీ నేతృత్వంలోని కూటమికి వచ్చాయి.



# నిలకడగా థాయ్ ప్రిన్స్ ఆరోగ్యం

## రాయల్ ప్యాలెస్ స్పష్టీకరణ

**బ్యాంకాంక్, డిసెంబరు 19:** గతవారం గుండెపోటుతో కుప్పకూలిపోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న థాయిలాండ్ యువరాణి బజ్రకితియభా ఆరోగ్యంపై రాయల్ ప్యాలెస్ కీలక ప్రకటన వెలువరించింది. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు సక్రమంగానే పనిచేస్తున్నాయని, ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. గత వారం సైనిక శునకాల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యువరాణి ఉన్నట్లుండి గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆమెను స్థానికంగా ఓ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స తర్వాత హుటాహుటిన హెలికాప్టర్‌లో బ్యాంకాక్ తరలించారు. యువరాణి హృదయ స్పందనలను మెడిసిన్ సాయంతో వైద్యులు నియంత్రిస్తున్నారు. గుండెకొట్టుకునే ప్రక్రియలో భాగమై సిస్టోల్ సక్రమంగా జరగడంలేదు. వైద్యబృందం యువరాణి గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాల పనిచేయడానికి ఔషధాలు, కృత్రిమ సపోర్ట్ అందిస్తున్నారని రాయల్ ప్యాలెస్ తనప్రకటనలో పేర్కొంది. థాయిలాండ్ రాజు మహా వజ్రిలాంగ్ కార్న్ మొదటి భార్య సోమ్‌సావాలి పెద్ద కుమార్తె బజ్రకితియభాను తదుపరి వారసురాలిగా భావిస్తున్నారు. అయితే దీనిపై థాయ్‌ప్యాలెస్ ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇంతలో ఆమె అనారోగ్యానికి గురికావడం గమనార్హం. థాయ్ సమాజంలో యువరాణిది ఒక ముఖ్యమైన పాత్ర. ఆమెపై విమర్శలు చేసే వ్యక్తులకు పరువునష్టం చట్టం ద్వారా 15 ఏళ్లపాటు జైలు శిక్ష విధిస్తారు. మరోవైపు, యువరాణి బజ్రకితియభా కోలుకోవాలిన థాయ్‌లాండ్ వ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. మరోవైపు వజ్రిలాంగ్‌కార్న్, ఆయన భార్య సుతిదాలకు నిర్వహించిన కొవిడ్ 19 నిర్ధారణ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని, ఇద్దరూ తేలికపాటి లక్షణాలతో బాధపడుతున్నారని ప్యాలెస్ ప్రకటించింది.

# పాకిస్థాన్‌లో పోలీస్ స్టేషన్‌ను స్వాధీనం చేసుకొన్న తాలిబన్లు!

**ఇస్లామాబాద్, డిసెంబరు 19:** వాయువ్య పాకిస్థాన్‌లో ఖైబర్ పక్తూన్‌క్వాలోని ఓ కంటోన్మెంట్ ప్రాంత పోలీస్ స్టేషన్‌ను పాక్ తాలిబన్లు స్వాధీనం చేసుకొన్నారు. తెహ్రీక్ ఈ తాలిబన్ సభ్యులు బన్నూ కంటోన్మెంట్‌లో కొంత భాగాన్ని ఆధీనంలోకి తీసుకొన్నారు. ఈ క్రమంలో కొందరు ఉగ్రవాద వ్యతిరేక పోరాట దళ (సిటిడి) సభ్యులను వారు బందీలుగా పట్టుకొన్నారు. కొందరు ఉగ్రవాదులను జైళ్ల నుంచి విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీంతో సిటిడిలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మరోవైపు ఈ ప్రావిన్స్ ముఖ్యమంత్రి మహమ్మద్ ఆలీ షరీఫ్ మాట్లాడుతూ, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని పేర్కొన్నారు. తాలిబన్లు ఈ ఘటనపై ఓ విడియో విడుదల చేశారు. దీనిలో 9 మంది పోలీసులను బందీలుగా పట్టుకొన్నట్లు పేర్కొన్నారు. ఈ విడియోను సిటిడి కాంపౌండ్ నుంచి చిత్రీకరించారు. తాము సురక్షితంగా ఆఫ్ఘానిస్థాన్‌కు వాయు మార్గంలో వెళ్లడానికి హెలికాప్టర్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అఫ్ఘాన్ సరిహద్దుల్లోని వజీరిస్థాన్‌లోని లక్కి మార్వాట్ పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి నలుగురు పోలీసులను చంపిన కొద్దిసేపట్లో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు 17 గంటల నుంచి ఇక్కడ పాక్ భద్రతా దళాలు ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ఇద్దరు పోలీసు అధికారులు కాల్పుల్లో మరణించారు. వాస్తవానికి ఈ ఉగ్రవాదులు బయట నుంచి దాడి చేయలేదని, వారి ఇంటరాగేషన్ సమయంలో పోలీసుల నుంచి ఆయుధాలు లాక్కొన్నారని జిల్లా పోలీస్ అధికారులు చెబుతున్నారు. అనంతరం భవనానికి కాపలా కాస్తున్న వారిని చంపేశారని పేర్కొన్నారు.

# జోస్‌మారియా మృతికి మావోయిస్టు పార్టీ సంతాపం



**మ్యానిలా, డిసెంబరు 19:** ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు జోస్ మరియా సీజన్ మరణానికి భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సంతాపం తెలిపింది. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ సంతాప లేఖను విడుదల చేసింది. విప్లవ ఉద్యమాలకు జోస్ మరియా సీజన్ ఎనలేని లేవలు చేశారని, ఫిలిప్పీన్స్ విప్లవ ఉద్యమం అనేక ఆటుపోట్లకు గురైనా వాటిని అధిగమిస్తూ పురోగమించడంలో కామ్రేడ్ సీజన్ నాయకత్వ పాత్ర గొప్పదని కొనియాడారు. అంతర్జాతీయ ఉద్యమాలు, ప్రజలు, విప్లవ పార్టీల మధ్య సమైక్యతను పెంపొందించడంలో సీజన్ కృషి గొప్పదని ఆయన విప్లవ సేవలు చిరస్మరణీయమైనవి గుర్తుచేశారు. సీజన్ మరణం మనకు ఎంతో లోటు అని దశాబ్దాల కృషితో మనకు అందించిన సిద్ధాంతాలు, రాజకీయాలు సహా విప్లవాచరణ మన అందరి ముందు ఉందని వాటి మార్గదర్శకత్వంలో విప్లవోద్యమాలను పురోగమింపచేద్దామంటూ భారత కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ వ్యవహారాల బాధ్యుడు అమృత్ పేరుతో లేఖ విడుదలచేసింది. ఫెర్డినాండో మార్కోస్ హయాంలో అరెస్ట్ అయి జైలులో ఉన్న సీజన్ ఆ తర్వాత ప్రభుత్వ మార్పుతో విడుదలయ్యారు. అప్పటి నుంచి నెదర్లాండ్‌లో ఆశ్రయం పొందుతున్నారు. కాగా జోమాగా సుపరిచితుడైన ఆయన మావో యిజం వెలుగులో అమెరికాకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాటాన్ని కొనసాగించాడు. అనారోగ్యం బారినపడిన ఆయన నెదర్లాండ్స్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత శుక్రవారం తుదిశ్వాస విడిచారు.

# రాష్ట్రంలో పోలీసు రాజ్యం కొనసాగుతోంది

## టిడిపి జాతీయ కార్యదర్శి వర్ల రామయ్య

### - జాతీయ మానవహక్కుల కమీషన్‌కు ఫిర్యాదు

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో పోలీసు రాజ్యం కొనసాగుతుందని,శాంతి భద్రతలు పూర్తిగా కరువయ్యాయని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు,జాతీయ కార్యదర్శి వర్లరామయ్య ఆరోపించారు.మాచర్ల ఘటనప వర్ల రామయ్య జాతీయ మానవహక్కులు కమిషన్(ఎన్‌హెచ్ఆర్‌సీ) ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసారు.ఆ మేరకు ఆయన ఎన్‌హెచ్ఆర్‌సీకి లేఖ రాసారు.అధికార పార్టీతో కొంత మంది పోలీసులు కుమ్మక్కవడంతో రాష్ట్రం లో పౌరహక్కులు కాలరాయ బడు



తున్నాయని వర్ల తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేసారు.రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపట్ల ప్రభుత్వం ఎంత దురా మ్రర్గంగా వ్యవహారిస్తుందనే అందుకు మాచర్లలో చోటు చేసుకున్న సంఘటన నిదర్శనమన్నారు. స్దానిక ఎంఎల్‌ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డిడ తన ప్రైవేటు గుండాలతో దాడికి పాల్పడ్డాడన్నారు.ప్రతిపక్ష పార్టీ సభ్యుల గృహాలపై దండెత్తి మహిళలు,పిల్లలు తారతమ్యం లేకుండా భౌతికదాడులకు పాల్పడ్డారన్నారు.ఇళ్ళను తగలబెట్టారని వివరించారు. టీడీపీ ఇన్‌చారీ . బ్రహ్మారెడ్డి శాంతియుత ర్యాలీపై దాడి చేయడంతో ఈ దురా మ్రర్గాకు ఒడిగట్టారని పేర్కొన్నారు.ప్రతిపక్షనేతల ఇళ్ళలోని విలువైన ఆభరణాలను కుడా దొంగిలించుకుని పోయారన్నారు.దాదాపు ఆరుగంటలపాటు ఈ దారుణమై చర్య కొనసాగిందన్నారు.ఇదంతా చోద్యంలా చూస్తూ పోలీసులు ప్రేక్షకపాత్రను పోషించారన్నారు.

పోలీసులు కార్డెన్ సర్చ్ చేసిన తరువాత కుడా అధికారపార్టీ గుండాలు ప్రతిపక్షపార్టీ నేతలపై మారణాయుధాలతో దాడి చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్షపార్టీ నేతలను పోలీసులు అరెస్ట్ చేసి మాచర్ల టౌన్ వదిలివెళ్ళాలని హుకుం జారీ చేసినట్లు వర్ల రామయ్య తన ఫిర్యాదులో స్పష్టం చేసారు,గత కొన్ని నెలలుగా ప్రజలు మాచర్లను వదిలి బయటకు పోయే పరిస్ది తులు నెలకొన్నాయన్నారు.మాచర్లలో అధికార పార్టీ నాయకుల ప్రైవేటు గుండాలు 16 మందిని హత్య చేసినా పోలీసులు హంతకులను అరెస్ట్ చేయడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు.

మాచర్ల ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం నివాసాలు విడిచిపెట్టి జిల్లా హెడ్ క్వాటర్ గుంటూరులో తలదాచుకున్న రోజులు ఇంకా మరిచిపోలేదని వాపోయారు.మాచర్ల ప్రాంతంలో శాంతి భద్రతలు క్షిణించడానికి పోలీసు డిపార్ట్ మెంటులోని కొంతమంది ఉన్నతాధికారులు కారణమన్నారు. ఇంటిలిజెన్స్ డీజీ సీతారామాంజనేయులు,ఎస్పీ రవిశంకర్‌రెడ్డిలు అధికార పార్టీ నేతలను సంతోషపెట్టడానికి శాంతిభద్రతలను ఉద్దేశపూర్వకంగా ప్రమాదంలోకి నెట్టారన్నారు.

మాచర్ల ఘటనలో పోలీసుల పాత్రపైన,ఈ దారుణానికి కారణమైన అధికారపార్టీనేతలపైన నిష్పాక్షిక విచారణ జరిపి దోషులకు శిక్షపడేలా చూడాలన్నారు.

రాజ్యాంగ విలువలను కాపాడాలని, రాజ్యాంగ పరమైన విధులను నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య ఎన్‌హెచ్ఆర్‌సీని కోరారు.

# ఆందోళనకరంగానే టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుమారుడి ఆరోగ్యపరిస్థితి!

### -చెన్నై కావేరీ ఆస్పత్రిలో అత్యవసరవిభాగంలో వైద్యచికిత్సలు

**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఇఓ ఏవి ధర్మారెడ్డి కుమారుడు ఏవి చంద్రమౌళిరెడ్డి(28) ఆరోగ్యపరిస్థితి సోమవారం సాయంత్రానికి కూడా ఆందోళనకరంగానే ఉందని, కావేరి ఆస్పత్రిలో అత్యవసర విభాగంలో వైద్యచికిత్సలందిస్తున్నారు. ఈ విషయాన్ని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ధర్మారెడ్డి కుమారుడికి 2023 జనవరి 26న తిరుమలలో వివాహం జరగాల్సి ఉంది. తమిళనాడు చెన్నైలోని స్థానిక టిటిడి ఆలయ సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి కుమార్తెతో మూడునెలల క్రిందట వివాహ నిశ్చయమైన విషయం విదితమే.ఈ నేపధ్యంలో పెళ్ళి ఏర్పాట్లలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం శుభలేఖలు బంధువులకు,స్నేహితులకు అందించేందుకు చంద్రమౌళి చెన్నైకు చేరుకున్నారు. స్నేహితులతో కలసి కారులో చెన్నైలో వెళుతుండగా ఆదివారం మధ్యాహ్నం ఉన్నఫళంగా గుండెపోటుకు గురయ్యాడు.వెంటనే అతనిని స్నేహితులు చెన్నైలోని కావేరీ ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో క్యాథ్‌ల్యాబ్‌లో అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇసిఎంఓ, స్టంట్ చేశారు. అయినా సోమవారం రాత్రి వరకు అతని ఆరోగ్యపరిస్థితుల్లో మార్పురాలేదని అనుచరులు తెలిపారు. కాగా చంద్రమౌళి గుండెపోటుకు గురైన విషయం తెలుసుకున్న తండ్రి టిటిడి ఇఓ ఏవిధర్మారెడ్డి, తల్లి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, తుడ ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బిజెపి నాయకుడు భానుప్రకాష్‌రెడ్డి, పలువురు ప్రముఖులు కావేరీ ఆస్పత్రికి చేరుకుని ధర్మారెడ్డి దంపతులను ఓదార్చారు. అతని ఆరోగ్యపరిస్థితిపై మంగళవారం ఉదయం ఆస్పత్రి వర్గాలు మరో బులెటిన్ విడుదల చేసే వరకు ఆందోళన చెందుతూన్నారు. అయితే తిరుమల,తిరుపతిలోని పలువురు టిటిడి ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి సంపూర్ణ ఆరోగ్యంగా, క్షేమంగారావాలని పూజలు చేశారు. తిరుమల స్థానికులు సోమవారం రాత్రి అఃఖిలాండం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి చంద్రమౌళి ఆరోగ్యంగా కోలుకోవాలని స్వామివారికి పూజలు చేశారు.

# నిన్న సచిన్, నేడు మెస్సి.. ఇద్దరి మధ్య పోలికలెన్నో..

## చివరిదశలో వరల్డ్ కప్ ముద్దాడిన ఇద్దరు క్రీడా దిగ్గజాలు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** క్రికెట్ దేవుడిగా పేరొందిన సచిన్ టెండుల్కర్, సమకాలీన ఫుట్ బాల్ క్రీడాకారుడు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ఆరా ధ్యుడుగా వున్న అర్జెంటీనాకు చెందిన లియోనాల్ మెస్సిలకు అనేక విషయాలలో దగ్గరి పోలికలు వుండడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చగా నిలిచింది. సచిన్, మెస్సి ఇద్దరు తమ తమ క్రీడల్లో ప్రపంచ వ్యాప్తంగా అందరి మన్ననలు అందుకోవడం తెలిసిందే. ఆరుసార్లు వరల్డ్ కప్ ఆడిన సచిన్ టెండుల్కర్ 2003లో ఒకసారి ఫైన ల్ వరకు చేరిన భారతజట్టు సభ్యులో సభ్యుడు. దక్షిణాఫ్రికాలో జరిగిన ఈ వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా గెలుపొందింది. దీని తరువాత 2011లో ఎంఎస్ ధోనీ నేతృత్వం లోని భారత జట్టు శ్రీలంకపై గెలుపొందగా ఆ జట్టులో టెండుల్కర్ సభ్యుడు కావడం గమనార్హం. సచిన్‌కు ఇదే చివరి వరల్డ్ కప్ కావడం మరో విశేషం. అప్పటికే క్రికె ట్‌లో లెక్కలేనన్ని రికార్డులు అందుకున్న సచిన్‌కు వరల్డ్ కప్ మాత్రం అందని ద్రాక్షగానే వుండగా 2011లో దానిని కూడా అందుకుని తన క్రీడా జీవితాన్ని ఘనంగా ముగించాడు. ఇక మెస్సి వరకు వస్తే అతని క్రీడా జీవితం కూడా దాదాపు ఇలాగే సాగింది. సమకాలీన ఫుట్‌బాల్ క్రీడాకారుల్లో మెస్సి దిగ్గజ ఆటగాడిగా వున్నాడు. పో ర్చుగల్‌కు చెందిన క్రిస్టియానా రొనాల్డోతో సమాన హోదా అందుకున్నా ప్రపంచ కప్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలింది. 2014లో అర్జెంటీనా జట్టు వరల్డ్ కప్ ఫైన ల్‌కు చేరినా జర్మనీ చేతిలో ఓటమి చెందడంతో మెస్సీకి నిరాశ తప్పలేదు. తాజాగా 2022లో భాగంగా ఖతర్‌లో జరుగుతున్న వరల్డ్ కప్‌లో మెస్సి నేతృత్వంలోని అర్జెంటీనా జట్టు ఫ్రాన్స్‌పై గెలుపొంది కప్‌ను ఎగరేసుకు పోయింది. మెస్సి వయస్సు ఇప్పుడు 35 ఏళ్లు. తన క్రీడా జీవితంలో చివరి అంకంలో వున్న మెస్సి సచిన్‌లా ఆఖరు మెట్టుపై వున్న తరుణంలో వరల్డ్ కప్ ముద్దాడాడు. 2011 వరల్డ్ కప్ సెమీ ఫైనల్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకుంటే మెస్సి తాజా వరల్డ్ కప్ సెమీ ఫైన ల్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ సాధించడం గమనార్హం. ఇలా రెండు వేరు వేరు క్రీడల్లో వున్న ఇద్దరు దిగ్గజ క్రీడాకారులకు దగ్గరి పోలీకలు వుండడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

# 'లోంగేవాలా హీరో' కన్నుమూత

### పాక్ యుద్ధంలో వీరోచితంగా పోరాడిన బైరాన్‌సింగ్ రాథోడ్

### ఆ పోరాటం ఇతివృత్తంతోనే 'బోర్డర్' సినిమా

**జోధ్‌పూర్, డిసెంబరు 19 :** 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో 'లోంగేవాలా హీరో'గా ప్రసిద్ధి చెందిన మాజీ సైనికుడు బైరాన్‌సింగ్ రాథోడ్ (81) సోమవారం కన్ను మూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బైరాన్‌సింగ్‌ను జోధ్‌పూర్‌లోని ఎయిమ్స్‌లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. సోమవారం



తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులతోపాటు బిఎస్ఎఫ్ అధికారులు వెల్లడించారు. ధైర్య సాహసాలు, విధుల పట్ల అంకితభావం కలిగిన వ్యక్తి రాథోడ్ అని బిఎస్ఎఫ్ ట్వీట్ చేసింది. జోధ్‌పూర్‌కు 100 కిలోమీటర్ల దూరంలోని సోలంకియాటాలా గ్రామంలో రాథోడ్ కుటుంబం జీవిస్తోంది.

భారత్, పాకిస్థాన్ మధ్య 1971లో యుద్ధం జరిగింది. ఆ సమయంలో రాజస్థాన్‌లోని థార్ ఎడారిలో ఉన్న లోంగేవాలా పోస్ట్‌పై పాక్ బలగాలు దాడి చేశాయి. ఆ పోస్ట్ వద్ద పంజాబ్ రెజిమెంట్‌కు చెందిన చిన్న బృందంతోపాటు బిఎస్ఎఫ్ యూనిట్‌కు బైరాన్‌సింగ్ నాయకత్వం వహిస్తున్నారు. వేలమంది పాక్ సైనికులు యుద్ధ ట్యాంకులతో దండెత్తగా..భారత్ వైపున కేవలం 120మంది మాత్రమే అక్కడ ఉన్నారు. లోంగేవాలా పోస్ట్‌పై పాక్ సైన్యం జరిపిన దాడిలో పంజాబ్ రెజిమెంట్‌కు చెందిన ఓ సైనికుడు ప్రాణాలు కోల్పోయారు. దాంతో, వెంటనే స్పందించిన లాన్స్‌నాయక్ బైరాన్‌సింగ్..తేలికపాటి మెషీన్‌గన్‌తో దాడి చేస్తూ శత్రువులకు భారీ ప్రాణనష్టం కలిగించారు. భారత వాయుసేన రంగంలోకి దిగేవరకూ శత్రువుతో పోరాడినతీరు చరిత్రలో నిలిచిపోయింది. బిఎస్ఎఫ్ జవాన్లకు తోడుగా వైమానిక దళం రంగంలోకి దిగడంతో పాక్ సైన్యం మట్టికరిచింది.

లోంగేవాలా పోస్టు వద్ద జరిగిన యుద్ధంలో చంపడమా..? చావడమా..? అనే నినాదంతో ముందుకెళ్లిన బైరాన్‌సింగ్ చేసిన సాహసం సహచరులకు ప్రేరణనిచ్చిందని అప్పటి రికార్డుల్లో అధికారులు పేర్కొన్నారు. లోంగేవాలా పోరాటంలో హీరోగా నిలిచిన రాథోడ్..1972లో సేవా పతకాన్ని అందుకున్నారు. అనంతరం 1987లో బిఎస్ఎఫ్ నుంచి పదవీ విరమణ చేశారు. లోంగేవాలా పోస్ట్‌లో జరిగిన యుద్ధం ఇతివృత్తంతో బోర్డర్ అనే సినిమా కూడా వచ్చింది. అందులో కీలక పాత్ర పోషించిన బాలీవుడ్ నటుడు సునీల్‌శెట్టి..బైరాన్‌సింగ్ మరణం పట్ల సంతాపం తెలిపారు. ఆ సినిమా గురించి ఓ సందర్భంలో మాట్లాడ్తూ ఒక సీన్ విషయంలో రాథోడ్ వివరణ ఇచ్చారు. ఆ సినిమాలో తన పాత్ర పోషించిన సునీల్‌శెట్టిని..పెళ్లి అయిన వెంటనే యుద్ధరంగంలోకి వెళ్లినట్లుగా చూపారని, వాస్తవానికి ఆ యుద్ధం ముగిసిన తర్వాతే తన పెళ్లి జరిగిందని రాథోడ్ తెలిపారు.

### సామాజిక గుర్తింపు రావాలంటే

# సంఘటిత శక్తి ప్రదర్శించాలి

- బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఏ సామాజిక వర్గానికైనా సమాజంలో తగిన గుర్తింపు రావాలంటే సంఘటితశక్తిని ప్రదర్శించాలని బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ అన్నారు. ఈమేరకు నగరంలోని బాబుజగ్జీవన్‌భవన్‌లో ఏర్పాటు చేసిన అఖిల భారత చాత్తాద శ్రీవైష్ణవ మహాసభకు టివి.ఫిల్మ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ అనిల్ కుర్మాచలం, మాజీ ఎంబిసి ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వకుళాభరణం మాట్లాడుతూ బలమైన శక్తి సమాజాన్ని సమాజాన్ని శాసిస్తుంది కాబట్టి రాజకీయాల్లో ప్రతిఒక్క సామజిక వర్గం రాజకీయ ప్రాతినిధ్యం వహించాలన్నారు. చాత్తాద శ్రీవైష్ణవులకు ఒక ప్రత్యేకమైన కులవృత్తి లేకపోవడం ఆశించిన స్థాయిలో గుర్తింపు లేని పక్షాన రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. సమాఖ్య అధ్యక్షులు తిరుక్కోళ్లురి రామానుజం మాట్లాడుతూ సనాతన సాంప్రదాయ అచార వ్యవహారాలతో వర్ణ వివక్షకు గురవుతున్న హైందవ వ్యవస్థకు దిశా నిర్దేశం చేసి విశిష్టాద్వైతాన్ని భోధించి మానవజాతిని ఉద్దరించిన భగవత్ శ్రీరామానుజచార్యులు పరంపరలో ఏర్పడిందే అఃఖిలభారత చాత్తాద శ్రీవైష్ణవ సమాఖ్య అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న చాత్తాద వైష్ణవుల మనుగడకు 2018లో దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తగిన గుర్తింపు లేక రాజకీయంగానూ, సామాజికంగానూ వెనకబడిన తరగతులలో ఎటువంటి ప్రాతినిధ్యం లేక కొట్టు మిట్టాడున్నామని ప్రభుత్వం తగిన సహాయం అందించాలనానరు. కాగా ఈసభకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 2వేలకు పైగా ప్రతినిధులు హాజరుకాగా..తమ సామాజిక వర్గంలోని ప్రతిభగల విద్యార్తులకు సన్మానం చేసి,స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈకార్యక్రమంలో పర్యాద కృష్ణమూర్తి, ప్రచార సెక్రటరీ కాజీపేట నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




### లారీ ఓనర్స్ అసోసియేషన్‌చే

## తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ కార్యాలయం ముట్టడి

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఓవర్ లోడ్ సమస్యపై తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆందోళన నిర్వహించింది. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కార్యాలయాన్ని సోమవారం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించింది. ఓవర్ లోడ్ వేసుకుని వెళ్తేనే లారీలకు క్వారీ కాంట్రాక్టర్లు లోడ్ ఇస్తున్నారని లారీ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

మరోపక్క ఓవర్ లోడ్ వేసుకుని వెళితే రవాణా శాఖ అధికారులు భారీగా పెనాల్టీలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాసింగ్ రూల్స్‌కు అనుగుణంగా మాత్రమే లోడ్‌కు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన యూత్ కాంగ్రెస్

### అధ్యక్షుడు శివసేనారెడ్డిని అరెస్టు చేసి నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలింపు




**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** పోలీసు కానిస్టేబుల్ సెలక్షన్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో డిజిపి కార్యాలయాన్ని ముట్టడించారు. హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లాంగ్ జంప్ నాలుగు మీటర్ల నుంచి 3.8 మీటర్లకు కుదించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డిని అరెస్టు చేసి నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# రైతు ఆత్మహత్యల్లో 80 శాతం కౌలు రైతులే

- ప్రతీ కౌలు రైతు సగటు రుణం రూ.2.6 లక్షలు
- వర్తించని రైతు బంధు, బీమా, నష్టపరిహారం
- రైతు స్వరాజ్య వేదిక అధ్యయనంలో వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో కౌలు రైతుల పరిస్థితి అత్యంత దుర్భరంగా ఉందని రైతు స్వరాజ్య వేదిక వెల్లడించింది. రాష్ట్రంలో జరిగే రైతుల ఆత్మహత్యల్లో 80 శాతం మంది కౌలు రైతులేనని ఆందోళన వ్యక్తం చేసింది. కౌలు రైతులే కూలీలుగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు, రైతు బీమా, పంటల నష్ట పరిహారం తదితర పథకాలు వీరికి అందడం లేదని తెలిపింది. తెలంగాణలో కౌలు రైతుల మీద నిర్వహించిన ఒక అధ్యయనంలో వెల్లడైందని రైతు స్వరాజ్య వేదిక నేతలు కన్నెగంటి రవి, కిరణ్‌కుమార్, కొండల్, ఆశాలత వెల్లడించారు. ఈ మేరకు అధ్యయనానికి సంబంధించి నివేదిక వివరాలను సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సాగు పెట్టుబడులు, కౌలు ధరలు పెరిగిపోవడం వంటి కారణాల వల్ల రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు తారా స్థాయికి చేరుకున్నాయి. రాష్ట్రం ఏర్పడిన ఈ ఎనిమిదేళ్లలో దాదాపు 8,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 2018లో 700 మంది రైతుల ఆత్మహత్యలను పరిశీలించగా, వీరిలో 75 శాతం మంది కౌలు రైతులేనని, ఆ తర్వాత జరిగిన వాటిని 2021లో పరిశీలించినప్పుడు దాదాపు 80 శాతానికి ఇది పెరిగిందని వివరించారు. తెలంగాణలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇవ్వడం ప్రభుత్వాం మానివేసిందని, ఇందువల్ల బ్యాంకు రుణాలు అందక, రుణ మాఫీలాంటివి వర్తించడం లేదన్నారు. కౌవులు రైతుల్లో 9.5 శాతం మహిళలు ఉన్నారు. రైతు బంధు కౌలు రైతులకు వర్తింప చేయడంలో ప్రభుత్వం వివక్షత చూపుతోందని పేర్కొన్నారు. రైతు బంధు పథకం ద్వారా ఏటా 4 వేల కోట్ల రూపాయలు సాగు చేయని భూ యజమానులకు వెళుతుండగా, వారి భూములను కౌలు చేస్తున్న వారికి ఒక్క రూపాయి కూడా రావడం లేదని చెప్పారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ కౌలు రైతు కుటుంబానికి సగటున 2.6 లక్షల రూపాయల వరకూ రుణం ఉందని, ఇందులో 2 లక్షల రూపాయలు 24 నుండి 60 శాతం మేర అధిక వడ్డీలకు తీసుకున్న ప్రైవేటు రుణాలేనని వెల్లడించారు. ఇక పంటలకు జరిగే నష్ట పరిహారమే కాకుండా రైతు బీమా అమ లు చేయడం లేదన్నారు. ఇ క్రాప్ బుకింగ్‌లో కౌలు రైతుల పేర్లు నమోదు చేయడం లేదని, ఎరువులు, సబ్సిడీ విత్తనాలు తదితర పథకాలు వీరికి వర్తింప చేయడం లేదని తెలియచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతు స్వరాజ్యవేదిక నేతలు రవి, కిరణ్‌కమార్, కొండల్, ఆశాలత నొక్కి చెప్పారు.

# చిన్నారుల రక్షణ, భద్రత అందరి బాధ్యత

- ఇకపై అవాంఛనీయ ఘటనలు జరగకుండా మార్గదర్శకాలు
- సమావేశమైన త్రిసభ్య కమిటీ
- మరో రెండు రోజులపాటు కొనసాగింపు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** చిన్నారుల రక్షణ మరియు భద్రత అందరి బాధ్యత అని.. రాష్ట్రంలోని పాఠశాలల్లో పిల్లల భద్రత మరియు రక్షణకు పటిష్ట మార్గదర్శకాలు రూపకల్పనకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ అభిప్రాయ పడింది. రాష్ట్రంలోని పాఠశాలల్లోని పిల్లల భద్రత, రక్షణకు పట్టిష్టమైన చర్యలు తీసుకోవానలి అందుకు కావల్సిన మార్గదర్శకాలను రూపొందించాలని ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. త్రిసభ్య కమిటీలో సభ్యులు రాణి కుముదిని ఐఏఎస్, స్వాతిలక్రా ఐపీఎస్, దివ్యా దేవరాజన్ ఐఏఎస్ సోమవారం వివిధ బాగస్వాములతో సలహా సంప్రదింపుల సమావేశం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కార్యాలయంలో జరిగింది. సమావేశం మరో రెండు రోజులపాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా రాణి కుముదిని మాట్లాడుతూ చిన్నారుల రక్షణ మరియు భద్రత మనందరి బాధ్యత అని ఇకపై అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటానికి పటిష్ట మార్గదర్శకాలు రూపొందించుటకు విలువైన నిర్థిష్టమైన సలహాలను సూచనలను అందించవలసినదిగా భాగస్వాములను కోరారు. సమావేశంలో డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీజీపీ) మహేందర్‌రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, అడిషనల్ డీజీపీ స్వాతిలక్రా, షీ టీమ్స్ డీఐజీ సుమతి తదితరులు పాల్గొన్నారు. డీజీపీ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో టెక్నాలజీ పరంగా విప్లవాత్మకమైన మార్పులు వస్తున్న క్రమంలో పిల్లల్ని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుటకు వారి భద్రత మరియు రక్షణ ముఖ్యమైన అంశంగా సంతరించుకుందని ఆ క్రమంలో వివిధ భాగస్వాములను సాధికారులను చేయడం ఒక ముఖ్యమైన భాగమని యాజమాన్యాల బాధ్యత రెండవ భాగమన్నారు. ఒక వ్యవస్థీకృత చట్రంలో మార్గదర్శకాల రూపకల్పన ఉండాలని డీజీపీ సూచించారు. అడిషనల్ డీజీపీ స్వాతిలక్రా మాట్లాడుతూ ఏదైనా సంఘటన జరగక ముందే మేలుకునేలా ఉండాలని, ఒకవేళ ఏదైనా జరిగినా వెంటనే చెప్పగలిగేలా మెంటర్ టీచర్స్ చొరవ తీసుకోవాలని తెలిపారు. విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడులూ పిల్లల రక్షణ మరియు భద్రత అందరి బాధ్యతగా భావించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్‌డిపార్ట్‌మెంట్ సమన్వయంతో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. షీ టీమ్ డీఐజీ సుమతి మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిందనీ పిల్లలు రిపోర్ట్ చేసిన వెంటనే పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన మాట్లాడుతూ పిల్లల శ్రేయస్సు, రక్షణ అనేది సామాజిక బాధ్యతగా భావించి అందరూ భాగస్వాములై బాధ్యత వహించాలని కోరారు.

### దమ్మాయిగూడ చిన్నారి మృతి కేసులో వీడిన మిస్టరీ

## ప్రమాదవశాత్తు చెరువులో పడడం వల్లే బాలిక మరణం

### పోలీసుల స్పష్టీకరణ

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 19, ప్రభాతవార్త:** దమ్మాయిగూడలో చిన్నారి ఇందు మృతి కేసులో మిస్టరీ వీడింది. బాలిక మరణం ప్రమాదవశాత్తు జరిగిందని హత్యకాదని పోలీసులు తేల్చారు. బాలిక ప్రమాదవశాత్తు చెరులో పడి చనిపోయినట్లు వెల్లడించారు. జవహర్‌నగర్‌కు చెందిన బాలిక ఇందు ఈ నెల 15న దమ్మాయిగూడలోని ఫ్రభుత్వ స్కూల్‌కు వెళ్లి అదృశ్యమైంది. మరుసటి రోజు ఉదయం పోలీసులు ఆమె మృతదేహాన్ని దమ్మాయిగూడలోని అంబేద్కర్‌నగర్ చెరువులో గుర్తించిన విషయం విదితమే. బాలిక మూత్ర విసర్జన కోసం చెరువు వద్దకు వెళ్లిందని ఆ క్రమంలో చిన్నారి కాలు జారి చెరువులో పడిపోయినట్లు నిర్ధారించారు. ఆమె పడిపోవడంతో ఊపిరితిత్తుల్లోకి చెరువు నీరు వెళ్లిందన్న పోలీసులు పోస్టు మార్టం రిపోర్టులో వైద్యులు ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కోనడం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. ఇక ఇందు మృతిపై అనుమానాలు లేవని వైద్యులు వెల్లడించారన్నారు.

# 969 సివిల్ అసిస్టెంట్‌సర్జన్స్ జాబితా విడుదల

## ఎంపికైన వైద్యులకు మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు సంబంధించిన ఎంపిక జాబితా విడుదలయింది. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు ఈ యేడాది జూన్‌లో నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అనంతరం దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. 4,803 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో నవంబర్‌లో మెరిట్‌లిస్టును ప్రకటిం చింది. అనంతరం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసిన అనంతరం అందులో 969 మంది సెలక్షన్ లిస్టును మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సోమవారం విడుదల చేసింది. ఈ పోస్టులు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌తోపాటు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్(ఐపిఎం)లో ఉన్నాయి. పబ్లిక్‌హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో 751 పోస్టులు, వైద్య విధానపరిషత్‌లో 211.. అలాగే ఐపిఎంలో 7 పోస్టులు మొత్తం 969 పోస్టులకు సంబంధించిన సెలక్షన్ లిస్టును రిక్రూట్ మెంట్ బోర్డు ప్రకటించింది. మూడు విభాగాల్లో ఎంపికైన అభ్యర్థులకు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు నాయకత్వంలో ఈ ప్రక్రియ పారదర్శకంగా, సులువుగా జరిగిందని ట్వీట్ చేశారు.

# మేడ్చల్ జిల్లా అభివృద్ధిపై మంత్రి మల్లారెడ్డిదే పెత్తనమా?

- ఆయన తీరుపై ఎమ్మెల్యేల ఆగ్రహం
- సిఎం వద్దే తేల్చుకోవాలని మూకుమ్మడి నిర్ణయం

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), డిసెంబరు 19, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రి మల్లారెడ్డిపై తిరగబడ్డారు. సోమవారం దూలపల్లిలోని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నివాసంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ, కెపి వివేకానంద్, ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి సమావేశమై పలు అంశాలపై చర్చించి అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తమ నియోజకవర్గాల్లో మంత్రి మల్లారెడ్డి పెత్తనాన్ని సహించబోమని తేల్చి చెప్పారు.

జిల్లాలోని అన్ని ప్రాంతాలకు ఇవ్వాల్సిన నామినేట్ పదవులు విషయంలో మంత్రి మల్లారెడ్డి తమ నియోజకవర్గానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడుతున్నారు. తమను సంప్రదించకుండా నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో ఏకపక్షంగా వ్యవహరించడం, ఒక వర్గానికే పదవులు కట్టబెట్టడం సరైనది కాదని, ప్రోటోకాల్ పట్టించుకోకుండా వ్యవహరించడం పట్ల ఎమ్మెల్యేలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యేలు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి తమ అభిప్రాయాలను వెల్లడిస్తామన్నారు.

ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరపకుండా మంత్రి మల్లారెడ్డి తన వారికే నామినేటెడ్ పదవులు కట్టబెట్టడంపై అసహనంతో జిల్లా ఎమ్మెల్యేలతో సమావేశమయ్యామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన నాయకులు, కార్యకర్తలకు పదవులు దక్కుతాయని హామీ ఇచ్చామని, కానీ మంత్రి మల్లారెడ్డి ప్రోటోకాల్ పట్టించుకోకుండా వ్యవహరించడం పట్ల తామందరం వ్యతిరేకంగా సమావేశమయ్యామన్నారు.

జిల్లా అభివృద్ధి, నామినేటెడ్ పదవులు తదితర విషయాలపై మంత్రులు, ఎమ్మెల్యేలు సమావేశమై నిర్ణయాలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారని, కానీ మంత్రి మల్లారెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరించడం, తమతో సంప్రదింపులు జరపకుండా నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. ఈ విషయంపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో సమావేశమై సమస్యను పరిష్కరించుకుంటామన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మెల్యేలు

# ముగిసిన మల్లికార్జునస్వామి కల్యాణోత్సవాలు

**కొమురవెల్లి, డిసెంబరు 19, ప్రభాతవార్త :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి వారి ఆల యంలో సోమవారం అలయవర్గాలు అత్యతంత భక్తిశ్రద్ధలతో స్వామి వారికి లక్ష బిల్వా ర్చన, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం పూజలను నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ:సంతోషాలతో జీవనం సాగించేందుకు స్వామి వారు అనుగ్రహ హించాలని కోరుతూ పూజలు నిర్వహించినట్లు అలయవర్గాలు తెలిపాయి. కల్యాణం మరుసటి రోజు అలయ సంప్రదాయ మేరకు లక్ష బిల్వార్చన పూజలను మల్లన్న అలయం అధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. అనువంశిక వీరశైవ అగమ శా స్త్ర ప్రకారం స్వామి వారి అలయంలో స్వస్తిక్ పుణ్య వచనం, గణపతి పూజ, పంచచార్య పూజలు, రుద్రభిషేకం, 1008 మల్లన్న నామస్మరణలను పటిస్తూ అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో బిల్వార్చన పూజలు కొనసాగిం చారు. పూజల్లో అలయ అర్చకుడు మహాదేవుని మనోహర్‌మమత దంపతులు మల్లికార్జున్ పాల్గొన్నారు. కార్యక్రమంలో అలయ చైర్మన్ గీస బిక్షపతి, ఈవో బాలాజీ, ఎఈవో వైరాగ్యం అంజయ య్, అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకుడు శ్రీనివాస్ శర్మ, అలయ డైరెక్టర్లు రఘువీర్‌రెడ్డి, నామిరెడ్డి సౌజన్య, కందుకూరి సిద్ధిలింగం,అలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్న దృశ్యం

**పట్నం వారంతో తిరిగి జాతర ఉత్సవాలు ప్రారంభం**

కాగా రెండురోజులపాటు స్వామివారి కల్యాణోత్స వాన్ని అలయవర్గాల అధ్వ ర్యంలో వైభవంగా నిర్వహించిన అలయ అర్చకులు లక్ష బిల్వా ర్చన, మహాన్యాస పూర్వక పూజ లతో కల్యాణ వేడుకలు ముగిసి నట్లు ప్రకటించారు. రానున్న సంక్రాంతి పర్వదినం తర్వాత వచ్చే మొదటి అదివారం రోజున పట్నం వారంతో తిరిగి జాతర ఉత్స వాలు ప్రారంభం కాను న్నాయి. మొదటి అది వారం పట్నంవారం సందర్భంగా హైదారాబాద్ భక్తులు పట్నం, అగ్నిగుండాల కార్యక్ర మాలను నిర్వహిం చుకుంటారని మొదటి వారానికి సుమారు లక్ష మంది భక్తులు కొమురవెల్లికి తరలి వస్తారని వెల్లిడించారు. స్వామివారి కల్యాణోత్స వ వేడుకలు విజయవంతంగా ముగియడంతో అలయ వర్గాలు అలయ సంప్రదాయం మేరకు చైర్మన్, కమిటీ సభ్యులు, అలయ సిబ్బంది ఇఒ అధ్వర్యంలో అర్చ కులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు అలయంలో జరుగుతున్న లక్ష బిల్వార్చన పూజల్లో కమిటీ సభ్యులు పాల్గొనడంతోపాటు బిల్వాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# బాసర ట్రిపుల్‌ఐటి విద్యార్థి ఆత్మహత్య కలకలం

## సూసైడ్ నోట్‌పై కుటుంబసభ్యుల అనుమానాలు

## నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** బాసర ట్రిపుల్‌ఐటీలో రెండు నెలల క్రితం ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడిన విషాదకర ఘటన ఆదివారం వెలుగుచూసింది. రంగారెడ్డి జిల్లా మంచాల మం డలం రంగాపూర్ అనుబంధ గ్రామం జలాల్మియపల్లెకు చెందిన పీయూసీ-2 విద్యార్థి పొదిశెట్టి భానుప్రసాద్ బి-1 వసతి గృహంలో ఉంటున్నాడు. అతడు వేరేగదిలో ఫ్యాన్‌కు ఉరివేసు కుని బలవన్మరణానికి పాల్పడినట్లు ఆదివారంరాత్రి 10 గంటల అనంతరం వెల్లడైంది. నాలుక, అరచేతులు నల్లబడి ఉండడంతో అతడు ఒకరోజు ముందే ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పలువురు అనుమానిస్తున్నారు. చదువులో మేటిగా ఉన్నాడనే పేరున్న భానుప్రసాద్ మృతికి కారణాలు తెలి యాల్సి ఉంది. భానుప్రసాద్ రాసిన సూసైడ్‌నోట్ లభించింది. అతడు వ్యక్తి గత కారణాలతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు డైరెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.

**అమ్మ.. నన్ను క్షమించూ**

'అమ్మ.. నన్ను క్షమించు, అక్కను మంచిగా చూసుకో, అక్కకు నచ్చిన అతన్ని చూసి పెళ్లిచేయు' అంటూ భానుప్రసాద్ రాసిన సూసైడ్ లేఖలో 'నా చావుకు నేనే కారణం. చదువుపై ఇంట్రెస్ట్ లేకుండా పోయింది. ప్రతీ పరీక్షలో తక్కువ మార్కులు వస్తున్నాయి. సంవత్సరం నుంచి చాలా ఇబ్బందిగా ఉంది. చదువుపై విరక్తి తెప్పించింది. ఎన్నోసార్లు చనిపోవాలని అనుకున్నాను. చదవలేక బతికి లాభంలేదని జీవితంపై విరక్తి చెంది ఆత్మ హత్య చేసుకుంటున్న' అంటూ భానుప్రసాద్ రాసిన సూసైడ్ లేఖ పోలీసులకు లభిం చింది. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థికి తల్లి, అక్క ఉన్నారు. అతని తండ్రి రాములు నాలుగేళ్ల కిందట బలవన్మరణానికి పాల్పడ్డాడు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కుమారుడి మృతదేహం చూసిన తల్లి రోదించిన తీరు అందరిని కలిచివేసింది. భానుప్రసాద్ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయంటూ కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. చదువులో మేటిగా ఉన్న భానుప్రసాద్ ఇలా ఎప్పటికీ చేయడంటూ వారు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



భానుప్రసాద్ (ఫైల్)

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత**

బాసర ట్రిపుల్‌ఐటికి చెందిన విద్యార్థి భానుప్రసాద్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న పలు విద్యార్థి సంఘాల నాయకులు నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఆందోళన నిర్వహించారు. దీంతో పోలీసులు వారిని అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడంతో నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వాస్తవాలను కప్పిపుచ్చి వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు చిత్రీకరిస్తున్నారని భానుప్రసాద్ కుటుంబసభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు.

# 18 నెలల్లో బిజెపి పీడ విరగడ

- దేశంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలి.. కెసిఆర్ పిఎం కావాలి
- తెలంగాణ పథకాలన్నీ దేశమంతా అమలు కావాలి
- వనపర్తి సభలో మంత్రి మల్లారెడ్డి ఆకాంక్ష

**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఇంకో యేడాదిన్నరలో బీజేపీ పీడ విరగడ అవుతుంది, అబద్దాలతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎనిమిదిన్నర ఏళ్లుగా దేశ ప్రజలను మోసం చేస్తుంది, దేశంలో బీజేపీ ప్రభుత్వం పోయి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు దేశం మొత్తం అమలవుతాయని రాష్ట్ర కార్మిక, ఉపాదిశాఖ మంత్రి సి.మల్లారెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో విద్యాశాఖ కు సంబందించిన పలు భవనాలు, కళాశాలల ప్రారంభోత్స వానికి రాష్ట్ర మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్, నిరంజన్ రెడ్డి లతో కలిసి హాజరైన మంత్రి మల్లారెడ్డి పెద్దగూడెం క్రాస్ రోడ్డు దగ్గర నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో 33 జిల్లాలు ఉండగా వనపర్తిలోనే అభివృద్ధి ముందున్నదని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను సాధించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం పోయి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ప్రధానమంత్రి గా కేసీఆర్ ఉంటే తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశ ప్రజలందరికి అందుతాయని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా 24 గంటల ఉచిత విద్యుత్, రూతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి వంటి పథకాలు అమలుకావడం లేదని బీజేపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతోనే ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కలాశాలను మంజూరు చేసారని అన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సీట్లు దొరకడం లేదని సీఎం ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజల అదృష్టమని ప్రతి నిమిషం ఆయన ప్రజల గురించే ఆలోచిస్తున్నాడని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాబోయే ప్రదాని కేసీఆర్ అన్న లక్ష్యంతోనే పని చేయాలని తెలంగాణ అభివృద్ధి దేశానికే ఆదర్శం కావాలని అన్నారు. వనపర్తి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధిని తను ఎంతగానో ఆశ్చపోయానని మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి మాల్లారెడ్డి

# రూ.4,706 కోట్లతో టిఎస్, ఎపిల అనుసంధానం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అనుసంధా నం చేస్తూ మరో జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకుగాను 4,706 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని అంచనా. దీనికి సంబంధించి సోమవారం కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ ఆమోదం తెలిపింది. తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నుండి ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు వరకూ 255 కిలోమీటర్ల మేర ఈ జాతీయ రహదారిని కేంద్రం నిర్మించనుంది. ఈ జాతీయ రహదారిని తెలంగాణలో 91 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 164 కిలోమీటర్ల మేర నిర్మించనుంది. మొత్తం ఏడు ప్యాకేజీల కింద ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టనుంది. ఇందుకుగాను వచ్చే 2023 ఫిబ్రవరి నెల తొలి వారంలో టెండర్ల ప్రక్రియను చేపట్టి ఏడాదిన్న కాలంలో పూర్తి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఇప్పటికే కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా టెండర్ల ప్రక్రియను చేపట్టింది. ఇప్పుడు నాలుగు లేన్ల రహదారి నిర్మాణాన్ని చేపట్టబోతోంది.

# రోజుకు 2.3 లక్షల టన్నుల బొగ్గు తీయాలి

## సింగరేణి సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** వార్షిక లక్ష్యాలను అధిగమించేందుకు రోజుకు 2.3 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు, 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయా లని సింగరేణి సిఎండి శ్రీధర్ సూచించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని చేరుకునేందుకు రానున్న రోజులు కీలకమన్నారు. ఈ ఏడాది వర్షాల కారణంగా ఉత్పత్తికి కొంత ఆటంకం కలిగిందని, గత నెల నుండి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో లక్ష్యాలను పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ నెలలో ఇప్పటి వరకూ సగటున 2.15 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగిందని పేర్కొన్నారు.



సిపిఐ మావోయిస్టుల సాయుధదళం దృశ్యం (ఫైల్)

# అడవిలో 'శిక్షణ'.. మైదానంలో 'రక్షణ'?

**హుస్నాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణ ప్రాంతంలో సిపిఐ మావో యిస్టు తయ ప్రతాపాన్ని మళ్లీ కొనసాగించేందుకు యుద్ధతంత్రం నడిపేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం.ఆ మేరకు మైదాన ప్రాంతాల్లోని యువతను సిపిఐ మావోయిస్టు దళాల్లోకి రిక్రూట్‌చేసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు అందిన సమా చారం. ఉత్తరతెలంగాణలోని అటవీ ప్రాంతంలో వీరికి సాయుధ శిక్షణతో పాటు రాజకీయతరతులను నిర్వహిస్తూ నిష్ణాఉతులుగా తయారు చేస్తున్నట్లు సమాచారం.అటవీ ప్రాంతంలో దళాల శిక్షణ నిర్వహిస్తూ వారిని బయటకు వారి వరో తెలియకుండా ఉండేలా వారిని మైదాన ప్రాంతంలో సురక్షితంగా జీననాన్ని సాగించేలా యుద్దనీతిని బోధిస్తున్నట్లు వినికిడి.ఈ నేపథ్యంలో వారిని అటవీ ప్రాంతంలో కొన్నాళ్ళు సాయుధ శిక్షణను ఇచ్చి తిరగి మైదాన ప్రాంతాల్లోకి పంపి రాజకీయ తరహా తరగతులలో పట్టు సాధించేలా చేస్తున్నట్లు తెలిసింది.ఇదిలా ఉండగా సిపిఐ మావోయిస్టుల శిక్షణ ఇలా నిర్వహిస్తున్న తరుణంలోనే ప్రజాప్రతిఘటన గ్రూపు సైతం మైదాన ప్రాంతాల్లో తమ పట్టుకోసం పాకులాడుతున్నట్లు సమాచారం.పార్లమెంటరీ విధానినిన విశ్వసించే పిపిజి గ్రూపు మరోవైపు సాయుధంగా కూడా తమ గ్రూపు ఇక్కడి మైదాన ప్రాంతాల్లో కార్యకలాపాలను సాగించేందుకు ఎత్తు గడలు వేస్తున్నట్లు అందిన ప్రాథమిక సమాచరం మేరకు తెలుస్తోంది.

# ఉస్మానియా వర్సిటీ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

## ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్‌కు ఔటా ప్రతినిధుల విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలోని అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(ఔటా) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌కి విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే పలుమార్లు యూనివర్సిటీ, ప్రభుత్వ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపిన ఔటా ప్రతినిధులు సోమవారం సీఎస్‌ని కలిశారు. సీఎస్‌ని కలిసిన వారిలో ఔటా ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ జి మల్లేశం, ఔటా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు ప్రొఫెసర్ సరస్వతమ్మ, కోశాధికారి డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి డాక్టర్ రాధాకృష్ణ, సీపీఎస్ సాధన సమితి నేతలు డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, ప్రొఫెసర్ మంగు, డాక్టర్ బి రవీందర్‌రెడ్డి ఉన్నారు. ఔటా ప్రతినిధులు సీఎస్‌తో అధ్యాపకుల సమస్యలపై చర్చించారు. ఎన్నో ఏళ్లుగా అధ్యాపకులు పెన్షన్ విషయమై ఆందోళనకు గురవుతున్నారని ఔటా ప్రతినిధులు సీఎస్‌కు వివరించారు. వెంటనే సీపీఎస్ విధానానిన అమలు చేయాలని కోరారు. సీఎస్ సానుకూలంగా స్పందించి ఈ అంశాలపై చర్యలు తీసుకోవాలని ఫైల్‌ను విద్యా శాఖ కార్యదర్శికి బదలీ చేశారని ఔటా నాయకులు తెలిపారు. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న అధ్యాపకుల వయోపరిమితిని యూజీసీ నిబంధనల మేరకు 65 ఏళ్లకు పెంచాలని సీఎస్‌ని కోరారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలు సహా అనేక రాష్ట్రాలు యూనివర్సిటీల్లో 65 ఏళ్ల వయోపరిమితిని అమలు చేస్తున్న విధానాన్ని సీఎస్ దృష్టికి తీసుకొచ్చారు. పాత సర్వీస్‌ను ఉద్యోగుల సర్వీస్‌తో కలిపేందుకు ఉన్న అడ్డంకులను తొలగించాలని ఔటా నాయకులు కోరారు. ప్రభుత్వంతో మాట్లాడి మయోపరిమితి, పాత సర్వీస్ విషయమై నిర్ణయం తీసుకుంటామని సీఎస్ హామీ ఇచ్చారని ఔటా ప్రతినిధులు తెలిపారు.

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్:** ప్రజల పక్షాన పోరాడేది ఒక్క ఎర్రజెండానే అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేవారు. ప్రజాసమస్యలు ఉన్నంతకాలం సీపీఎం ఉంటుందన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెల్దారు పల్లిలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల సమస్యల కోసం పోరాడి, సమస్యలు పరిష్కారమయ్యే వరకు కొట్లాడి సాధించేది సీపీఎం అని తెలిపారు. రాజకీయాలంటే డబ్బు, అధికారం, ఓట్లు, సీట్లు కాదన్నారు. ప్రజల పక్షాన న్యాయం కోసం నిలబడి అన్యాయం జరిగినపుడు ప్రశ్నించడమే కమ్యూనిస్టు సిద్ధాతమని అన్నారు. ఎర్రజెండా ప్రపంచ వ్యాప్తంగా భూమి ఉన్నంత వరకు ఉంటుందని తెలిపారు. వ్యవసాయం చేసే రైతుకు ఒక సంవత్సరం కలిసి రానంత మాత్రానా సాగు మానుకో లేదని, అలాగే సీపీఎంకి తాత్కాలికంగా ఒడిదుడుకులు వచ్చినా భవిష్యత్‌లో ప్రజలకు దిక్సూచి, ప్రత్యామ్నాయం ఎర్రజెండానే అని అన్నారు. కేరళ రాష్ట్రంలో ఆదర్శవంతమైన ప్రజా పాలన జరుగుతోందన్నారు. ధాన్యానికి అత్యంత మద్దతు రేటు ఇస్తుంది కేరళ ప్రభుత్వమే అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి, కరోనాను కట్టడి చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంతో కేరళ ప్రభుత్వం అగ్రభాగాన నిలిచిందని గుర్తుచేశారు. ఖమ్మం రూరల్ మండలం నుంచి ఈ నెల 29న ఖమ్మంలో జరగనున్న వ్యకాస బహిరంగ సభకు పది వేల మందికి తగ్గకుండా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కేరళ సీఎం పినరయి విజయన్ ఈ మహాసభలో పాల్గొంటారని, ఈ బహిరంగ సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తమ్మినేని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీశ్, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మామిళ్ల సంజీవరెడ్డి, వి వెంకటేశ్వరరావు, సర్పంచ్ సిద్దినేని కోటయ్య, పార్టీ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, నాయకులు పొన్నెకంటి సంగయ్య, తోట పెద్ద వెంకటరెడ్డి, పెరుమళ్లపల్లి మోహన్‌రావు, పెంట్యాల సుమతి, తమ్మినేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.






# పోలీస్ రిక్రూట్‌మెంట్ నిబంధనలు సవరించాలి

## లాంగ్‌జంప్‌ను 4మీటర్ల నుంచి 3.8కు తగ్గించాలి

## బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా ఉద్యోగ నియామక ప్రక్రియ తెలంగాణలోనే కఠినమైన నిబంధనలు అమలు చేస్తున్నారని బిఎస్పీరాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. అభ్యర్థుల సంఖ్యను తగ్గించాలనుకుంటే రాతపరీక్షల్లో వడపోయాలే తప్పా ..కఠినమైన ఫిజికల్ టెస్టులు నిర్వహించడం సరికాద న్నారు. ఈమేరకు సోమవారం బిఎస్పీరాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 'వ్యక్తిగతంగా నేను చాలా రిక్రూట్‌మెంట్‌లు చూశాను. దేశంలో ఎక్కడా లేనివిధంగా లాంగ్‌జంప్ పెట్టారు. అన్నిచోట్లా 3.8మీటర్లు ఉంటే రాష్ట్రంలో మాత్రం 4మీటర్లు ఉంది. నాలుగు మీటర్ల జంప్ అంటే ఎంతో శిక్షణ కావాలి. పైగా అన్ని రకాల పోలీసుల నియామకాలకు ఒకే దేహదారుఢ్య పరీక్ష నిర్వహిస్తున్నారు.' అని ప్రవీణ్‌కుమార్ అన్నారు.

సివిల్,ఏఆర్ పోలీసులతో సమానంగా మిగిలిన పోలీస్ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని, అభ్యర్థుల సంఖ్య తగ్గించుకోవాలనుకుంటే రాతపరీక్షల్లో వడపోయాలని సూచించారు.కేవలం కొంతమందికే పోలీసులు శిక్షణ ఇచ్చారని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అభ్యర్థులకు సరైన సదుపాయాలు లేవని ఆందోళన వ్యక్తంచేశారు. క్రీడా ప్రాంగణాల్లో గొర్రెలు, బర్రెలు తిరుగుతన్నాయని చెప్పారు. వెంటనే లాంగ్ జంప్ ప్రక్రియను 4మీటర్ల నుంచి 3.8మీటర్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు తమ బాధను వ్యక్తం చేస్తుంటే అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు వస్తున్నాయని రిక్రూట్‌మెంట్‌లు పెట్టడం, హడావిడిగా ప్రక్రియ పూర్తి చేయడం ఇందుకు కారణమన్నారు. ఎన్నికలకు, నియామకాలకు లింకు పెట్టవద్దని సూచించారు. ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. ఈసమావేశంలో బిఎస్పి అధికారప్రతినిధి దేశగోని సాంబశివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మెగాస్టార్ గ్రేస్‌ఫుల్ డ్యాన్స్...

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి క్రేజీ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య.. అభిమానులకు,ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. చిరంజీవి టీజర్, రవితేజ టీజర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బాస్ పార్టీ సాంగ్ 28 మిలియన్ల వ్యూస్‌ను క్రాస్ చేసి రీల్ మేకర్స్‌కు ఫేవరేట్‌గా మారింది. ఇపుడు సెకండ్ సింగిల్ 'నువ్వు శ్రీదేవి. నేను చిరంజీవి'. మేకర్స్ విడు దలచేశారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మెగాస్టార్ తన గ్రేస్‌ఫుల్ డ్యాన్స్‌లతో పాటను మరో స్థాయికి తీసుకెళ్లారు. చిరం జీవి స్టైలిష్‌గా ఉన్నారు. శ్రుతిహాసన్ రంగురంగుల చీరల్లో అద్భుతంగా ఉంది.. వారి జంట చూడముచ్చ టగా ఉంది.. మంచుతో కప్పబడిన లొకేషన్, మరో హైలెట్‌గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ యూరప్ లో పూర్తిచేసుకుని చిరంజీవి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.. వాల్తేరు వీరయ్య చిత్రం వచ్చే ఏడాది జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# అంచనాలకు మించి ఉంటుంది

## 'ధమాకా' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనిట్

మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ,. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 23న



ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. రవితేజ మాట్లాడుతూ, ఈచిత్రం కచ్చితంగా బాగుంటుందన్నారు. మీ టీం అంతా చాలా నమ్మకంగా ఉన్నామన్నారు.. నిర్మాతలు చాలా పాజిటివ్‌గా ఉంటారన్నారు. ఎక్కడా రాజీ పడకుండా చిత్రాలను నిర్మిస్తారని అన్నారు. ఈనెల 23న థియేటర్లలో కలుద్దాం అని అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, రవితేజగారు గొప్ప స్ఫూర్తి అన్నారు. మేం కూడ ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా జర్నీని స్టార్ట్‌చేశామన్నారు. మొదటిసారిగా సోలోగా లార్జ్ కమర్షియల్‌గా ధమాకా చేశామన్నారు. తెలుగమ్మాయి శ్రీలీల ఈ సినిమాలోచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. బీమ్స్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు. దర్శకుడు త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ, ఈచిత్రం అదిరిపోయేలా ఉంటుందన్నారు. డైలాగులు మామూలుగా ఉండవు అని అన్నారు. డబుల్ ఇంపాక్ట్‌గా ఉంటుందన్నారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకంతోఉన్నామన్నారు. కార్యక్రమంలో రచయిత ప్రసన్నకుమార్, దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు, వివేక్ కూచిభొట్ల, అభిషేక్ అగర్వాల్, బీమ్స్ సిసిరోలియో, ప్రముఖ దర్శకుడు మారుతి, సముద్రఖని, హైపర్ ఆది, దర్శకుడు శ్రీవాస్ తదితరులు మాట్లాడారు.

# 'మంచి చిత్రానికి దక్కిన విజయమిది'

ఇంద్రసేన, ఐశ్వర్యరాజ్ హీరోహీరోయిన్లుగా సీనియర్ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ , సోనియా అగర్వాల్, పృధ్వీరాజ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం శాసనసభ.. తాజాగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. సాబ్రో ప్రొడక్షన్స్ పతాకంపై తులసీరామ్ సాప్పని , షణ్ముగం సాప్పనిలు నిర్మించారు. వేణు మడికంటి దర్శకత్వం వహించారు. ఈసినిమా ప్రేక్షకుల ఆదరణ పొందటంతో యూనిట్ హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించింది.. సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, మంచి సినిమాను ప్రేక్షకులు



వదులకోరు తప్పకుండా ఆదరిస్తారని అన్నారు. ఇది నా దశాబ్దాల నట జీవితంలో చూసిన అనుభవం అన్నారు. ఈచిత్రానికి విడుదలైన మూడో రోజుకు 60 థియేటర్లు పెరిగాయంటే ఊరికే కాదు అన్నారు. సినిమా అందరికీ నచ్చితేనే థియేటర్స్ పెంచుతారన్నారు.. నారాయణస్వామి పాత్రలో నా నటనకు పేరొచ్చిందంటే దానికి మొదటి కారణం రచయిత, తర్వాత దర్శకుడు క్రెడిట్‌లో మూడోస్థానం నాది అని అన్నారు. కార్యక్రమంలో కథ, మాటలు అందించిన రాఘవేంద్రరెడ్డి, దర్శకుడు వేణు మడికంటి, నటుడు భూషణ్, హీరో ఇంద్రసేన, నటులు అనీష్ కురువిల్లా, అమిత్, దిల్‌రమేష్, సినిమాటోగ్రాఫర్ మురళి తదితరులు మాట్లాడారు.

# 'ఎర్ర గుడి' ప్రారంభం

1990ల్లో సామాజిక స్థాయి బేదాలు, పరువు హత్యలు ప్రేమికుల పాలిట శాపాలుగా నడస్తున్న కాలంలో కట్టు బాట్లకు,సంప్రదాయాలకు, ప్రేమ అతీతమైందని అమ్మవారే సాక్షిగా నిలిచి గెలిపించిన సరికొత్త ప్రేమ కథ ఇది.. అన్విత ఆర్ట్స్ వారి ఎర్రగుడి చిత్రం ప్రారంభోత్సవం సోమవారం అన్నపూర్ణ స్టూడి యోస్‌లో ప్రారంబ మైంది.. హీరో వెంకట్ కిరణ్, హీరోయిన్ శ్రీజిత ఘోష్‌లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ జర్నలిస్టు ప్రభు క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్ జెవిఆర్ కెమెరా స్విచ్చాన్‌చేశ్శారు.. సీనియర్ దర్శక ,నిర్మాత తమ్మా రెడ్డి భరద్వాజ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లా డింది.. దర్శకుడు సంజీవ్ మేగోటి మాటాడుతూ, ఈచిత్రం లవ్, సెంటిమెంటన, స్పిరిట్యూవల్ అంశాలతో ఉంటుందన్నారు. 1975 ప్రాంతంలో కథ మొదలై 1992తో పూర్తవుతుందన్నారు. గ్రామీణ నేపథ్యంలో అమ్మ వారి చుట్టూ అల్లుకున్న ప్రేమకథ అన్నారు. అందరి సహకారంతో ఈచిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తిచేస్తామన్నారు.. హీరో వెంకట్ కిరణ్ మాట్లాడుతూ,ఒక పవర్‌ఫుల్ స్టోరీలో హీరోగా చేసే అవకాశం కల్పించినందుకు మేకర్స్‌కు ధన్యవా దాలు అని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ శ్రీజిత ఘోష్, నటుడు సమ్మెట గాంధీ, నిర్మాణ సారధి ఘంటా శ్రీనివాసరావు, లైన్ ప్రొడ్యూసర్ ఆర్‌డి ఎస్, అతిథిగా విచ్చేసిన నిర్మాత జెవిఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గోరెంట శ్రావణి మాట్లాడారు.



# అమెరికాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు సన్నాహాలు

## నార్త్ అమెరికా సీమ ఆంధ్రా అసోసియేషన్ ఏర్పాట్లు

2023లో శతాబ్ది ఉత్సవాల సందర్భంగా లెజండరీ దివంగత నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్టాపన, ప్రారంభోత్సవం కోసం ఎన్‌జెలోని ఎడిసన్ సిటీలో ఒక ప్రధాన భూమి ని కేటాయించటానికి ఎడిసన్ సిటీ మేయర్ సమ్మతి తెలిపారని నార్త్ అమెరికన్ సీమ ఆంధ్రా అసోసియేషన్ పేర్కొంది. ఇటీవల ఎడిసన్ నగరం ఒక నిర్దేశిత ప్రాంతంలో ప్రపంచ నాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేయటానికి చొరవచూపింది.. మెజారిటీ తెలుగువారు తమ యుఎస్ ప్రయాణాన్ని సిటీ ఆఫ్ ఎడిసన్ నుంచి ప్రారంభించారు. న్యూయారన్క నగరంలో చాలా మంది తెలుగువారి పనికి అతిథ్యం ఇస్తున్నారు.. లెజెండరీ ఎన్టీఆర్‌కు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ తమ హృదయంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారు. భారతీయ చలనచిత్రంలో ప్రముఖ నిర్మాత, వ్యవస్థాపకుడు టిజి విశ్వప్రసాద్ శతాబ్ది ఉత్సవాల సందర్భంలో భాగంగా న్యూజెర్సీలోని ఎడిసనన సిటీలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రతి పాదనను తీసుకున్నారు.. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ గొప్ప ఆలోచన యునైటెడ్ స్టేట్స్‌లోని మిలియన్ల మంది తెలుగు అభిమా నులను ప్రేరేపించింది. వారు ఈ గొప్ప ఆలో చనకు తమ మద్దతు అందించారు.. ఎడిసన్ మేయర్ సామ్ జోషి ప్రతిపాదనను సమీక్షించిన తర్వాత అంగీకరించారు విగ్రహాన్ని స్థాపించ టానికి నగరంలో సరైన స్థలం కోసం వెతక మని ఆయన తన బృందాన్నిన ఆదేశించారు.. మేయర్ సామ్ జోషి ఎడిసన్ నగరంలో భారత దేశానికి చెందిన మొదటి మేయర్.. ఎన్‌జె గవర్నర్ ఫిల్ మర్ఫీచే నియమింపబడిన సాకేత చదలవాడ, కమీషనర్ -న్యూజెర్సీ స్టేట్ ఆసి యన్ అమెరికన్ మరియు పసి ఫిక్ ద్వీప వాసుల కమిషన్, మరియు ఎడిసన్ న్యూజెర్సీ నగరానికి చెందిన సాంస్కృతిక ,కళా కమిటీ సభ్యుడు ఉజ్వల్ కుమార్ కస్తాల, మేయర్‌తో కలిసి భూమి గుర్తింపును అమలు చేయటానికి కృషిచేస్తున్నారు.. ఈ విగ్రహానికి అనుమతులు సానుకూలంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నార్త్ అమెరికన్ సీమ ఆంధ్రా అసోసియేషన్ ద్వారా నిధులు సమకూర్చటంతో పాటు నిర్వహించనుంది.. ఎడిసన్ నివాసితులు సహా యునైటెడ్ స్టేట్స్‌లోని అనేక మంది నివాసితులు ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు.





ఇందులో శ్రీ అట్లూరి, స్వాతి అట్లూరి, నాసా, తానా సంస్థ ముఖ్యంగా అంజియ చౌదరి తానా అధ్యక్షుడు, మరియు రవి పొట్లూరి తానా 2023 కన్వెన్షన్ చైర్‌కు చెందిన పలువురు వాలంటీర్లు ఉన్నారు. ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహసిఉత్తున్నారు. ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ముందుండి యుఎస్ఎ లోని లెజెండ్ ఎన్టీఆర్ విగ్రహం ద్వారా తెలుగు సినిమా వైభవాన్ని చాటిచెప్పే ప్రయత్నంచేస్తున్నారు.




న్యూ ఫొటోలుక్
అనన్య నాగళ్ల

# 50 ఏళ్లు నిండిన వాశిరాజు 'కాలం మారింది'


మనుషులందరూ ఒకటే. కులమత బేధాలు లేని సమాజమే ఆదర్శంగా 1972లో సీనియర్ జర్నలిస్టు , జాతీయ అవార్డుల గ్రహీత వాశిరాజు ప్రకాశం నిర్మించి అత్యంత విజయవంతంగా అదే ఏడాది డిసెంబర్ మాసంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల చేసిన చిత్రం 'కాలం మారింది'.. ఈచిత్రం 50 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నేటికీ ఈచిత్రం ప్రజాదరణ పొందటం తనకు ఆనందకరమని నిర్మాత తెలిపారు. ఈ కథాంశాన్ని ఆ రోజుల్లో చాలా మంది అగ్రశ్రేణి హీరోలు నిరుత్సాహ పరిచినా,, తాను సమాజ శ్రేయస్సుగా, మానవతా పరి మళమే లక్ష్యంగా నిర్మించినట్టు నిర్మాత వాశిరాజు ప్రకాశం తెలిపారు. ఆబాల గోపాలానికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.. 50 సంవత్సరాల క్రితమే కాలం మారింది.. నిర్మాణంలో చక్కని ప్రోత్సాహం అందించిన దర్శకుడు విశ్వనాథ్‌గారికి హీరో, హీరోయిన్లు శోభన్‌బాబు, శారద తదితర తారాగణానికి నిర్మాత తెలియజేస్తూ.. ఈచిత్రం అపుడే చెన్నై అశోక హోటల్‌లో వైభవంగా ప్రసిద్ధ తమిళ హీరోలు శివాజీ గణేశన్ అధ్యక్షుడిగా శత దినోత్సవం జరుపుకున్న వేడుకను జ్ఞాపకం చేశారు.. ఆర్థికంగా విజయం అందించిన కాలం మారిది 1974 ఆగస్టు 25న రవీంద్ర భారతిలో అలనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతులమీదుగా మూడు నంది పురస్కారాలు అందుకోవటం సినీ చరిత్రలో ఒక వెలుగుదీపం అన్నారు. ఈ 50 సంవత్సరాల విజయోత్సవాన్ని ఈ జనవరి మాసంలో హైదరాబాద్ కేంద్రంగా రవీంద్రభారతి ప్రధాన కళామండపంలో అతిరథ మహారథుల సమక్షంలో నిర్వహించే సన్నాహాలు చేస్తున్నామన్నారు.. దళిత సంక్షేమ సందేశాన్ని ఒక మాధ్యమంగా అందిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రధానమైన ఆత్మీయ అతిథిగా ఆహ్వానించి నట్టు తెలిపారు. ఈ దళిత సంక్షేమ ఉద్యమానికి వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారని మంత్రి మహమ్మద్ ఆలీ, కొప్పుల ఈశ్వర్‌లకు నిర్మాత కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు పూజ్యబాపూజీకి ఈచిత్రం అంకితం చేశామని అన్నారు.



# ఎన్నికల డేట్ ప్రకటించకుండా తెలుగు నిర్మాతల మండలి కాలయాపన

-ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ మోహన్ గౌడ్.. - హైదరాబాద్ తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆవరణలో నిర్మాతలు ధర్నా

నాలుగేళ్లుగా కౌన్సిల్‌లో ఉన్న సభ్యులందరికీ జమ ఖర్చులు తెలియజేయకుండా, అలాగే రెండేళ్లకోసారి పెట్టాల్సిన తెలుగు నిర్మాతల మండలి ఎలక్షన్స్ నాలుగు సంవత్సరాలైనా కూడ నిర్వహించకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని కౌన్సిల్‌లోని కొందరు నిర్మాతలు (సభ్యులు) ఫిల్మ్ ఛాంబర్ ఆవరణలో సోమవారం రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ దీక్షలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ మోహన్ గౌడ్, రామకృష్ణ గౌడ్, గురురాజ్, యలమంచిలి రవిచందర్, రవీంద్ర గోపాల్, మిత్తాన ఈశ్వర్, డివి గోపాల్‌రావు, బాసూరి నాగరాజు, సి.వీరారెడ్డి, వరప్రసాద్‌లతో అనేక మంది నిర్మాతలు ఈ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాటాడారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ మోహన్ గౌడ్ మాట్లాడుతూ, 1998లో కౌన్సిల్ పుట్టిందన్నారు. అప్పటి నుంచి కూడ సిస్టమేటిక్‌గా రన్ అయ్యిందన్నారు. అయితే కౌన్సిల్‌లోని ఒక వ్యక్తి ప్రవేశించినప్పటి నుంచి సిస్టం గాడితప్పిందన్నారు. నేనే రాజపును, నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది అమలు చేయాల్సిందే. అనే విధానం మొదలైందన్నారు. కౌన్సిల్ బైలా ప్రకారం ఏడాదికి ఒకసారి మెంబర్స్‌కు లెక్కలు సబిమిట్ చేయాలన్నారు. ప్రస్తుతం మాకు లెక్కలు చెప్పి మాకు నాలుగు సంవత్సరాలు అయ్యిందన్నారు. అలాగే ప్రతినెలా ఈసి మీటింగ్ ఉండాలన్నారు. ఇప్పటికే మేం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల ఆరు నెలలు అయినా కూడ 10 మీటింగ్‌లు కూడ పెట్టలేదన్నారు.. వారి ఇష్టానుసారంగా ఇష్టం వచ్చినట్టు చేస్తాం అనేటటువంటి తీరు వ్యవస్థకు మంచిది కాదన్నారు.. అందుకనే దీన్ని మేం వ్యతిరేకిస్తున్నామన్నారు.. ఎలక్షన్ జరపాలని మేం అధ్యక్షుడు కల్యాణ్ గారికి ఈ విషయం తెలియజేస్తే వారు జనరల్ బాడీ మీటింగ్ పెట్టారన్నారు.. వారు మాతో 15 రోజుల్లో ఎలక్షన్ స్టార్ట్‌చేస్తామని చెప్పారని, అయితే వారు చెప్పిన తర్వాత మూడు నెలలైనా కూడ ఇప్పటికీ ఎలక్షన్ ప్రాసెస్ స్టార్ట్‌చేయలేదన్నారు. డేట్ ఫిక్స్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. నిర్మా తలకు ఒక ప్రధానమైన సమస్య డిజిటల్ ప్రొవైడర్స్.సింగిల్ స్క్రీన్స్‌ల్లో ఇప్పటికే ఏషియన్ చార్జెస్ బలవంతంగా వసూలుచేస్తూ నిర్మా తలను డిస్ట్రిబ్యూటర్స్ ఇబ్బంది పడుతున్నా రన్నారు. చాలా మల్టిపుల్ థియేటర్లలో ఓనర్లకు సర్వర్లు ఉన్నప్పటికీ నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు నుంచి విపిఎస్ చార్జీలు వసూల పేరుతో దారుణమైన దోపడీ చేస్తున్నారన్నారు. థియేటర్స్ గుత్తాధిపత్యం ఒకవైపు, డిజిటల్ ప్రొవైడర్స్ గుత్తాధిపత్యం మరోవైపుతో మమ్మల్ని దోచుకుంటున్నారన్నారు. ఈ విధానాన్ని మార్చుకుని ఇండస్ట్రీ అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని తాము కోరుకుంటున్నా మన్నారు. కార్యక్రమంలో నిర్మాత యలమంచిలి రవిచందర్ తదితరులు మాట్లాడారు.




# టిటిడి బోర్డు సభ్యునిగా 'దాసరి' ప్రమాణస్వీకారం

టిటిడి ధర్మకర్తల మండలి సభ్యుని గా ప్రముఖ నిర్మాత దాసరి కిరణ్ కుమార్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయం లోని బంగారు వాకిలి చెంత ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు.. అనంతరం దాసరి కిరణ్‌కుమార్ స్వామి వారిని దర్శించుకన్నారు. తదుపరిరంగనాయకుల కల్యాణ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు , చిత్రపటాన్ని దాసరి కిరణ్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో బోర్డు సెల్ డిప్యూటీ ఇఒ కస్తూరిబాయి, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బోర్డు సభ్యుడు దాసరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి సేవ కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు బోర్డు సభ్యుడిగా సేవచేసుకునే భాగ్యం కల్పించినందుకు ఆయనకు పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. 15ఏళ్లుగా సిఎంగారితో ప్రయాణం చేస్తున్నానని, నా విధేయతను గుర్తించి స్వామి వారి సేవ చేసుకునే అదృష్టం కల్గించిన సిఎం జగన్ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని అన్నారు. మచిలీపట్నం ఎంపి బాలశౌరి, టిటిడి బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇవో ధర్మారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.



# మిసెస్ వరల్డ్‌గా కశ్మీరీ మహిళ




మిసెస్ వరల్డ్ కిరీటం మని దేశాన్ని వరించి 21 ఏళ్లైంది. తర్వాత అది అందని ద్రాక్షగానే మిగిలింది. సర్గమ్ కౌశల్ ఆ నిరీక్షణకు తెరదించింది.

దాదాపు నాలుగు దశాబ్దాల చరిత్ర 'మిసెస్ వరల్డ్' పోటీలది. ఇప్పటివరకూ దేశానికి ఆ కిరీటాన్ని తీసుకొచ్చింది అదీ 21 ఏళ్ల క్రితం. ఈ ఏడాది 'మిసెస్ ఇండియా వరల్డ్'గా నిలిచిన తర్వాత 32 ఏళ్ల సర్గమ్ 'మిసెస్ వరల్డ్' కిరీటాన్ని దేశానికి తేవడమే తన లక్ష్యమంది. అన్నట్టుగానే సాధించింది జమ్మూ అమ్మాయి. భర్త ఆది కౌశల్ భారత నౌకాదళ అధికారి. ఆయన వృత్తిరీత్యా విశాఖపట్నంలో ఉంటున్నారు. ఇంగ్లీష్ లిటరేచర్‌లో పిజి పూర్తి చేసిన ఈమె టీచర్‌గానూ పనిచేసింది. క్యాన్సర్ బాధిత పిల్లల కోసం సేవా సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ఈమెకు అందాల పోటీలపై ఆసక్తి ఎక్కువ. పెళ్లయ్యాక ప్రయత్నించే స్వేచ్ఛ కలిగింది. అలా ఈ ఏడాది ప్రారంభంలో మిసెస్ ఇండియా వరల్డ్ గెలిచి ప్రపంచ వేదికపై పోటీ పడే అర్హత సాధించింది. అమెరికాలోని వెస్ట్‌గేట్ లాస్ వెగాస్ రిసార్ట్ కాసినోలో పోటీ. 63 దేశాలకు చెందిన సౌందర్యరాశులు పాల్గొంటే వారందరినీ వెనక్కి నెట్టి మన సర్గమ్ కిరీటాన్ని దక్కించుకుంది. పాలినేసియా, కెనడా దేశాల భామలు రెండు, మూడు స్థానాల్లో నిలిచారు.

'ఏళ్ల నిరీక్షణ తర్వాత కిరీటం దక్కించుకున్నాం. చాలా ఆనందంగా ఉంది' అని తన సంబరాన్ని వ్యక్తం చేస్తోంది. గర్వించదగ్గ విషయమే మరి! 1988లో దీనిని 'మిసెస్ వరల్డ్'గా మార్చారు. ఈ పోటీల్లో 80 దేశాల వారు పాల్గొన్నారు. ఆమెరికా మహిళలు ఎక్కువసార్లు కిరీటాన్ని అందుకున్నారు. ఇండియాకు చెందిన నటి, మోడల్ డాక్టర్ అదితీ గోవిత్రీకర్ 2001లో తొలిసారి ఈ పోటీల్లో విజేతగా నిలవగా, 21 ఏళ్ల తర్వాత ఇప్పుడు కశ్మీరీ మహిళ కౌశల్ సర్గమ్ మిసెస్ వరల్డ్ కిరీటాన్ని అందుకున్నారు. ❏



మనం ఏం చేస్తున్నాం.. ఏం చేయాలి'.. అన్న స్పష్టత పెట్టుకున్న లక్ష్యం ఎంత కష్టమైనా సాధించొచ్చు. 22 ఏళ్లకు కంపెనీలో డైరెక్టరుగా అడుగుపెట్టా. 2006లో సిఇఒగా బాధ్యతలు తీసుకున్నా. ఈ మధ్యకాలంలో చేసిన ప్రయోగాల కంటే నేర్చుకున్న పాఠాలే ఎక్కువ. నాన్న చేతి నుంచి

# అభద్రతతో అడుగులేయొద్దు..

నేను సంస్థ పగ్గాలు అందుకునే సమయానికి సంస్థ 600 కోట్ల టర్నోవర్‌ని సాధించింది. మూలాన్ని మరిచిపోకుండానే, మారుతోన్న అవసరాలను గుర్తించాలనేది నా తత్వం. ఆ దిశగానే అడుగులేశా. అప్పటికే మార్కెట్లో దూసుకుపోతున్న ఇతర శీతలపానీయాల బ్రాండ్ల పోటీని తట్టుకోవడం అంత సులేవంకాదు.కానీ నేనెప్పుడూ రాజీ పడలేదు. ఉత్పత్తి ఎలాంటిదైనా సరే.. వినియోగదారులు సంతృప్తి చెందితేనే సంస్థ నిలదొక్కుకుంటుందన్న సూత్రాన్ని నమ్మి ముందడుగు వేశా. దాని ఫలితమే ఆపీ, ఫ్రూటీ, ఫిజ్, బెయిలే, ఫ్రియో, ఢిషుమ్ వంటివన్నీ, పదివేల కోట్ల టరోనవర్‌కి చేరువలో ఉన్నాం ఇప్పుడు. నిజానికి వ్యాపార రంగంలో రాణించడం అంత సులువేంకాదు. పురుషాధిక్య ప్రపంచంలో నిలబడాలంటే మగవారికంటే రెండింతలు ఎక్కువ కష్టపడాలి. అయినా సరే, మహిళలెప్పుడూ తమ శక్తిని తక్కువ అంచనా వేసుకోకూడదు. నేనెప్పుడే అలా చేయను. అందుకే అభద్రతతో ఎప్పుడూ ఏ పనీ చేయలేదు. ❏

# 5వ పాశురం

మాయనై మన్ను వడమదురై మైన్దనై
త్తూయ పెరునీర్ యమునై త్తుఱైవన్నై
ఆయర్ కులత్తినిల్ తోన్ఱుమ్ మణివిళక్కై
తాయై క్కుడల్ విళక్కమ్ శెయ్ద
దామోదరనై,
తూయోమాయ్ వన్దునామ్ తూమలర్
తూవిత్తొళుదు
వాయినాల్ పాడి మనత్తినాల్ శిన్దిక్క

## తిరుప్పావై



పోయ పిళైయుమ్ పుకుదరువా నిన్ఱనవుమ్
తీయినిల్ తూశాగుమ్ శెప్పేలో రెమ్బావాయ్॥

5వపాట

గొల్ల గోవులు వచ్చు, ఆ లింగనమునిచ్చు
యమునపై విహారించు,
వేణుమాధవుని
దాసులపై దయజూపు దామోదరుని
మాత కొంగున మణిదీపమైనవాని
మధుర నగరికి రాజై వెలుగు వాని
మంచి మనసుతో వచ్చి, మంచి పుష్పాలు తెచ్చి
తనువు వాక్కును కలిపి మదిలోన హరిని నిలిపి
పరమ పురుషుని పదములు
పాడుచుండ
పూర్వజన్మల మన పాప పట్టికంత
నిప్పు ముట్టిన పత్తివలె గప్పునారు. -

**భావం:** మధుర ప్రజలు భగవంతుని సదా సేవించువారు. మంచి స్వచ్ఛమైన నీటితో నిండుగ ప్రవహిస్తున్న యమునా నది ఒడ్డున ఉండువాడు, ఆశ్చర్యము గొలుపువాడు, యశోదాదేవి ఒడిలో పెరిగిన, మణిదీపము వంటివాడైన దామోదరుడు, పరిశుభ్రంగా తయారై పుష్పములు అర్పించుదాం. సేవించుదాం. నోరారపాడుదాం, మనసారా ధ్యానం చేద్దాం. అగ్నిచే కాల్చబడిన దూదివలె గతజన్మలో చేసిన పాపములు వచ్చే జన్మలో చేయు పాపములు నశిస్తాయి. అందుకే ఆ దైవమును కీర్తించుదాం.

**ఫలం:** పాప ప్రక్షాళన కొరకు ❏

# రోగనిరోధకతకు వరం..

యాపిల్‌లో యాంటీఆక్సిడెంట్లు పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండులో దాదాపుగా 7500 రకాలున్నాయట. దీనవల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..



యాపిల్ మాంస కృత్తులు, పిండి పదార్థాలు, పీచు ఉంటాయి. కొవ్వులు, సోడియం అస్సలుండవు. పొటాషియం, నియాసిన్, ఫోలేట్స్, థయామిన్ ఖనిజాలతోపాటు విటమిన్లు ఎ,సి,ఇ,కె ఉంటాయి. దీంట్లోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌ను నిరోధిస్తాయి. సహజ చక్కెరలు (గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్) తక్షణ శక్తిని అందిస్తాయి. అందుకే ఆకలిగా అనిపించినప్పుడు ఓ యాపిల్ తింటే సరి. ఎర్రటి పండులో ఇనుము ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచి రక్తహీనత రానీయదు. ఎర్ర రక్త కణాల సంఖ్యను నియంత్రించడంతోపాటు శరీరంలోని అవయవాలకు ప్రాణవాయువు సరిగ్గా అందేలా చూస్తుంది. ఈ పండులో రోగనిరోధకతను పెంచే విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. అలాగే ప్రొటీన్లు కూడా. ఇవి శక్తిని పెంచి శరీరం రోగాల బారిన పడకుండా కాపాడతాయి. దీంట్లో పీచు ఎక్కువని తెలుసు కదా. దీన్ని రోజూ తీసుకుంటే మలబద్ధకం సమస్య ఉండదు. అంతేకాదు శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ సమస్యలూ తగ్గు ముఖం పడతాయి. విటమిన్-ఎ కంటి చూపు మెరుగ్గా ఉండేలా చేస్తుంది. అతేకాదు దీన్ని తింటే బరువు నియంత్రణలో ఉంటుంది. ❏

# శిరోజాలకు దివ్యౌషధం..

జింక్, సల్ఫర్, ఫోలిక్‌యాసిడ్, బి విటమిన్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉండే ఉల్లిరసంతో ఒత్తైన జుట్టు సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.



**అల్లం కలిపితే..** రెండు పెద్ద ఉల్లిపాయలను తరిగి మిక్సీ పట్టి ఉల్లిరసాన్ని సిద్ధం చేసుకోవాలి. అల్లం రసాన్ని విడిగా తీయాలి. ఈ రెంటినీ సమపాళ్లలో కలిపి, మూడుకు రాసి మర్దనా చేయాలి. గంట ఆరనిచ్చి రాసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేసి, కండిషనర్ అప్లై చేయాలి. వారానికి 2,3 సార్లు ఇలా చేస్తే ఉల్లిలోని పోషకాలు జుట్టును ఆరోగ్యంగా మెరిసేలా చేస్తే, అల్లం రసం కుదుళ్లను రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. చుండ్రూ దూరమవుతుంది.

**పెరుగుతో..** 6 చెంచాల ఉల్లి రసానికి రెండు చెంచాల పెరుగు కలిపి మాడు నుంచి శిరోజాల చివర్ల వరకు రాసి 40 నిమిషాలు ఆరనిచ్చి తలస్నానం చేయాలి. వారానికొకసారి ఇలా చేస్తే చుండ్రు వంటి సమస్యలను దూరమవుతాయి. మంచి కండిషనర్‌గానూ పనిచేసి శిరోజాలను మృదువుగా ఉంచుతుంది. పిహెచ్ స్థాయులను సమన్వయం చేస్తుంది. సెబమ్ స్థాయిని నియంత్రించి మాడును ఆరోగ్యంగా మారుస్తుంది.

**ఆముదం కలిపి..** నాలుగైదు చెంచాల ఉల్లి రసానికి రెండు చెంచాల ఆముదాన్ని కలిపి మాడుకు మృదువుగా రాసి మర్దనా చేయాలి. రెండు గంటల తర్వాత షాంపూతో తలస్నానం చేస్తే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. ఇందులోని రిసినోలిక్ యాసిడ్, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ సహా ఉల్లిలోని పోషకాలు మాడుపై రక్తప్రసరణ ను మెరుగు పరు స్తామయి. పిహెచ్ స్థాయులను



సమన్వయం చేస్తాయి. శిరోజాల ఒత్తుగా పెరుగుతుంది.

**గుడ్డుతో..** ఒక గుడ్డును గిన్నెలో కొట్టి, నాలుగైదు చెంచా ఉల్లి రసం, 3 చుక్కల టీ-ట్రీ లేదా లావెండర్ ఎస్సెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి అరగంటాగి తల స్నానం చేయాలి. ఈ లేపనంతో జుట్టుకు పోషకాలు అందు తాయి. శిరోజాల వేర్లను బలంగా ఉంచి రాలడాన్ని అరికడతాయి. మృదువుగా, మెరిసే శిరోజాలు సొంత మవు తాయి. ❏


# ఎత్తు పెరగడానికో ఆసనం



చెట్టును పోలిన ఆసనం కనుక దీన్ని 'వృక్షాసనం' అన్నారు. రెండు కాళ్లూ దగ్గర పెట్టుకుని నిలబడాలి. మెల్లగా కుడికాలును పైకి లేపి కుడి పాదాన్ని ఎడమ తొడ మీద ఆనించి అరికాలితో కొద్ది నొక్కితున్నట్లుగా ఉంచి ఒక్క కాలిమీద నిలబడాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ రెండు చేతులనూ భుజాల మీదుగా తల పైకి తిన్నగా తీసికెళ్లి నమస్కార ముత్రలో ఉంచాలి. చూపును ముక్కు అంచు మీద కేంద్రీకరించాలి. ఈ ఆసనంలో ఉండగలిగినంత సేపు ఉండాలి. మెల్లగా చేతులను, కాలును కిందికి దింపి సేద తీరాలి. ఇలాగే రెండో కాలితో చేయాలి. రెండు కాళ్లతో కలిపి రోజూ ఐదు నిమిషాలు చేస్తే సత్ఫలితం ఉంటుంది.

**ఎన్నో ప్రయోజనాలు..** ఇది బ్యాలెన్సింగ్ ఆసనం కనుక మనల్ని మనం నియంత్రించుకోగలుగుతాం. క్రమం తప్పకుండా చేయడం వల్ల మోకాళ్ల నొప్పులు తగ్గుతాయి. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతూయి. పని మీద ధ్యాస నిలిపి అనుకున్నది సాధించగలుగుతారు. పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల బాగుంటుంది. ❏

# పనీర్ గ్రేవీ



**కావలసినవి**

పనీర్-రెండొందల గ్రా.
ఉల్లిపాయలు, టమాటాలు-నాలుగు
చొప్పున అల్లం, వెల్లుల్లి ముద్ద
-చెంచావేరుశనగలు-మూడు
చెంచాలు(వేయించి పొడిచేయాలి)
పచ్చిమిర్చి ముక్కలు-చెంచాజీలకర్ర,
ధనియాలపొడి-చెంచా
చొప్పునకొబ్బరిపాలు-కప్పు
ఉప్పు, కారం-రుచికి
తగినంతపసుపు-చిటికెడునూనె-మూడు
చెంచాలుకొత్తిమీర తరుగు-కొద్దిగా

**తయారుచేసే విధానం:** రెండు ఉల్లిపాయల్ని తరిగి మిక్సీలో మెత్తగా చేయాలి. మిగతా రెండింటినీ సన్నగా తరగాలి. టమాటాలను కడిగి ప్యూరీ తయారుచేయాలి. ఇప్పుడు మందపాటి అడుగున్న పాత్రలో నీళ్ల పోసి పొయ్యిమీద పెట్టాలి. అందులో ఉప్పు, పనీర్‌ముక్కలు వేసి ఉడికించాలి. చల్లారాక నీళ్ల వంపి పక్కనపెట్టాలి. బాణలిలో నూనె వేడిచేసి జీలకర్ర ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. ఆ తరువాత ఉల్లిపాయ, అల్లంవెల్లుల్లి మిశ్రమం చేర్చాలి. రెండు నిమిషాలయ్యాక టమాట గుజ్జు కలపాలి. నూనె పైకి తేలాక ధనియాలపొడి, శనగపొడి, కొబ్బరిపాలు, పచ్చిమిర్చి ముక్కలు, అరకప్పు నీళ్ల వేసి మూతపెట్టాలి. గ్రేవీ తయారయ్యాక ఉడికించిన పనీర్ ముక్కలు వేయాలి. ఐదునిమషాలయ్యాక కొత్తిమీర చల్లి దించేస్తే సరిపోతుంది. ❏

## చెలి చిట్కా

కేకు ఇష్టమైనా గుడ్డువాసన పడదు కొందరికి. అటువంటివారు ఏం చేయా లంటే.. కేకు మిశ్రమానికి రెండు చెంచాల నిమ్మ రసం చేర్చితే చాలు. గుడ్డు వాసన రాదు.



# చిట్టి మెదళ్లకు రచనే వ్యాయామం !

ఆలోచనలకు అక్షర రూపమిచ్చే అలవాటును పిల్లల్లో ప్రోత్సహించాలంటున్నారు నిపుణులు. ఇది వారిలోని సృజనాత్మకత, భావవ్యక్తీకరణ నైపుణ్యాలను బయటకు తెస్తుందని చెబుతున్నారు.

స్కూల్, మైదానం, ఇల్లు.. ఇలా ప్రతి చోటా చిన్న మెదళ్లలో ఎన్నో ఆలోచనలు వస్తుంటాయి. రోజూవారీ అనుభవాలు వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. బోల్డన్ని ఆలోచనలతో ఆ చిట్టి మెదడు నిండిపోతుంది. అవన్నీ పుస్తకంలో పొందుపరిచే అలవాటుంటే, ఎప్పటికప్పుడు మెదడు కొత్తవాటిని స్వాగతిస్తుంది. అందుకే వాటికి అక్షర రూపమివ్వండం చిన్నప్పటి నుంచే నేర్పాలి. అప్పుడే ప్రతి విషయాన్నీ లోతుగా పరిశీలించడం నేర్చుకుంటారు. చదువు పాఠాలు నేర్పితే, రచన వారికి తమ భావాలను స్వేచ్ఛగా బయటకు చెప్పడం అలవరుస్తుంది. ఈ అలవాటు కొత్త మార్గాలవైపు నడిపిస్తుంది.



**ప్రారంభంలో..** రంగురంగుల కాగితాలిచ్చి వాటిపై వారికి నచ్చినదేదైనా రాయమనాలి. ఆకర్షణీయమైన అట్టతో చిన్న పుస్తకమిచ్చి మనసుకు నచ్చిన అంశాలకు అక్షరరూపం ఇవ్వమనాలి. బాధ కలిగించిన సందర్భాలు, సంతోషాన్ని అందించినవీ.. ఇలా అన్నింటికీ అక్షర రూపమివ్వడం అలవాటు చేయాలి. అంతే కాదు.. తనకు తోచిన పద్ధతిలో సృజనాత్మకంగా చిన్న కథలను రాయమనాలి. తన గదిలో ఒక చోటును తనకు నచ్చినట్టు ప్రత్యేకంగా తీర్చిద్దాలి. అక్కడ చిన్నారి ప్రశాంతంగా కాసేపు గడిపేలా అలవాటు చేయాలి.

**నైపుణ్యాలు..** వారు భావోద్వేగాలను అణచుకోకుండా అక్షర రూపం ఇవ్వాలి. లేదంటే పిల్లల్లో కలిగే ప్రతికూల ఆలోచనలు బయటపడలేక, మానసిక ఎదుగుదలకు ప్రతిబంధకాల వుతాయి. వారిని వారు అర్థం చేసుకోవడానికీ రచన మంచి మార్గం. మనసును కాగితంపై పెట్టినప్పుడు శారీరక, మానసిక ప్రయోజనాలెన్నో ఉంటాయి. ప్రతి ఆలోచననూ రాసిన తర్వాత మనసంతా ఉల్లాసంగా మారుతుంది. ఆత్మగౌరవం మొదలవుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. దీంతో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. రాయడం వల్ల ఇతరులతో నడుచుకొనే విధానం, తమ గురించి తాము స్పష్టంగా చెప్పగలగడం, సమస్యకు పరిష్కారాన్ని వెతకడం, ఆలోచనల్లో స్పష్టత వంటి నైపుణ్యాలు అలవడతాయి. వైఫల్యాల నుంచి పాఠాలను నేర్చుకోవడంలో అవగాహన పెరుగుతుంది. వారానికొకసారి మీరూ ప్రశాంతంగా కూర్చుని తను రాసినవన్నీ విని లోటుపాట్లను చర్చించాలి. బాగున్నవి ప్రశంసించాలి. దీని వల్ల మీ అనుబంధమూ మరింత చిక్కబడుతుంది. ❏

16 చుక్కలు 4 వరకు
4 చుక్కలు వరకు
అటు ఇటు
చుక్కలు వదిలి





జి. పద్మావతి
విశాఖపట్నం

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం. కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.



మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# రెండో టెస్ట్: టీమిండియాకు భారీషాక్

## గాయంనుంచి కోలుకోని కెప్టెన్ రోహిత్



**ఢాకా:** బంగ్లాదేశ్‌తో జరిగే రెండోటెస్టులో టీమిండియాకు భారీ షాక్ తగిలింది. గాయంతో ఒక స్టార్‌ప్లేయర్ ఔట్ అయ్యాడు. ఈనెల 22నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానునది. ఆ తర్వాత వచ్చే ఏడాది ఫిబ్రవరి మార్చినెలల్లో స్వదేశంలో ఆస్ట్రేలియాతో నాలుగు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్ ఆడాలి. బొటనవేలి గాయంతో తొలిటెస్టుకు దూరం అయిన రోహిత్‌శర్మ రెండో టెస్టుకు కూడా రావడంలేదని సమాచారం. రోహిత్ పూర్తిస్థాయిలో కోలుకోలేదని అందుకే రెండోటెస్టులో రోహిత్‌ను ఆడించకూడదనే ఉద్దేశంతో బిసిసిఐ ఉన్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలో ఫీల్డింగ్‌చేస్తూ రోహిత్ గాయపడ్డాడు. బొటనవేలికి తీవ్ర గాయం కావడంతో వెంటనే ఆసుపత్రికి వెళ్లి స్కాన్‌కూడా చేయించాడు.


ఇక ఆ వన్డేలో చివరిలో బ్యాటింగ్‌కు దిగి గాయంతోనే భారత్‌ను దాదాపుగా గెలిపించేంతపనిచేసాడు. రెండో వన్డే అనంతరం ముంబై చేరుకున్న రోహిత్ బొటనవేలి గాయానికి చికిత్స తీసుకున్నాడు. కోలుకోవడంతో బంగ్లాదేశ్‌కు వెళతాడని రెండో టెస్టులో ఆడతాడని వార్తలు కూడా వచ్చాయి. అయితే తాజాగా రెండో టెస్టులోరోహిత్‌శర్మ ఆడటంలేదని తెలుస్తోంది. వచ్చే ఏడాది భారత్ వేదికగా శ్రీలంక, ఆస్ట్రేలియా లాంటి జట్లతో సిరీస్‌లు ఉండటంతో పూర్తిగా కోలుకోకముందే రోహిత్‌ను ఆడించి రిస్క్‌చేయడం మంచిదికాదన్న ఉద్దేశ్యంతో మేనేజ్‌మెంట్ ఉందని సమాచారం. రోహిత్ రాకపోవడంతో స్టాండింగ్ కెప్టెన్‌గా ఉన్న కెఎల్‌రాహుల్ మరోసారి కెప్టెన్‌గా ఉంటాడు. ఆతడికి డిప్యూటీగా పుజారా వ్యవహరిస్తాడు. రెండో టెస్టులో భారత్ సుమారుగా తొలిటెస్టులో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగే అవకాశం ఉంది. తొలిటెస్టులో ఉమేష్‌యాదవ్, అశ్విన్ కోహ్లీ, రాహుల్‌లు మాత్రమే పేలవ ప్రనదర్శనచేసారు. అశ్విన్ బ్యాటింగ్‌లోమెరిసినా బ్యాటింగ్‌లో తేలిపోయాడు.

# పాక్‌నుముప్పతిప్పలు పెట్టిన యువ స్పిన్నర్

## ఇంగ్లండ్‌జట్టులో పాక్‌మూలాలున్న స్పిన్నర్ రహ్మాన్



**కరాచి:** పాకిస్థాన్‌తో కరాచి వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో పర్యాటక ఇంగ్లండ్ విజయం వైపు సాగుతోంది. మూడు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌లో తొలి రెండు టెస్ట్‌లు నెగ్గిన ఇంగ్లండ్ మరో 55 పరుగులు చేస్తే మూడో టెస్ట్‌లోనూ విజయం సాధించి పాకిస్థాన్‌ను వారి గడ్డపైనే క్లీన్‌స్వీప్‌చేస్తుందనేది ఖరారయింది. మూడో రోజు ఆటలో పాకిస్తాన్ మూలాలున్న ఇంగ్లండ్ యువ స్పిన్నర్ రెహ్మాన్ అహ్మద్ ఆతిథ్య దేశాన్ని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించాడు. రెహాన్ 5/48 ధాటికి పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో 216 పరుగులకే ఆలౌట్ అయి ప్రత్యర్థి ముందు 167 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంచింది. ఛేదనలో మూడో రోజు ఆటముగిసేసమయానికి ఇంగ్లండ్ రెండు వికెట్లు కోల్పోయి 112 పరుగులుచేసి విజయానికి అతిసమీపంలో ఉంది. మరో రెండురోజుల ఆటమిగిలి ఉండటంతోపాటు చేతిలో ఎనిమిది వికెట్లు ఉండటంతో ఇంగ్లండ్ విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని స్పష్టం అవుతోంది. రెహాన్‌తోపాటు జాక్‌లీచ్ 3/72, జోరూట్1/31, మార్క్‌వుడ్1/25తో రాణించడంతో పాక్ రెండో ఇన్నింగ్స్‌లో స్వల్పస్కోరుకే కుప్పకూలింది. పాక్ రెండో ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ 54, సౌద్ షకీల్ 53 మాత్రమే అర్థసెంచరీలతో రాణించారు. ఛేదనలో ఎదురుదాడికి దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు జాక్‌క్రాలే 41, బెన్‌డకెట్ 50తో బోణీచేసారు. ఇద్దరూ తొలి వికెట్‌కు 87 పరుగులజోడించిన తర్వాత క్రాలేను అబ్రార్ అహ్మద్ పెవిలియన్‌కు పంపించాడు. అనంతరం నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన రెహాన్ అహ్మద్ 10ని కూడా అబ్రార్ క్రీజునుంచి పంపించేసాడు. మూడోరోజు ఆటముగిసే సమయానికి డకెట్‌కు జతగా స్టోక్స్ పది పరుగులతో క్రీజులో ఉన్నాడు. అంతకుముందు పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 304 పరుగులు చేయగా ఇంగ్లండ్ 354 పరుగులుచేసి 50 పరుగుల కీలక ఆధిక్యం సాధించిన సంగతి తెలిసిందే. పాక్ తొలి ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ 78, అఘా సల్మాన్ 56 అర్థసెంచరీలతో రాణించగా ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో హ్యారీబ్రూక్ 111 పరుగులు, ఓలి పోప్ 51, బెన్‌ఫోక్స్ 64పరుగులుచేసి సెంచరీ, హాఫ్‌సెంచరీలతోరాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జాక్‌లీచ్‌నాలుగు, రెహాన్ అహ్మద్ రెండు, మార్క్‌వుడ్, రాబిన్సన్, రూట్ తలోవికెట్‌తీసారు. పాక్‌బౌలర్లలో అబ్రార్ అహ్మద్, నౌమాన్ ఆలీ చెరోనాలుగు వికెట్లు సాధించారు.



## ఎంబాపె ఆటకు ఫ్రాన్స్ ఫ్యాన్స్ ఫిదా!

**దోహా:** ఫిఫా వరల్డ్‌కప్ విజేత అర్జెంటీనా జట్టులో లియోనల్ మెస్సీకే అగ్రశ్రేణి బూస్టప్ లభిస్తే ఫ్రాన్స్ ఆటగాడు కిలియన్ ఎంబాపేను ఆదేశ ఫుట్‌బాల్ అభిమానులతోపాటు ప్రజలు కూడా హారతులు పడుతున్నారు. ఎంబాపె ఆట తీరుకు ఫ్రాన్స్‌మొత్తం ఫిదా అయింది. జట్టు రన్నరప్‌గా నిలిచిన తర్వాత ఎంబాపేను ఉద్వేగంగా దగ్గరకు తీసుకుని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ ఓదార్చిన సంగతి తెలిసిందే. ఫైనల్ మ్యాచ్‌లో అర్జంటీనా ఆధి క్యాన్ని ఎప్పటికప్పుడు కట్టడిచేస్తూ ఫ్రాన్స్‌ను తనదైన గోల్స్‌తో ముందుకునడిపించిన ఎంబాపె ఆట తీరుకు ఫ్రాన్స్ ప్రజ ఫిదా అయింది. పెనాల్టీని తొలిగోల్‌చేసిన వెనువెంటనే మరో గోల్‌చేయడంతో స్టేడియం మొత్తం ఫ్రాన్స్ అభిమానుల చప్పట్లతోను నినాదాలతోను దద్దరిల్లిపోయింది. ఎక్స్‌ట్రా టైమ్‌లోకూడా అర్జెంటీనా తరపున మెస్సీ మరో గోల్‌చేసి జట్టుకు ఆధిక్యం అందించాడు. ఇదేసమయంలో ఫ్రాన్స్ పని ఖాళీ అయిందనుకున్న సమయంలో ఎంబాపె తన మూడోగోల్‌చేసి స్కోరును మళ్లీ సమంచేసాడు. ఇలా ప్రపంచకప్ ఫైనల్‌లో హ్యాట్రిక్‌గోల్స్ చేసిన రెండో ఆటగాడిగా ఫ్రాన్స్ ఎంబాపె రికార్డు సాధించాడు.

## బంగ్లాజట్టుకు గాయాల బెడద

**ఢాకా:** ఢాకాలోని మీర్‌పూర్ వేదికగా ఈనెల 22నుంచి ప్రారంభం అవుతున్న రెండో టెస్ట్‌నుంచి బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ సహా కీలక బౌలర్ ఎబాదత్ హొస్సేన్ తప్పుకున్నట్లు సమాచారం. గాయాలకారణంగా ఇద్దరూ తొలి టెస్ట్ రెండోఇన్నింగ్స్‌లో ఒక్కఓవర్‌కూడా చేయ లేకపోయారు. పక్కటెముకలు, భుజం నొప్పితో బాధపడుతున్న షకీబ్ తొలిటెస్ట్ అనంతరం గాయం తీవ్రతపెరగడంతో రెండో టెస్ట్‌నుంచి వైదొలిగేపరిస్థితి వచ్చింది. వెన్ను నొప్పితో బాధపడుతున్న ఎబాదత్ హొస్సేన్ ఫిట్‌గా లేకపోవడంతో ఆతడిని తప్పిస్తున్నట్లు బంగ్లాకోచ్ రస్సెల్ డొమింగో ప్రకటించాడు.



## ఐపిఎల్ వేలంలో ఆ నలుగురిపైనే

# ఆరెంజ్ ఆర్మీ ఫోకస్

**కోచ్చి:** ఐపిఎల్ మినీ వేలానికి ముందు భారీగా పర్సు ఖాళీచేసిన జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్. కేన్ విలియమ్సన్, నికోలస్‌పూరన్; రొమేరియో షెపర్డ్ వంటి ఆటగాళ్లను వదిలేసింది. జట్టులోపాలను భర్తీచేసి మరింత బలంగాచేసే ఆటగాళ్లకోసం కావ్యమారన్ ఇపుడు ప్లాన్‌చేస్తోంది. నలుగురు ఆటగాళ్లపై సన్‌రైజర్స్ ఫోకస్‌పెట్టింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌ను ఎలాగైనా కొని జట్టుకెప్టెన్‌గా నియమించేందుకు యోచిస్తోంది. కేన్ విలియమ్సన్‌ను వదిలేసిన తర్వాత జట్టుకు లీడర్‌షిప్‌లేకపోవడంతో వేలంలోనే కొత్తకెప్టెన్ కొనుగోలుకు సన్‌రైజర్స్ నిర్ణయించింది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా ఘోరంగా విఫలమైన మయాంక్ అగర్వాల్‌ను టాపార్డర్‌లో లోటుపూడ్చేందుకు సన్‌రైజర్స్ కొనుగోలుకు యోచిస్తోంది. బెన్‌స్టోక్స్‌ను కొనలేకపోతేమయాంక్‌ను కూడా వదిలేయకూడదని నిర్ణయించినట్లు సమాచారం. ఇక సన్‌రైజర్స్ బలం మొత్తం పేస్ బృందమే. జట్టులో నికార్సయిన స్పిన్నర్ లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. వాషింగ్టన్ సుందర్ పర్వాలేదనిపిస్తున్నా ఆతనికి గాయాల బెడద ఎక్కువ. ఈసమయంలో మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థులను కట్టడిచేసే స్పిన్నర్‌కోసం సన్‌రైజర్స్ వెతుకుతోంది. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్‌జంపాను కొనుగోలుచేయాలని చూస్తోంది. ఇక పొట్టిఫార్మాట్‌లో బెస్ట్ స్పిన్నర్లలో ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఒకడు. ఆతడిని కూడా కొనుగోలుకు సన్‌రైజర్స్ ఓనర్ కావ్యమారన్ యోచిస్తోంది. జంపా రషీద్‌లను తీస్తే స్పిన్ బౌలింగ్‌కూడా బలంగా ఉంటుందని మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

## భారత్, పాక్‌సిరీస్‌లకు కివీస్‌జట్టు ఎంపిక



**వెల్లింగ్టన్:** భారత్‌తో పోటీపడనున్న వన్డేజట్టును న్యూజిలాండ్ బోర్డుప్రకటిం చింది. అంతకుముందు అదే జట్టు పాకిస్థాన్ పర్యటనకు వెళుతుంది. అక్కడినుంచి కొందరుకీలక ఆటగాళ్లు స్వదేశానికి వస్తారు. వారితోపాటు న్యూజిలాండ్‌కోచ్ స్టెడ్‌బృందం కూడా స్వదేశం వస్తుంది. తర్వాత మిగిలిన జట్టు భారత్‌కువస్తుంది. ఇక్కడ టీమిండి యాతో వన్డేసిరీస్ ఆడుతుంది. ఇందుకోసం న్యూజిలాండ్‌క్రికెట్‌బోర్డు రెండు వేరువేరు బృందాలను ప్రకటించింది. పాక్‌లో కివీస్ రెండు టెస్టులు ఆడుతుంది. టెస్టుకెప్టెన్సీకి స్టార్‌బ్యాటర్ కేన్‌విలియమ్సన్ వీడ్కోలు పలికినందున ఆసీరిస్‌లో వెటరన్ పేసర్ టిమ్ సౌథీ జట్టుకు కెప్టెన్సీ చేపడతాడు. ఆతర్వాత వన్డేసిరీస్‌లో మళ్లీ విలియమ్సన్ చేతికి పగ్గాలు వస్తాయి. పాకిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌లో కివీస్ తలపడుతుంది. అక్కడినుంచి కేన్ విలియమ్సన్, టిమ్‌సౌథీ తదితరులు స్వదేశం వెళతారు. ఈ సిరీస్‌లో న్యూజిలాండ్ జట్టుకు వెటరన్ బ్యాటర్ టామ్ లాథమ్ కెప్టెన్సీ తీసుకుంటాడు. ఇక భారత్ పాకిస్థాన్ వన్డేసిరీస్‌లకు న్యూజిలాండ్ జట్టులో పాకిస్తాన్ వన్డేలకు కేన్ విలియమ్సన్ కెప్టెన్‌గా ఉంటాడు. టామ్ లాథమ్ భారత్ వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా కొనసాగుతాడు. ఫిన్ అలెన్, మైకేల్‌బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మాన్, డెఆన్ కాన్వే, జాకబ్ డఫీ, లోకీ ఫెర్గుసన్, మ్యాట్ హెన్రీ, ఆడమ్ మిల్నే, డారియల్ మిచెల్, హెన్రీ నికోల్స్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్; హెన్రీ పిప్లే, ఐష్ సోధీ, టిమ్‌సౌథీ(పాక్ వన్డేలకు మాత్రమే) జట్టులోకి ఎంపికయ్యారు.

# వాణిజ్యం

## డేటా వేగంలో 105వ స్థానంలో భారత్

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** మొబైల్ డేటా వేగంలో అంతర్జాతీయంగా భారత్ స్థానం కొంత మెరుగుపడింది. ఊక్లా స్పీడ్ టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ తాజా నివేదికలో భారత్ ఎనిమిది స్థానాలు పైకి ఎగబాకింది. నవంబర్ నెలలో భారత్‌తో సగటు మొబైల్ డౌన్ లోడ్ వేగం 18.26 ఎంబిపిఎస్‌గా ఉంది. కానీ అక్టోబర్‌లో ఈ సగటు వేగం 16.50 ఎంబిపిఎస్‌గానే ఉంది. ఫలితంగా అక్టోబర్‌లో ఉన్న 113వ ర్యాంకు నుంచి భారత్ 105కి చేరింది. ఫిక్స్‌డ్ బ్రాడ్ బ్యాండ్ వేగంలో మాత్రం భారత్ స్థానం దిగజారింది. సగటు వేగం విషయంలో భారత్ ర్యాంకు 79 కాగా, నవంబరు నెలకు 80కి పడిపోయింది. అలా అని బ్రాడ్ బ్యాండ్ వేగం తగ్గిందని అనుకుంటే పొరపాటే. నిజానికి వేగం అక్టోబర్ నెలలో ఉన్న 48.78 ఎంబిపిఎస్ నుంచి నవంబరులో 49.09కు పెరిగింది. అంతర్జాతీయంగా ఉన్న సగటు వేగంతో చూస్తే ఒక స్థానం తగ్గింది. ఖతార్ సగటు మొబైల్ డేటా వేగంలో అంతర్జాతీయంగా మొదటి స్థానంలో నిలిచింది. 176.18 ఎంబిపిఎస్ వేగం అక్కడ నమోదు అయింది. ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్‌లో చిలీ 216.46 ఎంబిపిఎస్ వేగంతో మొదటి స్థానంలో ఉంటేచ 2014.58 ఎంబిపిఎస్ వేగంతో చైనాతర్వాతి స్థానంలో నిలిచింది. పాలస్తీనా, భూటాన్ ర్యాంకులు అంతర్జాతీయంగా 14 స్థానాలు మెరుగుపడ్డాయి. మొబైల్ నెట్‌వర్క్ సదుపాయాలు అయిన ఆపికల్ ఫైబర్ కేబుల్, తదితర వసతులపై వేగం ఆధారపడి ఉంటుంది.




# చెల్లింపులకు రూపాయి ఓకే

## ఆర్‌బిఐ స్పష్టీకరణ

**శ్రీలంక, డిసెంబరు 19:** చాలా రోజులుగా భారత్ అంతర్జాతీయ చెల్లింపుల్లో రూపాయిని వినియోగించాలని యోచిస్తోంది. దీనికి అనేక కారణాలున్నాయి. ముందుగా డాలర్‌పై ఎక్కువగా ఆధారపడడంతో రూపాయి విలువ అంతర్జాతీయ మార్కెట్లలో రికార్డుస్థాయిలో కుప్పకూలింది. దీనికి తోడు స్నేహపూర్వకమైన దేశాల రూపాయి చెల్లింపులకు ఆసక్తి చూపడంతో భారత్ అడుగులు క్రమంగా అటువైపు పడుతోంది. శ్రీలంకలో భారతీయ రూపాయిని విదేశీ కరెన్సీగా పేర్కొనడానికి భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆమోదం కోసం ఎదురు చూస్తున్నట్లు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ శ్రీలంక తెలిపిన కొన్నిరోజుల తర్వాత భారత్ నుంచి గుడ్‌న్యూస్ వచ్చింది. సార్క్ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకాన్ని సులభతరం చేయాలని, ప్రోత్సహించాలని శ్రీలకం ఆర్‌బిఐని అభ్యర్థించింది. ఈ క్రమంలో ఆర్‌బిఐ నుంచి అంగీకారం రావడంతో వోస్ట్రో ఖాతాల పేరుతో ప్రత్యేక రూపాయి ట్రేడింగ్ ఖాతాలను ద్వీపదేశంలోని బ్యాంకులు తెరిచాయి. దీనికి ముందు భారత్-రష్యా కూడా వాణిజ్య చెల్లింపుల కోసం రూపాయిని వినియోగించాలని నిర్ణయించడంతో ఇప్పటికే అది ప్రారంభమైంది. శ్రీలంక పౌరులు ఇప్పుడు తమ వద్ద 10 వేల అమెరికన్ డాలర్లను భౌతికంగా కలిగి ఉన్నట్లయితే మన కరెన్సీ ప్రకారం వారు 8,26,823 భాంత్ కరెన్సీని కలిగి ఉండవచ్చని అర్థం. ఈ ప్రకారం శ్రీలంక, ఇండియా వ్యాపారాలు పరస్పరం వాణిజ్య చెల్లింపుల కోసం ఇకపై అమెరికన్ డాలరలకు బదులుగా భారతీయ రూపాయలను ఉపయోగించవచ్చు. ఈ యేడాది జులై నుంచి భారత ప్రభుత్వం డాలర్లకొరత ఉన్న దేశాలను రూపాయి సెటిల్‌మెంట్ విధానంలోకి తీసుకురావాలని చూస్తోంది. ఈ విధానం పరస్పరం లాభాన్ని చేకూరుస్తుందని నిపుణులు అంటున్నారు. ఇప్పటివరకు రష్యాతో రూపాయల్లో వాణిజ్యం కోసం 12 వోస్ట్రో ఖాతాలను తెరవడానికి భారత సెంట్రల్ బ్యాంకు అనుమతి ఇచ్చింది. శ్రీలంకతో వాణిజ్యం కోసం ఐదు, మారిషస్‌తో వాణిజ్యం కోసం ఒక ఖాతాతో సహా మరో ఆరు ఖాతాలు కూడా అనుమతి పొందాయని తెలుస్తోంది. తజికిస్థాన్, క్యూబా, లక్సెంబర్గ్, సూడాన్ వంటి దేశాలు కూడా రూపాయి సెటిల్‌మెంట్ మెకానిజంను ఉపయోగించడం గురించి చర్చలు జరుపుతున్నాయని తెలుస్తోంది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. దీంతో రెండు సెషన్ల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే కోలుకొని లాభాల్లోకి మళ్లాయి. గత వారం జరిగిన జిఎస్‌టి మండలి సమావేశంలో ఎలాంటి ప్రతికూల సంకేతాలు లేకపోగా, కొన్ని అంశాలపై స్పష్టత రావడం సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు ప్రత్యక్ష పన్ను వసూళ్ల క్రితం యేడాదితో పోలిస్తే గణనీయంగా పెరగడం కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 468.38 పాయింట్లు పెరిగి 61,806.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 151.45 పాయింట్లు పెరిగి 18,420.45 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.61 వద్ద స్థిర పడింది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి, మారుతి సుజుకి, ఐటిసి, టైటాన్, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కెఫిన్ టెక్నాలజీస్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. మార్కెట్లు ముగిసే సమయానికి 50శాతం షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. డిసెంబరు 21న షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ ముగియనుంది.




## బైక్ ధరలు పెంచిన డుకాటి

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** ప్రముఖ ప్రీమియం సూపర్‌బైకుల తయారీ సంస్థ డుకాటి ఇండియా తన పోర్ట్‌ఫోలియోలోని అన్ని మోడళ్ల ధరలను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. కంపెనీ ఎక్స్‌షోరూమ్ ధరలపై ఈ పెంపు ఉండనుంది. కొత్త ధరలు వచ్చే యేడాది జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. క్రమంగా పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులను పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని కంపెనీ తెలిపింది. ముఖ్యంగావాహనాల తయారీలో కీలకమైన ముడిసరుకు, ఉత్పత్తి వ్యయం పెరగడం, లాజిస్టిక్ ఖర్చులు భారంగా మారిన నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో కొంతభారాన్ని వినియోగదారులకు బదలీ చేస్తున్నామని కంపెనీ వివరించింది. అయితే ఎంత మేరకు పెంపు ఉండనుందనే




విషయంపై కంపెనీ స్పష్టతఇవ్వలేదు. సవరించిన ధరలు అన్ని డీలర్‌షిప్‌లలో బైకు మోడల్, వేరియంట్లకు వర్తిసాయని కంపెనీ పేర్కొంది. అలాగే దేశీయద్విచక్ర వాహన మార్కెట్‌పై విశ్వాసం కలిగి ఉన్నామని, రానున్న రోజుల్లో గ్లోబల్ మార్కెట్లలో విడుదల చేసే అన్ని మోటార్‌సైకిళ్లను భారత్‌మార్కెట్లో విడుదల చేస్తామని తెలిపింది.


# జిందాల్ స్టీల్ రూ.7,930 కోట్ల పెట్టుబడి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** కేంద్ర ప్రభుత్వ పిఎల్‌ఐ పథకానికి ఎంపికైన నేపథ్యంలో దేశీయ ఉక్కు తయారీ కంపెనీ జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ (జెఎస్‌పిఎల్) అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన ఎనిమిది రకాల ఉక్కు తయారీ కోసం రూ.7,930 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కంపెనీ ఎండి విమలేంద్ర ఝా అన్నారు. హెచ్‌ఆర్ కాయిల్, ఆయిల్ అండ్ గ్యాస్ పరిశ్రమలో వినియోగించే ఎపిఐ జిఆర్ ప్లేట్లు, షీట్స్‌ను పిఎల్‌ఐ పథకం కింద ఉత్పత్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే నిర్మాణాలు, వాహనాల పరిశ్రమలో అవసరమైన పటిష్టమైన షీట్లు తయారు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రం ఇటీవల దేశీయ ఉక్కురంగంలో కొత్త టెక్నాలజీ పరిజ్ఞానాన్ని ఉపయోగించి విలువైన ఉక్కు ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం అమలు చేసింది. ఈ పథకం కింద రూ.42,500కోట్ల పెట్టుబడిసామర్థ్యంతో మొత్తం 67 కంపెనీలను ఎంపిక చేయగా, ఇవి 70వేల ఉద్యోగాలకు ఊతమివ్వనున్నాయి. అదే విధంగా 2.6 కోట్ల టన్నుల స్పెషాలిటీ స్టీల్‌తయారీ సామర్థ్యాన్ని కంపెనీలు అందిపుచ్చుకోనున్నాయి. ఈ పథకం కింద ఎంపికైన జెఎస్‌పిఎల్ ఎనిమిది రకాల స్పెషాలిటీ స్టీల్‌ని తయారు చేయనుంది. ఈ పథకం కింద ఎంపికైన ఇతర కంపెనీల్లో టాటా స్టీల్ ఏడు రకాలు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ ఆరు రకాలు, ఆర్సెలార్ మిట్టల్ నాలుగు రకాలు, ప్రభుత్వ రంగ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా రెండు రకాల స్పెషాలిటీ స్టీల్‌ను తయారు చేస్తాయి.




## న్యూఇయర్‌లో కొత్త కష్టాలు?

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** కొత్త సంవత్సరం వచ్చే బడ్జెట్లో ప్రభుత్వం ఏమైనా వరాలు అందిస్తుందా అని చాలా మంది వేచిచూస్తున్నారు. అయితే 2023లో ప్రపంచం ఆర్థికంగా మరింత గడ్డు పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని చాలా అంచనాలు చెబుతున్నాయి. అందుకు అనుగుణంగా చాలా దేశాలు సమాయత్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ మాంద్యం ఉన్నప్పటికీ కొత్త సంవత్సరం భారత వృద్ధి రేటు బాగానే ఉంటుందని చాలాసంస్థలు ఇప్పటికే అంచనావేశాయి. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అంచనాలు మాత్రం విరుద్ధంగా ఉన్నాయి. దీంతో ప్రపంచ పరిస్థితుల కారణంగా భారత్‌లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిలోప్రధానమైనది పెరుగుతున్న వాణిజ్య లోటు. మందగమనం మధ్య భారత ఆహార ఉత్పత్తుల నుంచి వస్త్రాల వరకు ఎగుమతులు క్షీణించాయి. రానున్న పరిస్థితులను సరిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం అనవసర వస్తువులపై అదనపు దిగుమతి సుంకాలు విధించే యోచనలో ఉన్నట్లు సమాచారం.



ఈ పరిస్థితిలో దేశంలోనే తగినంత ఉత్పత్తి సామర్థ్యం ఉన్న వస్తువులను విదేశాల నుంచి దిగుమతి చేసుకోకుండా నిరోధించడానికి దిగుమతి సుంకాన్ని విధించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాక నిర్ణయించింది. గుర్తించిన వస్తువుల దిగుమతులపై కస్టమ్స్ సుంకం విధింపు కోసం జాబితాను ఇప్పటికే తయారు చేసినట్లు తెలుస్తోంది. అయితే సుంకం పెరుగుదల హెచ్‌ఎస్‌ఎన్ కోడ్‌లోని ఇతర వస్తువులకు వర్తించదని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం చివరిసారిగా 2022-23 బడ్జెట్‌లో చాలా వస్తువులపై దిగుమతి సుంకాన్ని పెంచింది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే గొడుగులు, హెడ్‌ఫోన్‌లు, ఇయర్‌ఫోన్లు, లౌడ్‌స్పీకర్లు, స్మార్ట్ మీటర్లు, గిల్టు నగలు వంటి రోజువారీ వినియోగవస్తువులపై అధిక కస్టమ్స్ సుంకాలు గతంలో విధించబడ్డాయి. గడచిన 5 సంవత్సరాల్లో బాదం, ఆపిల్ వంటి అనేక ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని భారత ప్రభుత్వం అనేక రెట్లు పెంచింది. దీనికి తోడు మొబైల్ ఫోన్ల విడిభాగాలు, సోలార్ ప్యానెళ్లపై కూడా అధికంగా పన్నులు పెంచడం జరిగింది. వాణిజ్య లోటు పెరుగుతున్న తరుణంలో చెల్లింపులకు అవసరమైన డాలర్ల కొరత ఉండడం కారణంగా భారత్ అనేక ప్రత్యామ్నాయాలను అవలంబిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.